

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

కుప్పం నియోజకవర్గంలో ఎవరికీ దక్కని అభిమానం నాకు దక్కింది. కులం, మతం, చూడకుండా మీ పెద్ద కొడుకుగా ఉండాలని పని చేశాను. నన్ను నామినేషన్ వేయడానికి కూడా రావద్దని చెప్పి గెలిపించిన ఏకైక నియోజకవర్గం కుప్పం. మేము గెలిపించుకుంటాం..మీరు రాష్ట్రంలో తిరగండి..మళ్లీ సీఎంగా రావాలని కోరుతున్నారు. తెలుగుజాతికి కుప్పం ఒక ప్రయోగశాల. రాష్ట్రంలో ఏ పని చేయాలన్నా ఆ స్ఫూర్తి నిచ్చే ప్రజానీకం కుప్పంలో ఉంది. నా స్ఫూర్తి ప్రదాతలు మీరే.

\- చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

మంగళగిరిని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా!: లోకేష్ 7

అంగన్‌వాడీలపై ప్రభుత్వ కక్షపూరిత వైఖరి: పయ్యావుల 8

నిజాలకు పాతరేసి.. అబద్ధాలు వల్లె వేసిన డీజీపీ 9

# పాలనకు జగన్ అనర్హుడు



- రాష్ట్రాన్ని లూటీ చేయడానికే అధికారంలోకి వచ్చాడు
- ల్యాండ్ టైటిల్ చట్టం తెచ్చింది భూములు దోచుకునేందుకే
- ప్రజలకు ఇచ్చేది గోరంత.. పబ్లిసిటీ కొండంత
- కుప్పం అభివృద్ధిపై సీఎం నిర్లక్ష్యం
- ఎక్కడికక్కడ కబ్జాలు, దోపిడీలు
- నేను సీఎం అయ్యాక వీళ్లను వదిలిపెడతానా?
- కుప్పం నియోజకవర్గం శాంతిపురం సభలో చంద్రబాబు

2

## బీసీల కోసం ప్రత్యేక మ్యానిఫెస్టో

4నుంచి జయహో బీసీ కార్యక్రమం



- తెలుగుదేశం బీసీల పుట్టినిల్లు... న్యాయం చేసింది మేమే
- టీడీపీ-జనసేన మధ్య అద్భుత సమన్వయం ఉంది
- 'వ్యూహాని'కి ప్రతివ్యూహం ఉండొద్దా
- వ్యూహం సినిమా నిర్మాత సీఎం జగన్మోహన్‌రెడ్డే
- నేను సజ్జల, రఘురామిరెడ్డి ఇచ్చిన స్క్రిప్ట్ చదవాలా?
- రెడ్‌బుక్ పేరెత్తితే ఉలికిపాటేందుకు
- విలేకరుల సమావేశంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

5

## రానున్న రాజకీయ సునామీలో వైసీపీ గల్లంతే



ఆనవాళ్లు కూడా లేకుండా కొట్టుకుపోతుందన్న యనమల

8

విద్యార్థుల జీవితాలతో జగన్‌రెడ్డి చెలగాటం: జవహర్ 10

## 'గిరిజన ద్రోహి జగన్‌రెడ్డి'

కరపత్రం విడుదల చేసిన అచ్చెన్నాయుడు

- జగన్‌రెడ్డి పాలనలో గిరిజనులకు జరిగిన అన్యాయాలను కరపత్రంలో ప్రచురించిన టీడీపీ
- కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ధారు నాయక్, ఎస్టీ సెల్ నాయకులు



6

## రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టడమే నా లక్ష్యం

- జగన్‌కు ఓటమి భయం పట్టుకుంది
- ప్రతిపక్ష నేతగా కూడా పనికి రాడు
- బటన్ నొక్కుడు పేరుతో జగన్ బొక్కుడు సాగింది
- కుప్పం నియోజకవర్గం రామకుప్పం సభలో చంద్రబాబు

3

అడుగడుగునా వంచన...

## విధ్వంసక పాలన!

5కోట్లమందిని వంచించిన జగన్మోసపురెడ్డి

నాడు ఏం చెప్పారు... నేడు ఏంచేస్తున్నారు?

7

జగన్ రెడ్డి హామీలు-నీటిమీద రాతలు-1

## చేనేతల అభ్యున్నతికి బాధ్యత తీసుకుంటా

చేనేతల ఆత్మీయ సమావేశంలో నారా లోకేశ్ భరోసా



6

చైతన్యరథం

# పాలనకు జగన్ అనర్హుడు

- రాష్ట్రాన్ని లూటీ చేయడానికే అధికారంలోకి వచ్చాడు
- ల్యాండ్ టైటిల్ చట్టం తెచ్చింది భూములు దోచుకునేందుకే
- ప్రజలకు ఇచ్చేది గోరంత.. పబ్లిసిటీ కొండంత
- కుప్పం అభివృద్ధిపై సీఎం నిర్లక్ష్యం
- ఎక్కడికక్కడ కబ్జాలు, దోపిడీలు
- నేను సీఎం అయ్యాక వీళ్లను వదిలిపెడతానా?
- కుప్పం నియోజకవర్గం శాంతిపురం సభలో చంద్రబాబు



శాంతిపురం: జగన్ లాంటి పాలకుడు రాజకీయాలకు అనర్హుడని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని లూటీ చేయడానికే జగన్ అధికారంలోకి వచ్చాడని, ప్రజలకు సేవ చేయడానికి కాదని అన్నారు. ల్యాండ్ టైటిల్ చట్టంతెచ్చింది భూములు దోచుకునేందుకేనని మండిపడ్డారు.ప్రజలకు ఇచ్చేది గోరంత..పబ్లిసిటీ మాత్రం కొండంత అని అన్నారు. కుప్పం పర్యటనలో భాగంగా రెండో రోజు శుక్రవారం శాంతిపురం ఎన్టీఆర్ సర్కిల్‌లో జరిగిన సభలో చంద్రబాబునాయుడు మాట్లాడుతూ శాంతిపురం నాకు కొత్త కాదు ఎప్పుడూ వస్తూనే ఉంటాను.. కానీ మీలో ఈ సారి ప్రత్యేకమైన అభిమానం కనబడుతోందన్నారు. మిమ్మల్ని చూస్తుంటే నాకు చాలా ధైర్యంగా ఉంది. ఈ రెండు రోజుల్లో మన కార్యకర్తల ఉత్సాహం చూశాక కుప్పంలో టీడీపీకి లక్ష ఓట్ల మెజార్టీ కష్టం కాదనిపిస్తోంది. ఎప్పుడు ఎన్నికలు జరిగినా టీడీపీ జెండా రెపరెపలాడే నియోజకవర్గాలు రెండున్నాయి...ఒకటి కుప్పం..రెండోది హిందూపురం.హిందూపురం ఎన్టీఆర్ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం..రెండోది మీ అభిమానంతో నేను చెలిచే కుప్పం నియోజకవర్గం. 7 సార్లు నన్ను గెలిపించారు. అంతకు ముందు కుప్పంలో 2 సార్లు టీడీపీని గెలిపించారు. నేను ఇక్కడ కులం, మతం, చూడకుండా మీ పెద్ద కొడుకుగా ఉండాలని పని చేశాను.ఈ నియోజకవర్గంలో ఎవరికీ దక్కని అభిమానం నాకు దక్కింది. నన్ను నామినేషన్ వేయడానికి కూడా రావద్దని చెప్పి గెలిపించిన ఏకైక నియోజకవర్గం కుప్పం. మేము గెలిపించుకుంటాం.. మీరు రాష్ట్రంలో తిరగండి.. మళ్లీ సీఎంగా రావాలని కోరుతున్నారు. తెలుగుజాతికి కుప్పం ఒక ప్రయోగశాల. రాష్ట్రంలో ఏ పని చేయాలన్నా ఆ స్ఫూర్తి నిచ్చే ప్రజానీకం కుప్పంలో ఉంది. నా స్ఫూర్తి ప్రదాతలు మీరే. 25ఏళ్ల క్రితం ఇజ్రాయిల్ టెక్నాలజీ తీసుకొచ్చాం. మన నియోజకరవర్గానికి మంచి వాతవారణం దేవుడు ఇచ్చాడు. బంగారం పండించే రైతులు ఉన్నారు. మంచి భూములు ఉన్నాయి. చేయూతనిస్తే ఏమైనా చేయగలుగుతారని మొదటి ప్రాజెక్టుగా ఇజ్రాయిల్ టెక్నాలజీని ఇక్కడికే తీసుకొచ్చాను. కానీ తర్వాత వచ్చిన ప్రభుత్వం వల్ల అన్నీ పోయాయి. గుండుసున్నా పెట్టింది. తుంపర సేద్యానికి ప్రాధాన్యం ఇచ్చాం.. దీంతో అధిక దిగుబడి సాధించే అవకాశం వచ్చింది. కుప్పంలో పండని పంటే లేదు. ఈ ప్రాంతంలో సెరీ కల్చర్‌రావాలి...పట్టు పరిశ్రమ కూడా రావాలన్నది నా కల. మొదటి ఎన్నికల సమయంలో కుప్పం ఎలా ఉందో.. ఇప్పుడు ఎలా ఉందో చూస్తే, ఊళ్ల గత చరిత్ర తెలుసుకుంటే పరిస్థితి తెలుస్తుంది. గతంలో కుప్పం-వి.కోట-పలమనేరు రోడ్డు మాత్రమే ఉండేది. ఏ ఊర్లోనూ స్కూళ్లు లేవు..కానీ నేను వచ్చాక నిర్మించాను. మనం అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి జరిగింది..కానీ కుప్పం పట్ల ఇప్పుడు సీత కన్ను ప్రదర్శిస్తున్నారు. 2004లో నేను ఓడాక ఇజ్రాయిల్ టెక్నాలజీని మూసేయడంతో అది గుజరాత్‌కు తరలిపోయిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.



## నీకు బాధ్యత లేదా జగన్?

టీడీపీ అధికారంలో ఉండుంటే హంద్రీనీవా ద్వారా ప్రతి ఎకరాకు నీళ్లు వచ్చేవి. 2014కు ముందు హంద్రీనీవాను పట్టించుకోలేదు. ఎన్టీఆర్ ప్రారంభించిన హంద్రీనీవా పూర్తి చేయాలన్న సంకల్పంతో ముందుకు వెళ్లాను. వి.కోట దాకా నీళ్లువచ్చాయి...87శాతం పనులు పూర్తయ్యాయి. 13శాతం పనులు పూర్తిచేయలేని దద్దమ్మ ప్రభుత్వం ఈ వైసీపీ. కుప్పం అంటే మీకు ఎందుకు చిన్నచూపు? కుప్పం కంటే ముందు పులివెందులకు నీళ్లు ఇస్తానని చెప్పి నేను నీళ్లు ఇచ్చా...నీకు బాధ్యత లేదా జగన్? ఎందుకు ఈ నిర్లక్ష్యం.ఇది ఎవరి పాపం? మిగిలిన 13శాతం పనులు పూర్తిచేసి ఉండుంటే నీళ్లు వచ్చేవి. చెరువులకు నీళ్లు కూడా అందేవి. పాలార్ నదిపై 35చెక్ డ్యాములు నిర్మించాము.. కుప్పంలో కరువు అనేది లేకుండా చేయాలని చూస్తే నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఏమొచ్చింది మీకు అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రజల పేరుతో దోపిడీ

ఇక్కడకు తరచుగా మంత్రి పెద్దిరెడ్డి పరుగెత్తుకు వస్తాడు..మన మీద ప్రేమతో కాదు.. గ్రానైట్ మీద ప్రేమతో. లెక్కలు తేల్చుకోవడానికి ఇక్కడికి వచ్చి అందరికీ మద్యం తాగించి ఆస్తులు దోచుకోవడానికి వస్తాడు. వైసీపీ నేతలకు ప్రజలకు మంచి చేయాలని లేదు. ప్రజల పేరుతో దోపిడీ చేస్తున్నారు. నేను ఇక్కడికి వచ్చి గతంలో అక్రమక్వారీలను చూపించాను..అయినా చర్య లేదు. ఇసుక మద్యం, మైనింగ్, భూములు ఏది వీళ్ల కళ్లల్లో పడ్డా అది మటాష్ అవ్వాల్సిందే. ఆవులపల్లి ప్రాజెక్టు పుంగనూరులో ఉంది. రైతులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, భూములకు పరిహారం ఇవ్వాలి. కానీ అలా చేయకుండా రూ.2,002 కోట్లకు టెండర్ పెట్టారు. ఆవులపల్లి, నీటిగుంటపల్లి, ముదివీడు ప్రాజెక్టులకు అనుమతులు లేవు. అనుమతులు లేకుండా పనులు చేపట్టారు. రైతులను బెదిరించి ఆ ప్రాజెక్టు కడితే రైతులు కోర్టుకు వెళ్లారు. దీంతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వంద కోట్ల రూపాయల ఫైన్ వేసింది. ఒక వ్యక్తి దుర్మార్గానికి, అన్యాయానికి,అరాచకానికి ప్రజాధనం రూ.25 కోట్లు ఫైన్‌గా చెల్లించారు. హంద్రీనీవా కింద రూ.5,5500 కోట్లపనులు మంత్రి పెద్దిరెడ్డికి ఇచ్చారు. వీళ్లు దోపిడీ దొంగలు, గజ దొంగలు..రూ.15 వందల కోట్లు పనులు చేయకుండా డబ్బులు మార్చుకున్నారు. ఎవర్నీ వదలను. మీరు దోచిన డబ్బులు కక్కిస్తానని చంద్రబాబు హెచ్చరించారు.

## ఎక్కడికక్కడ కబ్జాలు

కుప్పం నియోజకవర్గంలోని సాదు గ్రామంలో 35 ఎకరాల డీకేటీ భూమిని వైసీసీ నేతలు కబ్జా చేశారు. వైసీపీ మండల అధ్యక్షుడు బుల్లెట్ దండపాణి అనే వ్యక్తి నల్లగుట్ట దగ్గర 4 ఎకరాల ప్రభుత్వ భూమి కొట్టేశాడు. ఈశ్వర దేవాలయం భూముల్ని కూడా కబ్జా చేశారు. ఎంపీ నిధులతో బస్ షెల్టర్ కడితే భూమికి జాగా కావాలని దాన్ని కూడా కొట్టేశారు.చిందుబల్ల పంచాయతీలో పొలం దారిని కూడా కబ్జా చేసి షెడ్లు నిర్మించారు. ఏడోమైలులో 6.6 ఎకరాలు ఆక్రమించుకుని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించుకున్నారు. ఏపీఐఐసీకి చెందిన 4 ఎకరాలను వైసీపీ నేతలు కబ్జా చేశారు. పోలిశెట్టిగాని పల్లెలో వైసీపీ నేతలు అక్రమ మైనింగ్ చేస్తే ప్రజలే తిరగబడ్డారు. మన నియోజకవర్గం ప్రశాంతమైంది. నేను అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ నేతలకు ఇబ్బంది వచ్చిందా? కానీ ఐదేళ్లుగా కుప్పంలో రౌడీ ఇజం, కబ్జాలు పెరిగాయి. యువతను పెడదారి పట్టిస్తున్నారు. 220 కేవీ సబ్ స్టేషన్, బీసీ రెసిడెన్షియల్ స్కూల్, ఐటీఐ బిల్డింగ్స్, రాళ్లబొదుకూరులో జూనియర్ కాలేజీ, ఏపీ మోడల్ కాలేజీలు, కళ్యాణ మండపాలు లాంటి ఎన్నోరకాల అభివృద్ధి పనులు చేశాం. రాళ్ల గంగమ్మ గుడికి 5 సెంట్లు ఇస్తే దాన్ని రద్దు చేశారు. గ్రామాలు శుభ్రంగా ఉండాలని చెత్తసేకరణ షెడ్లు కూడా నిర్మించాను. రూ.2కే 20 లీటర్ల నీళ్లు ఇస్తే వైసీపీ వచ్చాక దాన్ని నాశనం చేశారు. శాంతిపురం-గడ్డూరు నుండి కర్నాట క బార్డర్ దాకా డబుల్ రోడ్డు అడిగారు.. వేయిస్తా. శివరామపురం నుండి కొలమడుగు వరకు కూడా డబుల్ రోడ్డువేస్తాం. రాళ్లపల్లి నుండి గోవింద పల్లికి కూడా డబుల్ రోడ్డు వేస్తా. ఇప్పుడు రూపొందిం చే ప్రణాళిక అధికారంలోకి రాగానే అమలు చేస్తాం. శాంతిపురంలోని ఖాళీ భూములను గుర్తించి వాటిల్లో పరిశ్రమలు పెట్టి పిల్లలకు ఉద్యోగాలు వచ్చేలా చేస్తాను. యువతను చూస్తే నాకు కొండంత ధైర్యం. ఈ ప్రభుత్వం వచ్చాక ఒక్క ఉద్యోగమైనా వచ్చిందా.? పరిశ్రమలు వచ్చాయా..డీఎస్సీ నిర్వహించారా? మీకు ఆవేశం, కోపం వస్తే వైసీపీ నేతలు బయటకు కూడా రాలేరు. నాడు నేను మీకు నిరుద్యోగ భృతి ఇచ్చాను. 6 లక్షల ఉద్యోగాలు కూడా అందించాను..అది ఈ ప్రభుత్వమే అసెంబ్లీలో స్వయంగా ప్రకటించింది. సీఎంకు ఉద్యోగం కావాలి..మంత్రులకు ఉద్యోగం కావాలి..రాష్ట్రాన్ని దోపిడీ చేయాలి కానీ రాష్ట్రంలోని యువతకు మాత్రం ఉద్యోగాలు రాకూడదా.? మళ్లీ అధికారంలోకి రాగానే రూ.3 వేల నిరుద్యోగ భృతితో పాటు 20 లక్షల ఉద్యోగాలు అందిస్తాం. యువత మొత్తం బాబు రావాలంటే..బాబు రావాలని అంటున్నారని చంద్రబాబు అన్నారు.

## రైతే రాజు అవుతాడు

ఈ మండలంలో ఎక్కువ వాణిజ్య పంటలు పండుతాయి. అధికారంలోకి రాగానే హంద్రీనీవా నీరు తీసుకొస్తా..లిఫ్ట్ ద్వారా అన్ని చెరువులకు నీళ్లు అందిస్తా. వాణిజ్య పంటల కోసం మార్కెట్ వ్యవస్థను బలోపేతం చేస్తాం..మార్కెట్ యార్డ్ పెట్టి ఎగుమతులు పెంచుతాం. అధికారంలోకి రాగానే విమానాశ్రయం నిర్మిస్తాం..మీరు పండించే పంటలు ప్రపంచానికి అందించేలా చేస్తాం.. మళ్లీ రైతురాజ్యం వస్తుంది...రైతే రాజు అవుతాడు. డ్రిప్ ఇరిగేషన్ ఇస్తాను. రైతులకు ఏడాదికి రూ.20 వేలు అందిస్తాను.

## నేను సీఎం అయ్యాక వీళ్లను వదిలిపెడతానా

పెద్దిరెడ్డీ.. ఈ రోజు నీది..రేపు ప్రజలది. స్థానికులకే గనులు కేటాయిస్తాం. జనార్ధన్‌నాయుడు అనే వ్యక్తికి గ్రానైట్ క్వారీ ఉంది. అయన్ను బెదిరించి పల మనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ లాగేసుకున్నాడు. ఫ్యాక్టరీ ఎమ్మెల్యేనే నిర్వహించుకుని విద్యుత్‌బిల్లు మాత్రం జనార్ధన్‌ను కట్టమన్నారు. రూ.200కోట్లు గ్రానైట్ ద్వారా సంపాదించున్నారు. మంత్రి పెద్దిరెడ్డి వేలకోట్లు దోచుకున్నారు. ఆయన ఇంట్లో మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ ఉన్నారు. ధైర్యం ఉంటే వాళ్లను తొలగిస్తావా జగన్..సీటు ఇవ్వకుండా మానేస్తావా.? నీకు కమీషన్ ఇచ్చిన వాళ్లను, వ్యాపార భాగస్వాములను మాత్రం ఏమీచేయవు. వైసీపీ ఎమ్మెల్యేలు ప్రజా ద్రోహులుగా మారి, ప్రజలను దోచుకున్నారంటే దానికి కారణం జగన్. శ్రీకాకుళం జిల్లా ఎచ్చర్లలో ఎమ్మెల్యే వేధింపులు తట్టుకోలేక సాక్షి విలేకరి ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే పీఏ కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. మన కుప్పం నియోజకవర్గంలో 500 మందిపై అక్రమకేసులు పెట్టారు. ఏంటీ దౌర్భాగ్యం? వైసీపీ వాళ్లను నేను సీఎం అయ్యాక వదిలిపెడతానా? ఈపరిస్థితి తెచ్చింది ఎవరు.. సైకో కాదా? ఈ రాష్ట్రంలో బతికే హక్కు లేదా.. ఏంటీ ఈ నియంత పోకడలని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## చేసే తప్పులన్నీ చేసి పారిపోవాలని చూస్తున్నారు

14 ఏళ్లు సీఎంగా ఉన్నాను.. ఎంతో మంది సీఎంలను చూశానుకానీ..ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదు. మరో కొత్త చట్టాన్ని తెచ్చారు..అదే ల్యాండ్ టైటిల్ యాక్ట్. మొన్నే సర్వే చేశారు..దాని రహస్యం మీకు తెలీదు. మీ భూములు మీ పేరు మీదున్నాయో.. వైసీపీ నేతల పేర్ల మీద ఉన్నాయో తెలీదు. మీ భూమిని వైసీపీ నేతలు తేలిగ్గా కొట్టేస్తారు. వైసీపీ నేతలకు వాటా ఇవ్వకుంటే భూముల లెక్కలు మారిపోతాయి. ఈ చట్టం చూస్తే నాకే భయం వేస్తోంది. ఫలానా భూమి నాది అని చెప్పుకునే అధికారం లేదు. చేసే తప్పులన్నీ చేసి పారిపోవాలని చూస్తున్నారు. మీ భూమి కూడా మీ చేతుల్లో ఉండని పరిస్థితి రాబోతోంది. ఇక్కడ స్టేడియం కూడా నిర్మిస్తా. గతంలో పనులు చేసిన వారికి బిల్లులు రాకుండా అడ్డుకోవడంతో ఇబ్బంది పడుతున్నారు.. బిల్లులు మంజూరు చేస్తామని చంద్రబాబు చెప్పారు.

## వైసీపీకి భవిష్యత్ లేదు

అంగన్వాడీలకు అన్ని హామీలు ఇచ్చాడు..నాడు ముద్దులు పెట్టాడు.. ఇప్పుడు పిడుగుద్దులు గుద్దుతున్నారు. వారి డిమాండ్లు న్యాయమైనవే..వారికి న్యాయం చేసింది టీడీపీనే. అంగన్వాడీలకు రూ.4 వేలు ఉన్న జీతాన్ని రూ.10,500 చేశాను. చిరుద్యోగులను వెట్టి చాకిరీ చేయించుకుని, బానిసలుగా చూడటం కాదు.. వారి సమస్యలు పరిష్కరించాలి. వైసీపీ నేతలకు, కార్యకర్తలకు కూడా ఆ పార్టీలో గౌరవం లేదు. వైసీపీకి భవిష్యత్ లేదు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి మళ్లీ ఇంటికొకరు తయారు కావాలి. భయపడితే భవిష్యత్తు ఉండదు. నేను అంతిచ్చా..ఇంతిచ్చా అంటున్నాడు. ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు నేను నేరుగా కాలేజీలకు ఇచ్చాను..ఇప్పుడు అకౌంట్లో వేసి ప్రకటనలు ఇచ్చుకుంటున్నాడు. వైసీపీ పోవాలి..రాష్ట్రం బాగుపడాలని చంద్రబాబు అన్నారు.

# రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టడమే నా లక్ష్యం

- జగన్‌కు ఓటమి భయం పట్టుకుంది
- ప్రతిపక్ష నేతగా కూడా పనికి రాడు
- బటన్ నొక్కుడు పేరుతో జగన్ బొక్కుడు సాగింది
- రాష్ట్రంలో ఓట్ల దొంగలు... ప్రజలారా మీ ఓటు జాగ్రత్త
- జగన్ పాలనలో నలుగురు రెడ్లు తప్ప ఏ రెడ్డీ బాగుపడలేదు
- కుప్పం నియోజకవర్గం రామకుప్పం సభలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు



రామకుప్పం: గాడితప్పిన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టడమే తన లక్ష్యమని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. సంక్షేమ పథకాలకు బటన్ నొక్కుడు కార్యక్రమం పేరుతో జగన్ ఇన్నాళ్లూ బొక్కుడు కార్యక్రమాన్ని సాగించారని మండిపడ్డారు. ప్రకటనల తో సాక్షి పత్రికకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఓట్ల దొంగలతో పాటు ప్రజల ఆస్తులు కొట్టే సే దొంగలు కూడా తయారయ్యారని విమర్శించారు. జగన్ సినిమా అయిపోయిందని.. ఓడిపోతున్నాడని ఆయనకు కూడా అర్థమైందన్నారు. సామాజిక న్యాయం అంటున్నారని, రెడ్లలోనూ పెద్దిరెడ్డి, సజ్జలరెడ్డి, సుబ్బా రెడ్డి, విజయసాయిరెడ్డి తప్ప ఏరెడ్డీ బాగుపడలేదన్నారు. ఈ నలుగురు రెడ్లు బాగుపడితే రెడ్లంతా బాగు పడిన ట్లేనా అని ప్రశ్నించారు. జగన్ పాలనలో బలహీన వర్గాలు బాగుపడ్డాయా అని ప్రశ్నించారు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో.. జగన్ సామాజిక న్యాయంలో కూడా న్యాయం అంతే అని చురకలు అంటించారు. మార్చాల్సింది మంత్రులు, ఎమ్మెల్యేలను కాదని..జగన్‌ను మార్చాలని తెలిపారు. కుప్పం నియోజకవర్గం రామకుప్పం బహిరంగ సభలో చంద్రబాబు శుక్రవారం మాట్లాడుతూ తన జీవితంలో ఎప్పుడూ చూడని అభిమానాన్ని నేడు రామకుప్పంలో చూశానన్నారు. 40 ఏళ్లుగా రామకుప్పం వస్తున్నా... గత 35ఏళ్లలో ఎన్నో సార్లు సీఎంగా కూడా వచ్చాను.. కానీ ఇంతటి ఘన స్వాగతం ఎప్పుడూ చూడలేదు. ప్రతి ఒక్కరి గుండెల్లో తెలుగుదేశంపార్టీ ఉంది...అది నా అదృష్టం. చంద్రన్నా మీరే మమ్మల్ని కాపాడాలని ఆడబిడ్డలంతా బయటకు వచ్చారు.పదేళ్ల వయసున్న చిన్నారులు కూడా హుషారుగా వస్తుండటంతో నావయసు కూడానేను మర్చిపోయాను. వయసు నాకు ఒక నంబర్ మాత్రమే. మీ ఉత్సాహం చూశాక, మా ఆడబిడ్డల ఉత్సాహం చూశాక..లక్ష ఓట్ల మెజార్టీతో గెలుస్తాననన్న నమ్మకం ఉంది. ఓటర్ల జాబితాలో వైసీపీ నేతలు అక్రమాలకు పాల్పడుతున్నారు. ప్రజలు మీ ఓట్లు జాగ్రత్తగా చూసుకోవాలి. మీరు గ్రామగ్రామానికి వెళ్లి ఈవంద రోజులు పని చేయాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

### పది వేలు ఇచ్చి లక్షలు దోచేస్తున్నారు

నాలెడ్జ్ ఎకనామీతో కుప్పం యువత మారాలని కలగన్నా.. అందుకే మెడికల్,ఇంజనీరింగ్, డిగ్రీ, జూనియర్, యూనివర్సిటీ కూడా తీసుకొచ్చాను. రామకుప్పంలో పిల్లలు నా కోసం స్కూలు నుండి బయటకు వస్తుంటే రాకుండా అడ్డుకున్నారు. వారిని అడ్డుకోవచ్చు కానీ వారి మనసులను అడ్డుకోలేరు. టీచర్లకు కూడా జీతాలు సరిగా ఇచ్చే పరిస్థితి లేదు. ఫీజు రీయింబర్స్ మెంట్ కూడా సరిగా ఇవ్వడం లేదు. పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎగ్గొడుతున్నారు. ప్రకటనల పేరుతో ఇష్టారీతిన దోచుకుంటున్నారు. రాష్ట్రంలో అందరికంటే ఎక్కువ బాధితులు పోలీసులే.అందరు రోడ్ల మీద ఉంటే జగన్ మాత్రం ప్యాలెస్‌లో ఉన్నాడు. జనాన్ని మోసం చేశాడు. జాబ్ కేలండర్ ఉందా.? పరిశ్రమలు పెట్టాలంటే వచ్చేవారు లేరు.. ఎవరన్నా రావాలన్నా వాటాల దగడంతో రావడం లేదు. అమర్ రాజా కంపెనీ కూడా వెళ్లిపోయింది. లులూ, అదానీ డేటా సెంటర్లు పోయాయి. రేపు జరిగే ఎన్నికలు మీ పిల్లల భవిష్యత్తును నిర్ణయిస్తాయి. పదివేలు ఇచ్చి లక్షలు దోచేస్తే మీ జీవితాల్లో ఎలా వెలుగులు వస్తాయి.? ఇది మోసం కాదా.? అంగన్ వాడీలకు తెలంగాణ కంటే ఎక్కువ జీతాలు ఇస్తామని చెప్పి.. నేను ఎప్పుడు అన్నానని ఇప్పుడు మాట మారుస్తున్నాడని చంద్రబాబు విమర్శించారు.

### కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత నాది

వైసీపీ నేతలు కూడా ఈ ప్రభుత్వంలో బాధితులే. ఈ ప్రభుత్వాన్ని చూసి మోసపోయాం.. నష్టపోయాం.. మేము కూడా రెడ్లమే, సామాన్య రెడ్లు ఎవరూ బాగుపడలేదు అని శాంతిపురంలో ఓ తల్లి చెప్పింది. సామాన్య ప్రజలకు కూడా అర్థమైంది. ఆస్తులకు రక్షణ ఉండదని. సర్వే చేసి మీకు చెప్పకుండా రికార్డులు రాసేశారు. కొత్త చట్టం ప్రకారం ప్రైవేటు వ్యక్తుల దగ్గర సమాచారం పెట్టుకుంటాడు. ఒకరు పచ్చగా ఉంటే చూసి ఓర్వలేని వ్యక్తి జగన్.ఎస్సీలపైనే అట్రాసిటీ కేసులు పెట్టారు. కుప్పంలో ఇలాంటివి జరుగుతాయని అనుకోలేదు. ఒక్కొక్కరిపై పది కేసులు పెట్టారు..బానిసలుగా చూసి ఆనందం పొందాలని చూస్తున్నారు. అన్యాయానికి గురైన కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత నాది. పోలీసులను కూడా కోరుతున్నా.. వచ్చేది టీడీపీనే..దౌర్జన్యాలు చేసే వారు గుర్తుంచుకోండి.. సైకో చెప్పిన పనులు చేయొద్దని చంద్రబాబు హెచ్చరించారు.

### నేను తలచుకుంటే రోడ్లమీదకు కూడా వచ్చేవారు కాదు

ప్రజల కోసం సూపర్ సిక్స్ తెచ్చాను. మహాశక్తి పథకం ద్వారా ప్రతి మహిళకు రూ.1500, తల్లికి వందనం ద్వారా ఎంత మంది చదువుకునే పిల్లలు ఉంటే ఒక్కొక్కరికి రూ.15వేలు, దీపం పథకం కింద 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. పేదరిక నిర్మూలన కోసం పేదలను భాగస్వాములుగా చేర్చి పీపీపీపీ విధానం అమలు చేస్తాం. మంత్రి పెద్దిరెడ్డి కష్టం కోసం కుప్పం తరచూ వస్తున్నాడు. నువ్వు మంత్రివా..దళారివా.? దళారివైతే వ్యాపారం చేసుకో..మంత్రివైతే సేవ చేయ్. నా మీద దాడి చేయిస్తే భయపడతాననుకుంటున్నారా? నేను తలచుకుంటే వాళ్లు రోడ్లమీదకు కూడా వచ్చేవారు కాదు. 175కు 175 మనమే గెలిచి వైసీపీని ఇంటికి పంపుదాం. జగన్ ప్రతిపక్షానికి కూడా పనికిరాడు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే పీఏ వాటాల్లో తేడా వచ్చి చనిపోయాడు. సాక్షి విలేకరి ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడో చెప్పండి. విశాఖలో మొన్న కుటుంబ మొత్తం ఆత్మహత్య చేసుకుంది..రాష్ట్రంలో ఏం జరుగుతోంది? ప్రభుత్వం ఉంది మనో నిబ్బరం ఇవ్వడానికి..కానీ ఇదొక రాక్షస ప్రభుత్వం అని చంద్రబాబు పేర్కొన్నారు.











కుప్పం నియోజకవర్గం, శాంతిపురంలో అంగన్వాడీలు నిరసనలు చేస్తున్న శిబిరానికి వెళ్లి సంఘీభావం తెలిపిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

# జగన్‌ను ఇంటికి పంపితేనే రాష్ట్రానికి మోక్షం: చంద్రబాబు

## కుప్పంలో చిత్తూరు జిల్లా జనసేన నాయకులతో టీడీపీ అధినేత సమావేశం







కుప్పం: జగన్ ను శాశ్వతంగా ఇంటికి పంపితేనే రాష్ట్రానికి మోక్షం అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. కుప్పంలోని ఎమ్ఎమ్ ఫంక్షన్ హాలులో చిత్తూరు జిల్లా జనసేన నేతలు, కార్యకర్తలతో చంద్రబాబు నాయుడు శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ...రాష్ట్రం గెలవాలి...వ్యక్తులు కాదన్నారు. సమాజ హితం తెలిసిన పార్టీలు టీడీపీ - జనసేన. మా కలయిక మా కోసం కాదు..రాష్ట్రం కోసం. ఎంతోమంది సీఎంలను చూశానుగానీ ఇంతటి నేర చరిత్ర కలిగిన సీఎంను ఎప్పుడూ చూడలేదు. పొత్తులో భాగంగా కొంతమందికి సీట్లు వస్తాయి..కొందరికి రావు..కానీ అందరికీ న్యాయం చేస్తాం. నేను, పవన్ కూర్చుని అందరికీ న్యాయం చేసేవిధంగా చర్యలు తీసుకుంటాం. మనం ఎందుకు కావాలి..ఎందుకు గెలవాలో ప్రజలకు చెప్పాలి. పొత్తుల పై నాలుగైదు నెలల ముందే మిమ్మల్ని నేను, పవన్ ప్రిపేర్ చేశాం..ఇది మంచి కలయిక అవుతుంది. కలయిక ఎంత ముఖ్యమో ప్రజలతో ఓటు వేయించడం కూడా అంతే ముఖ్యం. ప్రతిఓటూ వేయించే బాధ్యత ఇరు పార్టీల కార్యకర్తలు తీసుకోవాలి. సమైక్యంగా ముందుకు వెళదామని చంద్రబాబు అన్నారు.

### కుప్పం నియోజకవర్గస్థాయి నేతలు, క్లస్టర్, బూత్ ఇంచార్జిలతో చంద్రబాబు నాయుడు సమావేశం.







కుప్పం నియోజకవర్గం, రామకుప్పం మండలం, తిమ్మసముద్రం కాలనీ వద్ద హంద్రీనీవా కెనాల్‌ను పరిశీలించిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు.



















# బీసీల కోసం ప్రత్యేక మ్యానిఫెస్టో

- 4 నుంచి జయహో బీసీ కార్యక్రమం
- తెలుగుదేశం బీసీల పుట్టినిల్లు... న్యాయం చేసింది మేమే
- టీడీపీ-జనసేన మధ్య అద్భుత సమన్వయం ఉంది
- 'వ్యూహాని'కి ప్రతివ్యూహం ఉండొద్దా
- వ్యూహం సినిమా నిర్మాత సీఎం జగన్మోహన్ రెడ్డే
- సజ్జల, రఘురామిరెడ్డి ఇచ్చిన స్క్రిప్ట్ నేను చదవాలా?
- రెడ్‌బుక్ పేరెత్తితే ఉలికిపాటెందుకు
- విలేకరుల సమావేశంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్



అమరావతి: రాష్ట్రంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు జనవరి 4వ తేదీ నుంచి జయహో బీసీ పేరిట ఒక కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ...జయహో బీసీ కార్యక్రమ నిర్వహణపై తొలుత పార్టీ అధినేత చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఒక వర్క్ షాపు ఏర్పాటు చేసుకుంటామన్నారు. జనవరి 4వ తేదీనుంచి పార్లమెంటు, అసెంబ్లీ, మండలస్థాయిల్లో సమావేశాలు నిర్వహిస్తాం. ఆ తర్వాత రాష్ట్రస్థాయిలో ఒక భారీ సభ ఏర్పాటుచేసి బీసీ సోదరులకు ప్రత్యేక మ్యానిఫెస్టో విడుదల చేయాలని నిర్ణయించాం. యువగళం పాదయాత్రలో బీసీ సోదరులు పడుతున్న ఇబ్బందులు నేను తెలుసుకున్నాను, నేను తిరగని మండలాల్లో కూడా జయహో బీసీ కార్యక్రమం ద్వారా సమస్యలు తెలుసుకోవాలని పార్టీ నిర్ణయం తీసుకుందని లోకేష్ చెప్పారు.

## బీసీల పుట్టినిల్లు తెలుగుదేశం

బీసీ సోదరులకు పుట్టినిల్లు టీడీపీ. రాజకీయంగా ఆనాడు అన్న ఎన్టీఆర్ 1983లో బీసీ సోదరులకు సీట్లు ఇచ్చి గెలిపించి కీలకశాఖలు ఇచ్చి గౌరవించారు. బీసీ అంటే బలహీనవర్గం కాదు, బలమైన వర్గం. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్టీఆర్ 24 శాతం రిజర్వేషన్ కల్పిస్తే, చంద్రబాబునాయుడు 34శాతానికి పెంచారు. గత చంద్రబాబు ప్రభుత్వంలో బీసీల కోసం రూ.36 వేల కోట్లు ఖర్చుచేశాం. బీసీ కార్పొరేషన్ ద్వారా రూ. 3 వేల కోట్లు, ఆదరణ ద్వారా వెయ్యికోట్లు వెచ్చించాం. బెస్ట్ ఎవైలబుల్ స్కూల్స్, విదేశీవిద్య, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ఎన్నో పథకాలు అమలుచేశాం. చేనేత, మత్స్యకార, కల్లుగీత కార్మికులకు 50ఏళ్లకే పెన్షన్ ఇచ్చాం. శాసనసభలో తీర్మానం చేసి బీసీ లకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటుచేయాలని కేంద్రాన్ని కోరాం. 2019లో టీడీపీ ఓడినా బీసీల కోసం సాధికార కమిటీలు ఏర్పాటుచేసి, వారి గళాన్ని విన్పించేందుకు వేదిక ఏర్పాటుచేశామని లోకేష్ తెలిపారు.

## బీసీలను ఊచకోత కోసిన వైసీపీ!

బీసీ సోదరుల ద్రోహి జగన్. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక అనేకమంది బీసీలను అత్యంత అమానవీయంగా చంపేశారు. అమర్‌నాథ్ గౌడ్ అనే బీసీ బాలుడు,తనఅక్కను ఎందుకువేధిస్తున్నారని వైసీపీ నాయకులను అడిగితే,ఆ బాలుడి పుస్తకం చించి కాగితాలను నోటిలో కుక్కి, పెట్రోలు పోసి కాల్చేశారు. ఆ కుటుంబాన్ని ముఖ్యమంత్రి గానీ,వైసీపీ నేతలుగానీ కనీసం పరామర్శించలేదు.అమర్నాథ్ గౌడ్‌ను హత్య చేసిన హంతకుడు బయట దర్జాగా తిరుగుతున్నాడు. నిందితుడ్ని వైసీపీ నాయకులు ఊరేగించి ఇంటికి తీసుకెళ్లారు. పొద్దుటూరులో ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా పోరాడినందుకు నందం సుబ్బయ్య అనే బీసీ నాయకుడిని దారుణంగా నరికిచంపారు. ఆయన శవాన్ని చూడటానికి కూడా జనం భయపడ్డారు. సుబ్బయ్య భార్య అపరాజిత ఇప్పుడు న్యాయపోరాటం చేస్తోంది. శ్రీకాళహస్తిలో మునిరాజమ్మ అనే మహిళ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినందుకు ఎమ్మెల్యే ఆమె షాపును ధ్వంసం చేయించారు.కాళ్లు పట్టుకుంటే వదిలేస్తామని బెదిరించారు.వైసీపీ పాలనలో కల్లుగీత కార్మికులు, స్వర్ణకారులు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారని లోకేష్ అన్నారు.

## బీసీల భూములు కూడా కొట్టేశారు!

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్‌ను 10 శాతం తగ్గించారు. బీసీలకు చెందిన 8వేల ఎకరాల ఎసైన్డ్ భూములు కొట్టేశారు. ఆదరణ పథకం కింద గతంలో లబ్ధిదారులు చెల్లించిన 10శాతం డిపాజిట్ కూడా ఇవ్వలేదు. 56 కార్పొరేషన్లకు నిధులు, విధులు లేవు. బీసీ కార్పొరేషన్ల డైరక్టర్లకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు.జీఓ 217తో మత్స్యకారుల వెన్ను విరిచారు. చేనేతలు, పట్టురైతులకు కనీసం సబ్సిడీ ఇచ్చే పరిస్థితిలేదు. బీసీ సోదరుల తరపున పోరాడుతున్న అనేకమంది బీసీ నాయకులపై తప్పుడు కేసులు బనాయించారు. యనమల రామకృష్ణుడు పెళ్లికి వెళ్లితే ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారు, అయ్యన్నపాత్రుడుపై రేప్ కేసు, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రపై తప్పుడు కేసులు మోపారు.ఇలా రాష్ట్రవ్యాప్తంగా అనేక ఘటనలు చోటుచేసుకున్నాయని లోకేష్ దుయ్యబట్టారు.

## బీసీలు బ్యాక్ బోన్ అంటే.. వెన్నువిరవడమా?

మీడియా ప్రశ్నలకు లోకేష్ సమాధానమిస్తూ... ముఖ్యమంత్రి జగన్ బీసీలు బ్యాక్ బోన్ అంటూనే వారి వెన్నువిరిచే కార్యక్రమాలు అమలుచేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10శాతం రిజర్వేషన్ తగ్గించారు. కార్పొరేషన్లకు నిధుల్లేకుండా చేశారు. ఆదరణ పథకం ద్వారా ఒక్క పనిముట్టు ఇవ్వలేదు, ఆదరణ పథకాన్ని మూలనబెట్టారు. వైసీపీ బీసీ ఎమ్మెల్యేలు తమకు కనీస గౌరవం ఇవ్వడం లేదని అంటున్నారు. జగన్ చెప్పే మాటలకు, చేతలకు చాలా తేడా ఉంటుంది. వైసీపీ అధికారంలోకి వచ్చాక 26వేల మందిపై తప్పుడు కేసులు పెట్టించారు, పలువుర్ని ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి జైలుకు పంపించారు, ఇలా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతోంది. జగన్ ప్రభుత్వ అరాచకాలపై బీసీ సోదరుల్లో చైతన్యం రావాల్సిన అవసరం ఉంది. శాసనసభ, శాసన మండలి, లోక్‌సభ, రాజ్యసభలో బీసీలకు అవకాశం ఇచ్చింది టీడీపీ. టీటీడీ, తుడా ఛైర్మన్ సహా అనేక పదవులు బీసీలకు ఇచ్చాం. జగన్ హయాంలో ఇప్పుడు రెండుసార్లు టీటీడీ పదవి ఏ సామాజిక వర్గానికి ఇచ్చారో అందరికీ తెలుసు. వాస్తవాలు చర్చించేందుకు మేం రెడీ, కొల్లు రవీంద్ర చాలెంజ్ చేస్తే వారు ఎందుకు రాలేదని లోకేష్ ప్రశ్నించారు.

## బీసీలకోసం ప్రత్యేక రక్షణ చట్టం!

పాదయాత్రలో నేను అనేక హామీలు ఇచ్చాను. బీసీ సోదరులకు రక్షణకు ప్రత్యేక చట్టం, బీసీలకు శాశ్వత కులధృవీకరణ పత్రాలు ఇస్తామని హామీ ఇచ్చాను, కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా టెక్నాలజీతో అనుసంధానం చేసి యాప్ ద్వారా సర్టిఫికెట్ అందుబాటులోకి తెస్తాం. ఉపకులాల వారీగా నిధులు కేటాయించి, ఆ నిధులనువారి స్వయం ఉపాధి, సంక్షేమం కోసం ఖర్చుచేస్తాం, బీసీ సోదరులకు దామాషా ప్రకారం కమ్యూనిటీ భవనాలు కేటాయిస్తాం. విదేశీ విద్య, బెస్ట్ ఎవైలబుల్ స్కూల్స్ వంటివి పునరుద్ధరిస్తాం. స్థానిక సంస్థల్లో తగ్గించిన 10శాతం రిజర్వేషన్ మేము వచ్చాక తిరిగి కల్పిస్తాం. పాదయాత్రలో వచ్చిన ఫీడ్ బ్యాక్ ప్రకారం ఇప్పటివరకు పలు హామీలు ఇచ్చాం, 2 నెలల పాటు నిర్వహించే జయహో బీసీ కార్యక్రమం ద్వారా వారి సమస్యలు తెలుసుకొని, పూర్తిస్థాయిలో వారికి భరోసా ఇస్తామని లోకేష్ చెప్పారు.

## చిత్తశుద్ధి ఉంటే గెలిచే సీట్లు ఇవ్వాలి

జగన్మోహన్‌రెడ్డి ఓడిపోయే సీట్లన్నీ బీసీలకు ఇస్తున్నారు. గెలిచేసీట్లు సొంత సామాజికవర్గీయులకు ఇచ్చుకుంటున్నారు. మంగళగిరిలో రెండుసార్లు ఆర్కే గెలిచారు, ఇప్పుడు పరిస్థితులన్నీ పూర్తిగా అడ్డం తిరిగే సరికి బీసీ పేరుతో మ్యాజిక్ చేయాలని ప్రయత్నిస్తున్నారు. వారికి నైతికహక్కు ఎక్కడుంది?నాడు-నేడు ఎల్లప్పుడూ బీసీ సోదరులకు ప్రాధాన్యత ఇచ్చింది టీడీపీనే. చట్టసభల్లో ఎక్కువ సీట్లు ఇచ్చింది తెలుగుదేశంపార్టీ. కౌన్సిల్, నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యతనిచ్చాం. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కూడా బీసీలకు ప్రాధాన్యతనిస్తాం.మంత్రి విడదల రజనిని గుంటూరు వెస్ట్‌కి మార్చారు. గతఎన్నికల్లో వేవ్‌లో కూడా అక్కడ వైసీపీ గెలవలేదు. నిజంగా జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే సొంత బంధువును కాదని కడప పార్లమెంటు టిక్కెట్ ఇవ్వమనండి. పులివెందుల సీటు బీసీలకు ఇవ్వమనండి. ఓడిపోయే సీట్లుఇస్తే ఆయనను ఎవరు నమ్ముతారు. గతంలో గెలిచిన చిలకలూరిపేట టిక్కెట కాదని, రజనిని ఇప్పుడు వెస్ట్‌కు ఎందుకుమార్చారని లోకేష్ ప్రశ్నించారు.

## బస్సు యాత్రలతో ఉపయోగమేంటి?

పాదయాత్రలో బీసీసోదరులకు పలుహామీలు ఇచ్చాను. వాటికి కట్టుబడిఉన్నాం. మత్స్యకారులకు గొడ్డలిపోటుగా ఉన్న 217జీఓ మొదటివందరోజుల్లో రద్దు చేస్తామని చెప్పా.ఉపకులాలవారీగా ఎదుర్కొంటున్న సమస్యలు,వాటిని ఎలా పరిష్కరిస్తామో చెప్పాము, బీసీల గళాన్ని విన్పించేందుకు 54సాధికార కమిటీలు గతంలోనే వేశాం. ఉపకులాల వారీగా నాయకత్వాన్ని ప్రోత్సహించాం, ఆకమిటీలు కూడా కొన్ని వివరాలు సేకరించాయి, వాటిని మ్యానిఫెస్టోలో పెడతాం. వైసీపీ హయాంలో ఒక్క బీసీ సోదరుడికి లోన్ ఇచ్చానని నిరూపించమనండి. లోన్లు ఇవ్వరు, పనిముట్లు ఇవ్వరు, తరతరాలుగా మత్స్యకారుల చేతిలో ఉన్న చెరువులు పెత్తందారులకు ఇస్తారు. ఎప్పుడులేని విధంగా దళితులపై దాడులు జరుగుతుంటే సీఎం ఒక్కసారైనా నోరు విప్పారా? డాక్టర్ సుధాకర్,డాక్టర్ అచ్చెన్న, ఓం ప్రతాప్, అనితారాణిపై దాడి చేస్తుంటే ఏంచేశారు? హోంమంత్రి సొంత నియోజకవర్గంలో దళిత యువకుడ్ని చంపుతుంటే ఏమి చేయలేకపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో సామాజిక బస్సుయాత్రల వల్ల ఉపయోగం ఏమిటని లోకేష్ నిలదీశారు.

## బటన్ ఏమైనా జగన్ కనిపెట్టాడా?

ముఖ్యమంత్రి జగన్ బటన్‌పై తనకే పేటెంట్ ఉన్నట్లుగా బిల్డప్ ఇస్తున్నాడు. బటన్ ఏమైనా జగన్ కనిపెట్టాడా? 2009లో టీడీపీ మ్యానిఫెస్టోలో డీబీటీ ఉంది,2014లో కొన్ని పథకాల్లో ఈవిధానాన్ని అమలు చేశాం. బీసీ కార్పొరేషన్ల ద్వారా లోన్లు ఇచ్చాం. జగన్మోహన్‌రెడ్డి రొటీన్‌గా ఇచ్చే పెన్షన్లు, అరకొర ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తూ ప్రచారం చేసుకుంటు న్నారు. వైసీపీ వచ్చాక బీసీలకు ఒక్క లోన్ ఇవ్వలేదు. దళితులకు మేం అమలుచేసిన 27సంక్షేమ పథకాలు రద్దుచేశారు.రాష్ట్రంలో ఒక్క కమ్యూనిటీ భవనం పూర్తిచేయలేదు, మేం 80శాతం పూర్తిచేసిన వాటిని కూడా, మిగిలిన 20శాతం చేయలేకపోయారని లోకేష్ విమర్శించారు.

## సజ్జల, రఘురామిరెడ్డి స్క్రిప్ట్ చదవాలా?

ఏ అధికారి అయితే చట్టాన్ని ఉల్లంఘించాడో వారిపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేసి,డిస్మిస్ చేస్తామని నేనుబహిరంగసభలో చెప్పాను. ఎక్కడా చట్టాన్ని ఉల్లంఘించలేదు. నేను ఏంమాట్లాడాలో సీఐడీ వాళ్లు నాకు చెబుతారా? ఒక పనిచేయమనండి. సజ్జల రామకృష్ణారెడ్డి, ఐపీఎస్ అధికారులు రఘురామిరెడ్డి, సీతారామాం జనేయులు స్క్రిప్ట్ పంపించమనండి,అదేచదువుతాను.ప్రజాస్వామ్యంలో మాఅభిప్రాయాన్ని చెప్పే హక్కులేదా? ఏఅధికారి అయితే చట్టాన్ని ఉల్లంఘించారో అధికారంలోకి వచ్చాక వారిపై చర్యలు తీసు కుంటామని చెప్పాను,ఆ మాటలకు కట్టుబడి ఉన్నా. ఆ మాటలకే రఘురామిరెడ్డి,సీతారామాంజనేయులు నాన్ బెయిలబుల్ వారెంటు ఇస్తారా? సీఐడీ విచారణ సందర్భంగా రెండురోజులు నన్ను అడిగిన ప్రతిప్రశ్నకు సమాధాన మిచ్చా. నేను ఎర్రబుక్కు పేరుచెబితే వారు ఉలిక్కిపడుతున్నారు, ఎర్రబుక్కులో ఎవరిపేర్లు ఉన్నాయో వారికెలా తెలుసు? చట్టాన్ని ఉల్లంఘించామని రఘురామిరెడ్డి, సీతారాంజనేయులు ఒప్పుకుంటున్నారా?చేయాల్సిన తప్పుడు పనులన్నీ చేసి ఇప్పుడు భయపడుతున్నారు. వారి పేర్లు రెడ్ బుక్‌లో పెట్టానని నేను ఎక్కడా చెప్పలేదు. తప్పుచేసిన వారే నా మాటలకు భయపడాలి. వారు తప్పుచేశారో, లేదో వారే తేల్చుకోవాలని లోకేష్ అన్నారు.

## జగన్ ప్రోద్బలంతోనే వ్యూహం సినిమా

వ్యూహం సినిమాపై ప్రతివ్యూహం ఉండొద్దా.ఎన్నికల ముందు ప్రతిపక్ష పార్టీలపై బురద చల్లడం, సినిమాలు తీయడం కొందరికి అలవాటుగా మారింది. వ్యూహం సినిమా బడ్జెట్ అంతా సైకో జగన్ దే. ఇప్పటికే ఆ సినిమా డైరక్టర్ రెండుమూడుసార్లు జగన్‌ను కలిశారు. దర్శకుడు రాంగోపాల్ వర్మ తరపున న్యాయపోరాటం చేస్తున్న లాయర్ వైసీపీ రాజ్యసభ సభ్యుడు. ఆయన తెలంగాణా హైకోర్టులో న్యాయపోరాటం చేస్తున్నాడంటే అర్థం ఏమిటి? దీని వెనుక ప్రభుత్వం ఉంది. సినిమా తీయాలంటే హు కిల్డ్ బాబాయ్, కోడి కత్తి, ప్యాలెస్ కుట్రలపై తీయవచ్చు. లేనిది ఉన్నట్లు చూపితే మేం పోరాడతాం.మాకుఉన్న హక్కులను కాపాడాల్సిన బాధ్యత కోర్టులపై ఉంది. స్టేట్, సెంట్రల్ సెన్సార్ బోర్డులకు లేఖలు రాశాం పట్టించుకోలేదు, అందుకే కోర్టుకెళ్లాం, న్యాయస్థానంలో వచ్చే తీర్పును బట్టి ముందుకు వెళ్తాం.

## చెత్త పక్కింట్లో వేస్తే బంగారం అవుతుందా?

మన ఇంట్లో చెత్త పక్క ఇంటి ఎదుట వేస్తే బంగారం అవుతుందా? ఒక చోట పనికిరాని అభ్యర్థి మరో చోట ఎలా పనికివస్తారు. చిలకలూరిపేటలో చెత్త అని తేల్చిన వ్యక్తిని గుంటూరు వెస్ట్‌లో వేస్తే బంగారం అవుతుందా? ప్రజలు ఈ విషయన్ని గమనించరా? అద్భుతమైన అభ్యర్థి అయతే అక్కడే పెట్టాలి కదా? చెత్త ఎక్కడైనా చెత్తచెత్తే. మంగళగిరిలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, కార్పొరేషన్ ఎన్నికలు జరపలేదు. ఈ పార్టీ ఇక ఉండదని ఎమ్మెల్యే ఆర్కే వదిలేశారు. ఇప్పుడు జనం ఇబ్బంది పడుతున్నారు. మరో 3నెలల్లో ఈ ప్రభుత్వం ఇంటికెళ్లడం ఖాయం,మంగళగిరిని నేను పూర్తిస్థాయిలో అభివృద్ధిచేస్తానని లోకేష్ హామీఇచ్చారు.

## జనసేనతో అద్భుత సమన్వయం ఉంది

జనసేన పార్టీతో మాకు అద్భుతమైన సమన్వయం ఉంది. బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాల్లో మావారితో జనసైనికులు కలిసి తిరుగుతున్నారు, లేదని మీరు ఎలా చెబుతారు? సంక్రాంతి పండుగ తర్వాత మ్యానిఫెస్టో విడుదల చేస్తాం. ఎన్నికల షెడ్యూలు ఎనౌన్స్ చేశాక అభ్యర్థులను ఎంపిక చేస్తాం, అంతర్గతంగా చాలామందికి నియోజకవర్గాల్లో పనిచేసుకోమనిపార్టీ అధ్యక్షుడుచెప్పారు. సరైన సమయంలో అభ్యర్థులను అధ్యక్షుడు ప్రకటిస్తారు. రాష్ట్రంలో అనేకమంది ఉద్యోగులు తమ డిమాండ్లపై రోడ్డెక్కుతున్నారు. అంగన్‌వాడీ, విద్యుత్, ఎస్ఎస్ఎ, ఆరోగ్య శ్రీ ఉద్యోగులు... ఇలా ప్రతిఒక్కరూ రోడ్డెక్కే పరిస్థితి నెలకొంది. వైసీపీ ప్రభుత్వం దివాలాతీసింది,డబ్బుల్లేవు,ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను మా ప్రభుత్వం వచ్చాక పరిష్కరిస్తాం. గతంలో చెప్పకపోయినా అంగన్‌వాడీల జీతాలు పెంచాం,అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీలను ఆదుకుంటామని స్వయంగా హామీ ఇచ్చామని లోకేష్ అన్నారు.



# చేనేతల అభ్యున్నతికి బాధ్యత తీసుకుంటా

## చేనేతల ఆత్మీయ సమావేశంలో నారా లోకేశ్ భరోసా





మంగళగిరి: చేనేతలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మెరుగైన స్థితిలో నిలపడానికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తానని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తెలిపారు. తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో చేనేత కార్మికులు, చేనేత సామాజికవర్గ నాయకులతో శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ చేనేతల ఆదాయం పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అందుకోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తాం. ఉద్యోగులు, కార్మికులతో ఒక కమిటీ ఏర్పాటు చేసి దేశమంతా పరిశీలించి మెరుగైన కార్యాచరణ రూపొందిస్తాం. జగన్‌రెడ్డి బటన్ నొక్కి పేదలను ఉద్ధరిస్తున్నానని చెప్పుకుంటూ.. మరో బటన్ నొక్కి పేదల జేబులు ఖాళీ చేస్తున్నాడు. కానీ, మరోపక్క టీడీపీ అధినేత చంద్రబాబు పేదలను సొంత కాళ్లపై నిలబెట్టడం ద్వారానే శాశ్వత ప్రయోజనాలు సాకారమవుతాయని భావిస్తున్నారు. జగన్ రెడ్డికి ప్రజల ఆదాయం, రాష్ట్ర ఆదాయం పెంచడంపై కనీస శ్రద్ధ లేదు. అందుకే అప్పులు ఏకంగా రూ.12 లక్షల కోట్లకు చేరాయి. హ్యాండ్ లూమ్, పవర్ లూంను వేర్వేరుగా అభివృద్ధి చేయడానికి ఉన్న మార్గాలను పరిశీలించి ఆ దిశగా ప్రోత్సాహం అందిస్తాం. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో చేనేత రంగానికి ఆధునిక పద్ధతులకు, ఆధునిక పరిస్థితులకు అనువుగా డిజైన్లపై శిక్షణ అవసరం. డిజిటల్ కాలంలో మనం కూడా కాలానికనుగుణంగా పరుగులు పెట్టాలంటే, అందుకు ప్రభుత్వ ప్రోత్సాహం అవసరం. ఆ మేరకు ప్రోత్సాహం అందించి ఆంధ్రప్రదేశ్ చేనేత రంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు ఉండే అన్ని అవకాశాలను పరిశిస్తానని లోకేష్ మాటిచ్చారు.

### ఆప్కో ద్వారా కొనుగోలు చేయాలి: నిమ్మల కిష్టప్ప

గతంలో ఎన్టీఆర్ జనతా వస్త్రాల పథకం అమలుతో రాష్ట్రంలోని చేనేతకు స్వర్ణయుగంలా మారిందని మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప అన్నారు. అదే పరిస్థితి మరలా సృష్టించినపుడే చేనేతలు అభివృద్ధి మార్గంలో పయనిస్తారు. చేనేతకు ప్రపంచ స్థాయిలో ఆదరణ పెంచాలి. చేనేత కారులు ఉత్పత్తి చేసే వస్త్రాలను ఆప్కో ద్వారా కొనుగోలు చేయాలి. స్కూల్ యూనిఫాం బాధ్యతల్ని చేనేతలకు అప్పగించాలి. ప్రస్తుత ప్రభుత్వం, అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా వస్త్రం సరఫరా బాధ్యతలు చేనేతలకు దక్కకుండా చివరి నిమిషంలో ఒప్పందాలకు పిలిచి, గడువు సరిపోదనే సాకుతో పవర్ లూం వైపు వెళ్తున్నారు. ఆప్కో నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. అదే సమయంలో మూతబడిన చేనేత సహకార సంఘాలను తెరిపించాలి. ఏపీలోని ధర్మవరంలాంటి ప్రాంతాల్లో ఉత్పత్తి చేసే చీరలకు సరైన మార్కెట్ లేకపోవడంతో కంచి లాంటి ప్రాంతాల నుండి వచ్చి కొనుక్కుని అక్కడి బ్రాండ్ పేరుతో అమ్ముకుంటున్నారని కిష్టప్ప ఆవేదన వ్యక్తం చేశారు.

చేనేతల అభివృద్ధి, అభ్యున్నతికి తీసుకోవాల్సిన చర్యలపై చేనేత కార్మికుల అభిప్రాయాలు సేకరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలోని చేనేత కారులు ప్రస్తుతం గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. చేనేతలకు మరలా స్వర్ణయుగం దక్కేలా చేయాలని పలువురు కార్మికులు పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, పొలిట్ బ్యూరో సభ్యుడు, బీసీ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొల్లు రవీంద్ర, కదిరి ఇంచార్జి కందికుంట వెంకట ప్రసాద్, చేనేత కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ బొడ్డు వేణుగోపాల్, బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శులు వీరంకి వెంకట గురుమూర్తి, వాసంశెట్టి సత్య, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ సజ్జా హేమలత, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కాంద్రు శ్రీనివాస్, బీసీ సెల్ అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, సీనియర్ నాయకులు జీవీ నాగేశ్వరరావు, దొంతు చిన్న, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయ్ సహా పలువురు చేనేత నాయకులు పాల్గొన్నారు.





# 'గిరిజన ద్రోహి జగన్‌రెడ్డి' కరపత్రం విడుదల చేసిన అచ్చెన్నాయుడు

**జగన్‌రెడ్డి పాలనలో గిరిజనులకు జరిగిన అన్యాయాలను కరపత్రంలో ప్రచురించిన టీడీపీ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ధారు నాయక్, ఎస్టీ సెల్ నాయకులు**

అమరావతి: జగన్‌రెడ్డి పాలనలో గిరిజనులు సంక్షేమ పథకాలకు దూరమవడమే కాకుండా, వారికి రక్షణ కూడా కరువైందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు విమర్శించారు. జగన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో గిరిజనులకు జరిగిన అన్యాయాలపై మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం కరపత్రం విడుదల చేశారు. అందులో టీడీపీ హయంలో జరిగిన గిరిజన సంక్షేమం, జగన్‌రెడ్డి పాలనలో జరిగిన గిరిజన ద్రోహంతో పాటు ఇటీవల కేంద్ర నేరగణాంక సంస్థ విడుదల చేసిన లెక్కలను కరపత్రంలో ముద్రించారు.

ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గిరిజనుల సర్వతోముఖాభివృద్ధి అన్న లక్ష్యంతో పనిచేశామన్నారు. ఆహార శుద్ధి రంగంలో పెట్టుబడులు పెట్టే ఎస్టీలకు 35శాతం, మహిళా పారిశ్రామిక వేత్తలకు 45 శాతం రాయితీ కల్పించాం. ఇళ్ల నిర్మాణం కోసం గిరిజనులకు రూ.50వేల నుండి రూ.లక్ష వరకు అదనపు సహాయం అందించాం. గిరిజన గ్రామ పంచాయతీల్లో సమాచార సదుపాయాలను మెరుగుపర్చడానికి రూ.90 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో గిరినెట్ పథకం ద్వారా 184 మొబైల్ టవర్లను ఏర్పాటు చేశాం. 3.45లక్షల మంది గర్భిణులకు, 7.40 లక్షల మంది బాలింతలకు గిరి గోరుముద్ద, 14.90 లక్షల మంది పిల్లలకు బాలామృతం 104ఐసీడీఎస్‌ల పరిధిలో పంపిణీ చేస్తే.. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక వీటిని పూర్తిగా నిలిపివేశారని అన్నారు.

టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.ధారు నాయక్ మాట్లాడుతూ.. జగన్‌రెడ్డి పాలనలో 2019 నుంచి 2023 మధ్యకాలంలో గిరిజనులపై 1725 దాడులు జరిగాయన్నారు. 63 మంది గిరిజనులు హత్యలకు గురయ్యారు. 148 మంది గిరిజన మహిళలు అత్యాచారాలకు గురయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జగన్ రెడ్డి పాలనలో గిరిజనులపై అమానుషంగా దాడులు పెరిగిపోయాయి. జగన్ పాలనలో గిరిజనులపై జరిగినన్ని దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, హత్యాచారాలు ఎన్నడూ జరగలేదు. రాష్ట్రంలో గిరిజనులపై రోజుకో దాడి నిత్యకృత్యమైందని విమర్శించారు.

కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి మొగిలి కల్లయ్య, టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు కత్తి పద్మ, ఈగా రాందాస్, బాలాజీ నాయక్, మొగిలి శ్రీనివాస్, రెడ్డన్న, చెన్నకేశవులు, బీ వెంకటేశ్వర్లు, ఇస్లావత్ రాంబాబు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# మంగళగిరిని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా!

## మీ ఇంటిబిడ్డగా నన్ను ఆశీర్వదించండి! - వరుసగా 3వరోజు తటస్థ ప్రముఖులతో లోకేష్ భేటీ





మంగళగిరి: మంగళగిరిని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చి దిద్దే ప్రణాళికలు తమవద్ద ఉన్నాయని, మీ ఇంటి బిడ్డలా భావించి రాబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని మంగళగిరి ప్రముఖులను యువనేత నారా లోకేష్ అభ్యర్థించారు. మంగళ గిరి నియోజకవర్గ పరిధిలో రాజకీయాలకు సంబంధం లేని వివిధరంగాల ప్రముఖులను గత మూడు రోజులుగా యువనేత లోకేష్ కలిసి వారి సలహాలు, సూచనలు తీసుకుంటున్నారు. 3వ రోజైన శు క్రవారం మంగళగిరి పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్థోడెంటిస్ట్ మాజేటి వంశీకృష్ణ, ప్రముఖ వైద్యులు డాక్టర్ కక్కోలు సత్యనారాయణరావు, ప్రముఖ చేనేత వస్త్రవ్యాపారి తుమ్మా సత్యనారాయణలను కలిశారు. తొలుత మంగళగిరి కొత్తపేటలోని మాజేటి వంశీకృష్ణ నివాసానికి వెళ్లిన లోకేష్ కు సాదర స్వాగతం పలికారు. వంశీకృష్ణ రెండు సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్ నెలకొల్పి సేవలందిస్తుండగా, వారి కుటుంబసభ్యులు దశాబ్దాలుగా మంగళగిరిలో ఆయిల్ మిల్స్, హోటల్స్, పెట్రోలు బంకులు నిర్వహిస్తున్నారు. హాస్పటల్స్, వ్యాపారాల నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్న లోకేష్... 3నెలల్లో రాబోయే ప్రజా ప్రభుత్వం స్వేచ్ఛాయుత వాతావరణంలో వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకుంటుందని చెప్పారు. వివిధరకాల వ్యాపారాల ద్వారా పదిమందికి ఉపాధి కల్పిస్తూ రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర వహించే వారిని ప్రభుత్వం ప్రోత్సహించాల్సి ఉందని తెలిపారు. అనంతరం ప్రముఖ వైద్యుడు కక్కోలు సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గత 40ఏళ్లుగా మంగళగిరిలో నివాసముంటున్న సత్యనారాయణ కుటుంబం పట్టణంలో భవానీ నర్సింగ్ హోమ్ ద్వారా వైద్యసేవలు అందిస్తున్నారు. ఆర్థికస్థోమత లేని పేదలకు ఉచితంగా వైద్యసేవలతోపాటు మందులు అందించడం అభినందనీయమని లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో పేదలకు మెరుగైన వైద్యసేవలందించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై సత్యనారాయణ ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. చివరగా మంగళగిరి 25వ వార్డుకు చెందిన టీవీఆర్ హ్యాండ్లూమ్స్ అధినేత తుమ్మా వెంకటేశ్వర రావు, ఆయన కుటుంబసభ్యులను నారా లోకేష్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. మంగళగిరి పట్టణంలో చేనేతలు, మాస్టర్ వీవర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు - పరిష్కార మార్గాల ను లోకేష్ తెలుసుకున్నారు. మంగళగిరిలో చేనేతలు ఎదుర్కొం టున్న సమస్యల శాశ్వత పరిష్కారానికి తాము ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు యువనేత ఈ సందర్భంగా తెలిపారు. ఓడినా నాలుగున్నరేళ్లుగా తాను మంగళగిరిలోనే ఉంటూ వివిధ వర్గాల ప్రజలకు తమవంతు సేవలందిస్తున్నానని, రాబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి, నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి సహకరించాల్సిందిగా లోకేష్ కోరారు.







# అడుగడుగునా వంచన... విధ్వంసక పాలన!

## 5కోట్లమందిని వంచించిన జగన్మోసపురెడ్డి x నాడు ఏం చెప్పారు...నేడు ఏంచేస్తున్నారు? x జగన్ రెడ్డి హామీలు - నీటిమీద రాతలు - 1

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

జగన్మోహన్ రెడ్డి అంటే అబద్ధాలు, మోసం, వంచనలకు ప్రతిరూపం. ఎన్నికల సమయంలో వివిధవర్గాలకు ఎడాపెడా హామీలు ఇచ్చి, తీరా అధికారపగ్గాలు చేపట్టాక మొండిచేయి చూపించాడు. తాను 99.5% హామీలు అమలు చేశానని పదేపదే అబద్దాలు వల్లేవేస్తున్న జగన్... వాస్తవంలో అమలుచేసింది మాత్రం కేవలం 15శాతం హామీలు మాత్రమే. 85శాతం హామీలను తుంగలో తొక్కి రాష్ట్రప్రజలను వంచించిన జగన్మోసపురెడ్డి... ఆత్మస్తుతి, పరనిందకు పాల్పడుతున్నాడు. 2014 ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో చెప్పినదానికన్నా అదనంగా చేసింది నిజం. అందుకే వాస్తవాలు తెలుసుకున్న జనం నేడు ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు. గత నాలుగున్నరేళ్లుగా జగన్ రెడ్డి నమ్మకద్రోహం కారణంగా రాష్ట్రం నేడు ఆందోళనాంధ్రప్రదేశ్‌గా మారింది. మాటతప్పుడు - మడమతిప్పుడుకు బ్రాండ్ అంబాసిడర్ గా మారిన మేకవన్నెపులి జగన్ మోసాలను నేటినుంచి ధారావాహికంగా మీ ముందుకు తెస్తోంది "చైతన్య రథం".

### జగన్ చెప్పిందేమిటి... చేసిందేమిటి?

- చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిన 120 సంక్షేమ పథకాల్ని జగన్‌రెడ్డి రద్దు చేశారు. పరిశ్రమల్ని పొరుగు రాష్ట్రాలకు తరిమేశారు. రాజధానిని విధ్వంసం చేశారు. పోలవరాన్ని రివర్స్ చేయడం ద్వారా నదుల అనుసంధానానికి గండికొట్టి రాష్ట్రాన్ని కరవు రక్కసికి బలిపెట్టారు.
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్‌ప్లాన్ నిధులు రూ.1.14 లక్షల కోట్లు దారిమళ్ళించి సామాజిక న్యాయం గొంతు కోశారు.
- 2.30 లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పాడు.
- అంగన్‌వాడీలకు తెలంగాణకన్నా రూ.1000 అదనంగా పెంచుతామన్న హామీపై మడమ తిప్పాడు.
- మద్య నిషేధం చేసి ఓటగుతానన్న హామీకి విరుద్ధంగా మద్యం ఆదాయం 15 ఏళ్ల బ్యాంకులకు తాకట్టు పెట్టాడు.
- విద్యుత్ ఛార్జీలు పెంచనన్న హామీకి విరుద్ధంగా రూ.64 వేల కోట్లు విద్యుత్ భారాలు మోపాడు.
- సీపీయస్ రద్దు, రైతు రుణమాఫీ, మద్య నిషేధం, అమరావతి అభివృద్ధి, ఇసుక అక్రమ తరలింపు నివారణ లాంటి అనేక హామీలపై మాటతప్పి మడమ తిప్పారు. అయినా 99.5% హామీలు అమలు చేశానని పచ్చి అబద్ధాలు చెబుతున్నాడు.




**నవరత్నాలు - నవమోసాలు**

| క్ర.సం | జగన్‌రెడ్డి ఇచ్చిన హామీ | అమలు స్థితి |
|---|---|---|
| 1. | మద్య నిషేధం చేశాకే ఓట్లు అడుగుతా | అమలు కాలేదు |
| 2. | ఐదేళ్లలో 25 లక్షల పక్కా ఇళ్లు కట్టిస్తాం. | పాక్షికంగా అమలు |
| 3. | జలయజ్ఞంతో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి | అమలు కాలేదు |
| 4. | రైతు భరోసాతో ఏటా రూ.12,500 | పాక్షికంగా అమలు |
| 5. | అమ్మఒడితో ప్రతి విద్యార్థికి రూ.15వేలు | పాక్షికంగా అమలు |
| 6. | ఆరోగ్యశ్రీతో ఉచిత వైద్యం | పాక్షికంగా అమలు |
| 7. | ఆసరాతో డ్వాక్రా రుణాలన్నీ మాఫీ చేస్తాం | పాక్షికంగా అమలు |
| 8. | పెన్షన్ రూ.3వేలకు పెంచుకుంటూ పోతా | పాక్షికంగా అమలు |
| 9. | ప్రతి విద్యార్థికి ఫీజు రీయింబర్స్ మెంట్ | పాక్షికంగా అమలు |

చైతన్యరథం

# రానున్న రాజకీయ సునామీలో వైసీపీ గల్లంతే

## ఆనవాళ్లు కూడా లేకుండా కొట్టుకుపోతుందన్న యనమల

అమరావతి: రానున్న రాజకీయ సునామీలో జగన్‌రెడ్డి వైసీపీ ఆనవాళ్లు లేకుండా కొట్టుకుపోతుందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు జోస్యం చెప్పారు. అబద్ధాలు, అసత్య ప్రచారాలు, కుట్రలు, కుతంత్రాలు, మోసకారి హామీలపై కట్టిన వైసీపీ పునాదులు ఒక్కొక్కటిగా కూలిపోతున్నాయని శుక్రవారం ఒక ప్రకటనలో యనమల అన్నారు. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ అని చెప్పి పేద, బడుగు, బలహీన వర్గాలను వంచించిన జగన్మోహన్ రెడ్డికి నేడు ఆయా సామాజికవర్గాల నుండి ఎదురుగాలి మొదలైంది. జగన్ రెడ్డిని తమ భవిష్యత్తుగా భావించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులే నేడు జగన్మోహన్ రెడ్డి తమను నమ్మించి మోసం చేశాడని, స్వార్థానికి వాడుకుని వదిలేశాడని బహిరంగ సభల్లోనే చెప్పే పరిస్థితులు మనం చూస్తున్నాం. కొంతమంది ఎమ్మెల్యేలు ప్రాధాన్యత లేని చోట, గౌరవం లేని చోట మేం నిలవలేము... మీకు మీ పార్టీకో నమస్కారం... మేం పోటీ చేయలేం... మమ్మల్ని వదిలేయండని జగన్ రెడ్డి ముఖం మీద చెప్పే పరిస్థితులు వచ్చాయి. జగన్మోహన్ రెడ్డి నిజ స్వరూపాన్ని ఆ పార్టీలోని కీలక నాయకులే నేడు బట్టబయలు చేస్తున్నారు. వై నాట్ 175 అంటున్న జగన్మోహన్ రెడ్డి నేడు పులివెందులలో కూడా గెలిచే పరిస్థితులు లేవని ఐప్యాక్ హెచ్చరించడం జగన్మోహన్ రెడ్డి పతనానికి కౌంట్ డౌన్ స్టార్ట్ అయినట్లేనని యనమల అభిప్రాయపడ్డారు.

**జగన్ వదలిన బాణం ఆయన వైపే శరవేగంగా దూసుకొస్తోంది**

2019 ఎన్నికల్లో జగన్ రెడ్డి వదలిన బాణం తిరిగి జగన్ రెడ్డివైపే శరవేగంగా దూసుకొస్తోంది. ఆ బాణమే జగన్ రెడ్డిని కనీసం ఎమ్మెల్యేగా గెలవకుండా వైసీపీ పునాదులను కూలదోయబోతోంది. వైసీపీని నమ్ముకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులందరూ.. తమను జగన్మోహన్ రెడ్డి ఎన్నికల అస్త్రాలుగా వాడుతున్నాడే తప్ప మనుషులుగా గుర్తించడం లేదని



వాపోతున్నారు. జగన్ ను సీఎం చేసేందుకు తాము చేసిన పోరాటాలు, త్యాగాలను గుర్తించకుండా.. కేవలం రెడ్డి సామాజికవర్గానికే ప్రాధాన్యతనివ్వడం పట్ల లోలోపల కుమిలిపోతున్నారు. అధికారాన్ని, నిధులను జగన్ రెడ్డి వద్దే కేంద్రీకరించుకుని ఏ నియోజకవర్గంలోనూ అభివృద్ధి లేకుండా చేసి.. వాటికి ఎమ్మెల్యేలను బాధ్యులుగా చేసి జగన్ రెడ్డి బలిచేస్తున్నాడు. నేడు సీట్లు ఇవ్వకుండా మానసికంగా వేధిస్తున్నాడు.

ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఏనాడూ లేని వింత, వికృత సంస్కృతిని జగన్మోహన్ రెడ్డి అవలంబించడం పట్ల వైసీపీ నాయకులు అయోమయంలో పడ్డారు. ఏ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు జగన్ రెడ్డిని సీఎం పీఠం ఎక్కించారో....అవే సామాజికవర్గాలు నేడు వైసీపీ పునాదులను కూలదోసి, జగన్ రెడ్డిని తాడేపల్లి ప్యాలెస్ కు పరిమితం చేయడానికి సమయం కోసం ఎదురుచూస్తున్నారు. జగన్ రెడ్డీ... నీ అవినీతి, అక్రమాలు, దుర్మార్గాలు, నయవంచనకు తగిన బుద్ధిని రాష్ట్ర ప్రజలు 2024లో చెప్పబోతున్నారు.

బైబై జగన్... మాకొద్దు జగన్... సైకో పోవాలి... సైకిల్ రావాలి.... అనే నినాదాలను రాష్ట్ర ప్రజలు అందుకున్నారు.. 2024లో విజయ దుందుభి మోగించేది టీడీపీనే అని యనమల స్పష్టం చేశారు.

# ఇది కార్మిక వ్యతిరేక ప్రభుత్వం: అచ్చెన్నాయుడు

**పలువురు కార్మికనాయకులు టీఎన్‌టీయుసీలో చేరిక**



అమరావతి:రాష్ట్రంలోని వైసీపీ ప్రభు త్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవ లంబిస్తోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో టీఎన్‌టీ యుసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు అధ్వర్యంలో విజయ వాడ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన సీఐటీయూ మాజీ నాయకుడు లింగం పల్లి మోహనరావుతోపాటు 125 మంది వివిధ రంగాలకు చెందిన కార్మిక నాయ కులు శుక్రవారం అచ్చెన్నాయుడు, ఎమ్మెల్సీ అశోక్‌బాబు సమక్షంలో టీడీపీ అనుబంధ సంఘం టీఎన్‌టీయుసీలో చేరారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయు డు మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మిక వ్యతి రేక ప్రభుత్వం ఉందన్నారు. కార్మిక ద్రో హ ప్రభుత్వం పోవాలంటే కార్మికులంద రూ కలిసికట్టుగా పోరాడాలి అన్నారు. కార్మికుల పక్షాన టీఎన్‌టీయుసీ చాలా బలంగా పోరాడుతోందన్నారు. అంద రూ కూడా టీఎన్‌టీయుసీ నాయకులతో కలిసి ఈ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధా నాలపై పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో టీఎన్‌టీ యూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్,ప్రధాన కార్యదర్శులు రెంటపల్లి శ్యామ్, కోగంటి లెనిన్‌బాబు, కార్యనిర్వ హక కార్యదర్శి పాల మాధవ, శేషబా బు,సూర్య,సతీష్, తదితరులు పాల్గొన్నారు.

**లింగంపల్లి మోహన్‌రావుతో పాటు టీఎన్‌టీయుసీలో చేరిన నాయకులు**

దేవాతు రమేష్(గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు), ఎం నరసింహారావు (సీపీఎం సీనియర్ నాయకుడు), వెంక టేశ్వరరావు (ట్రాక్టర్స్ అండ్ టిప్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి), కే సైదులు (ట్రాక్టర్స్ టిప్పర్స్ అసోసియేష న్ అధ్యక్షుడు), జి.శ్రీనివాస్(చిట్టినగర్ పెయింటర్ అసోసియేషన్ కార్యదర్శి), ఏ గంగరాజు (వన్ టౌన్ ఆటో యూని యన్ నాయకుబు), లింగంపల్లి సీతా రామయ్య (సిపిఎం మాజీశాఖ కార్య దర్శి), ఎండి ఇక్బాల్ (హెూటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు),నెహ్రూ బాబు (సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ నాయ కుడు) ఎల్ రామలక్ష్మి (శ్రామిక మహిళా నాయకురాలు), సరకటి కృష్ణప్రసాద్, చంటి, వంశీ, రామారావు, ఎల్ వామ నేస్వర్, తదితరులు.



# అంగన్‌వాడీలపై ప్రభుత్వ కక్షపూరిత వైఖరి: పయ్యావుల



ఉరవకొండ: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీ టీచర్లు, అయాలపై కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నాడని టీడీపీ సీని యర్ నాయకుడు, పీఏసీ చైర్మన్ పయ్యా వుల కేశవ్ మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 రోజులుగా డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు చేస్తున్న పోరాటానికి అనంతపురం జిల్లా ఉరవకొండలో శుక్ర వారం పయ్యావుల కేశవ్ సంఘీభావం ప్రకటించారు. పార్టీ నాయకులతో కలిసి అంగన్‌వాడీల దీక్ష శిబిరానికి వెళ్లిన కేశవ్ సంఘీభావం తెలిపారు. అంగన్‌వాడీల పోరాటానికి మొదటనుంచి తెలుగుదేశం పార్టీ పూర్తి మద్దతు ప్రకటించిందన్నారు. రానున్న తెలుగుదేశం ప్రభుత్వం అంగన్వా డీల సమస్యలను తీరుస్తుందని భరోసా ఇచ్చారు. ఆ విషయమై పార్టీ రాష్ట్ర అధ్యక్షు డు అచ్చెన్నాయుడుతోపాటు జాతీయ ప్రధా న కార్యదర్శి నారా లోకేష్ కూడా స్పష్టమైన హామీఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. 2019లో ప్రతిపక్ష నాయకుడి హెూదాలో జగన్మోహన్‌రెడ్డి పక్క రాష్ట్రాల కంటే ఏపీలో అంగన్వాడీలకు మెరుగైన జీతాలు ఇస్తానని నమ్మబలికాడన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఇచ్చిన వేతనా లకు రూ వెయ్యి పెంచి ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ఇస్తోందన్నారు. నాలుగున్నరేళ్లు గడుస్తున్నా, అంగన్వాడి మినీ సెంటర్లను, మెయిన్ సెంటర్లుగా మార్చడానికి ఎందు కు శ్రద్ధ చూపలేదని ప్రశ్నించారు. అంగన్ వాడీల డిమాండ్లు సహేతుకమైనవి, న్యాయ బద్ధమైనవి అని అభిప్రాయపడ్డారు. అంగ న్‌వాడీలు నిరసన తెలుపుతుంటే వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా సెంటర్ల తాళాలు పగలగొడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశా రు. రాష్ట్రవ్యాప్తంగా 18రోజుల పాటు అం గన్వాడీలు న్యాయబద్ధంగా పోరాటం చేస్తు ంటే జగన్‌రెడ్డికి కనీసం చీమ కుట్టినట్లుగా కూడా లేకపోవడం బాధ్యతారాహిత్యమ న్నారు. అంగన్వాడీల సమస్యల్ని తీర్చడం చేతకాని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమా నవీయంగా సెంటర్లను స్వాధీనం చేసు కోవడాన్ని తప్పుబట్టారు. జగన్మోహన్‌రెడ్డి దుష్టపాలనకు చరమ గీతం పాడటానికి అందరూ సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు. మరో మూడు నెలల్లో తెలుగుదేశం ప్రభు త్వం వస్తుందని, అంగన్వాడీల సమస్యల్ని సానుకూలంగా పరిష్కారం చేయడానికి కృషి చేస్తామని పయ్యావుల కేశవ్ హామీ ఇచ్చారు.



చైతన్యరథం

# నిజాలకు పాతరేసి..

# అబద్ధాలు వల్లె వేసిన డీజీపీ

- అధికారపార్టీ ఎంపీ కుటుంబాన్ని కిడ్నాప్ చేస్తే ఆల్ ఈజ్ వెల్ అని ఎలా చెప్తారు?
- శాంతిభద్రతల వార్షిక నివేదిక తాడేపల్లి ప్యాలెస్ నుండి వచ్చిన స్క్రిప్టే
- డీజీపీ చెప్పిన వార్షిక నివేదిక వైసీపీ కోణంలో చూసినదే
- డీజీపీ ఇచ్చిన నివేదిక పారదర్శకమైతే ఓ వర్గం మీడియానే ఎందుకు పిలిచాడు?
- మిగిలిన మీడియాలు వాస్తవాలపై నిలదీస్తాయని డీజీపీ భయపడ్డాడు
- వైసీపీ అరాచక శక్తుల చేతిలో శాంతిభద్రతలు కనుమరుగయ్యాయి
- అంతా బాగుందని డీజీపీ ఆత్మస్తుతి చేసుకుని ప్రజల కళ్లు కప్పాడు
- చిత్తశుద్ధి ఉంటే డీజీపీ తక్షణమే వాస్తవాలను బయటపెట్టాలి

అమరావతి, చైతన్యరథం: ఏపీ డీజీపీ కసిరెడ్డి వెంకట రాజేంద్రనాథ్‌రెడ్డి డిసెంబర్ 28న ఇచ్చిన వార్షిక రిపోర్టు పూర్తిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైసీపీ అరాచకాలను కప్పిపుచ్చేలా ఉన్నాయే తప్ప... వాస్తవాలను వెల్లడించేవిగా లేవు. వైసీపీ కోణంలో చూసిన నేరాల గణాంకాలుగా ఉన్నాయి తప్ప సామాన్యుడికి జరిగిన అన్యాయాలు,అక్రమాలు, శాంతిభద్రతలను దెబ్బతీసిన ఘటనలను పోలీసులు పరిగణించి రూపొందించిన నివేదికలా లేదనే ఆరోపణలు బలంగా వినవస్తున్నాయి. డీజీపీ కేవలం వైసీపీ ప్రభుత్వానికి అనుకూలంగా ఉండే మీడియాను ఏరి కోరి పిలిపించుకుని వారికి మాత్రమే వార్షిక నివేదిక వివరించి చేతులు దులిపేసుకోవడం దేనికి సంకేతమో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా ఉందా? అని హైకోర్టు ఏపీ పోలీసులను ప్రశ్నించిన విషయాన్ని కూడా డీజీపీ మరచిపోయారంటే శాంతిభద్రతల పరిరక్షణపై ప్రభుత్వం పెట్టిన శ్రద్ధ ఏపాటిదో చెప్పనక్కర్లేదు. ప్రజల హక్కుల పరిరక్షణకు కాకుండా ఖద్దరు చొక్కాలు వేసుకున్న పెద్దలకు సేవలందించడమే పనిగా పెట్టుకున్నారా? అంటూ ఏపీ హైకోర్టు పరోక్షంగా చేసిన తీవ్రమైన వ్యాఖ్యలను నన్ను కాదులే అని దులిపేసుకున్నారంటే రాష్ట్ర ప్రజల రక్షణ కోసం పోలీసులు ఎంత వరకు పనిచేస్తున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అధికారపార్టీకి చెందిన ఎంపీ కుటుంబ సభ్యులను కిడ్నాప్ చేస్తే విశాఖ ప్రాంతంలో అసలు నేరాలే లేవని..పూర్తిగా తగ్గిపోయాయని డీజీపీ విడ్డూరమైన స్టేట్మెంట్లు ఇవ్వడం పట్ల రాష్ట్రమంతా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఓ వైపు జాతీయ నేర గణాంకాల సంస్థ తన నివేదికలో(ఎన్.సీ.ఆర్.బీ. రిపోర్టులో) ఏపీలో నేరాలు పెరిగిపోయాయి...వారానికి 4 హత్యలు, 6 హత్యాయత్నాలు, 3 అత్యాచారాలు జరుగుతున్నాయని తేల్చిచెప్పింది. కానీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి మాత్రం నవ్విపోదురు నాకేటి...అనే తరహాలో రాష్ట్రంలో నేరాలే జరగడం లేదు..మహిళల భద్రతకు కొదవలేదు..దళితులు, ఇతర సామాజికవర్గాలు ప్రశాంతంగా ఉన్నాయని చెప్పడం సిగ్గుచేటు.

## ఎన్సీఆర్బీ రిపోర్టుపై మౌనమేల డీజీపీ?

నేషనల్ క్రైం బ్యూరో ఆఫ్ రికార్డ్స్(ఎన్సీఆర్బీ) ఏపీలో దళితులకు రక్షణ లేదని నివేదికలో పేర్కొంది. దళితులపై నేరాల్లో దక్షిణ భారతదేశంలో ఏపీ నంబర్ వన్ స్థానంలో ఉందని ఎన్సీఆర్బీ తేల్చింది. 2021తో పోలిస్తే 2022లో దళితులు, గిరిజనులపై నేరాలు భారీగా పెరిగాయని పేర్కొంది. ఈ సంవత్సరం దళితులపై రాష్ట్రవ్యాప్తంగా జరిగిన దాడులకు హద్దూ అదుపు లేకుండా పోయింది. అయినా డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి మాత్రం అంతా బాగుందని చెప్పడం దళితుల భద్రతను ప్రశ్నార్థకంగా మార్చడం తప్ప మరేమీ కాదనే చెప్పుకోవాలి. 2022లో దళితులపై 49 హత్యలు, 77హత్యాయత్నాలు, 601దాడులు, 15తీవ్రమైన దాడులు, 144 అత్యాచారాలు, 25కిడ్నాప్ లు, 262బెదిరింపులు, 641ఐపీసీ నేరాలు జరిగితే డీజీపీ ఏనాడూ వీటిని రాష్ట్ర ప్రజలకు వివరించలేదు...ఎందుకు? నేరస్తులను మరింత ప్రోత్సహించడానికా? దళితులను మరింత అణచివేయడానికా? ప్రభుత్వం చేసిన దుర్మార్గాలను కప్పిపుచ్చి శభాష్ అనిపించుకోవడానికా? దీనిపై రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి.

## 2022లో మహిళలపై జరిగిన నేరాలపై నివేదికలేవి?

మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే ఘటనలు దేశంలో ఏపీలోనే అధికంగా జరిగాయని ఎన్సీఆర్బీ నివేదిక కుండబద్దలు కొట్టినట్లు చెప్పింది. కానీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి మాత్రం ఏనాడూ ఈ విషయాలను రాష్ట్ర ప్రజలకు చెప్పలేదు. 2022లో దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న హింసపై 8,972 కేసులు నమోదైతే వాటిలో ఏపీలోనే 3,145(35.05శాతం) నమోదయ్యాయి. జాతీయస్థాయి నేరాల రేటులో మహిళలపై అఘాయిత్యాల నేరాల రేటు 1.3శాతమైతే..ఏపీలో జరిగే నేరాల్లో మహిళలపై జరిగే నేరాల రేటు ఏకంగా 11.9శాతంగా నమోదైంది. మహిళల అక్రమ రవాణాలో దేశంలోనే ఏపీ 3వ స్థానంలో ఉందని ఎన్సీఆర్బీ చెప్పింది. మహిళలు, బాలలు, వృద్ధులపై నేరాలు విపరీతంగా పెరిగాయని కేంద్ర నివేదికలు స్పష్టం చేస్తే డీజీపీ ఎప్పటికప్పుడు నేరాల సంఖ్య తగ్గిందనే పదం తప్ప...వాస్తవాలు చెప్పడం లేదు? మహిళలపై నేరాల రేటు జాతీయ స్థాయిలో 66.4శాతం ఉంటే ఏపీలో మాత్రం 96.2శాతంగా నమోదైంది. ఈ నివేదికలు ఎక్కడ దాచిపెట్టావ్ డీజీపీ? ఆర్థిక నేరాల రేటు జాతీయ స్థాయిలో 14శాతం ఉండగా..ఏపీలో 17.5శాతం నమోదయ్యాయి. మానవ అక్రమ రవాణా కేసుల్లో దేశంలోనే ఏపీ 4వ స్థానంలో నిలిచింది. ఈ నివేదికలు ఏమయ్యాయి డీజీపీ? మీరు ఇచ్చే గణంకాలు పోలీసుశాఖ లెక్కలా? జగన్ రెడ్డి ప్యాలెస్ ఇచ్చే కాకి లెక్కలా? రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి.

## పోలీసుల అరాచకాలపై నివేదికలేవి?

పోలీసుల అకృత్యాల్లో దక్షిణ భారతదేశంలో ఏపీ నంబర్ వన్ స్థానంలో ఉందని ఎన్సీఆర్బీ రిపోర్టు రుజువుచేసింది. కానీ డీజీపీ కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి మాత్రం ఎక్కడా ఈ విషయాలను రాష్ట్ర ప్రజలకు చెప్పలేదు. పోలీసుల నేరాలు 19.46శాతం పెరిగాయి. కానీ ఇవేవీ డీజీపీకి కనిపించకపోవడం దేనికి నిదర్శనం? వైసీపీ పాలనలో నేరాలకు పాల్పడిన ఘటనల్లో 667 కేసులు నమోదైతే వాటిలో 401 మంది పోలీసులు అరెస్టయ్యారు. కానీ ఈ వివరాలేవీ డీజీపీ సమాధానం చెప్పలేదు ఎందుకు?

**నేరాలకు పాల్పడిన పోలీసులపై పెట్టిన కేసుల వివరాలు:**

| సంవత్సరం | నేరాలకు పాల్పడిన పోలీసులపై కేసులు | అరెస్టయిన పోలీసులు |
|---|---|---|
| 2020 | 261 | 159 |
| 2021 | 185 | 103 |
| 2022 | 221 | 139 |

## రాష్ట్రంలో జైళ్ల తీరు.. :

దేశవ్యాప్తంగా ఖైదీల సంఖ్య, జైళ్ల సంఖ్య తగ్గుతూ వస్తుంటే ఏపీలో మాత్రం అక్రమ కేసులు, తప్పుడు కేసులతో జైళ్లు నిండిపోతున్నాయి. రాష్ట్రంలో నిందితులను పెట్టడానికి జైళ్లు లేక కొత్త జైళ్లను ప్రారంభించాల్సిన పరిస్థితి కల్పించారు జగన్ రెడ్డి. ఖైదీలపై ఏడాదికి రూ.2,528 కోట్లు ఖర్చు చేశారు. దానిలో తెలంగాణ రూ.21 కోట్లు ఖర్చు చేస్తే, ఏపీలో రూ.194 కోట్లు జగన్ రెడ్డి ఖర్చు చేశారు. పక్క రాష్ట్రం అయిన తెలంగాణాలో జైళ్ల సంఖ్య, ఖైదీల సంఖ్య తగ్గుముఖం పడుతుంటే జగన్ రెడ్డి రాక్షాసానందం వల్ల అమాయకపు ప్రజలు తప్పుడు కేసులతో జైలుకు వెళ్లే పరిస్థితి వస్తుంది. దేశ వ్యాప్తంగా 2019లో టీడీపీ హయాంలో 1,11,112 నేరాలు జరిగితే, జగన్ రెడ్డి పాలనలో 2021లో 1,27,127 ఉంటే 2022లో 1,95,284 కేసులు నమోదయ్యాయంటే ఇది జగన్ మోహన్ రెడ్డి దుర్మార్గాలకు నిదర్శనం అని చెప్పవచ్చు. రాష్ట్రంలో ఇన్ని నేరాలు జరుగుతున్న ఈ ప్రభుత్వానికి ఏం పట్టనట్టు వ్యవహరించడం చాలా దుర్మార్గం.



## నేరస్తులను ప్రోత్సహించడమే పోలీసుల కర్తవ్యమా?

రాష్ట్రంలో జరుగుతున్న నేరాలను ఉన్నవి ఉన్నట్టుగా కాకుండా కాకిలెక్కలు చెప్పి పోలీసులు తమ తప్పులను, తమ అసమర్థతను కప్పిపుచ్చుకోవడం సబబా? జరిగిన నేరాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, వాటిని లెక్కల్లో చూపకుండా, కొన్ని నేరాలను స్టేషన్లలోనే అడ్డగోలుగా రాజీలు చేసి నేరాలంటే లెక్కల్లో ఉన్నవి మాత్రమేనని చెప్పుకునే స్థాయికి డీజీపీ దిగజారడం శాంతిభద్రతలను ప్రమాదంలోకి నెట్టడమే. ఈ విధంగా నేరాలను కప్పిపుచ్చడం వల్ల నేరస్తులు మరింత పేట్రేగి, శాంతిభద్రతలను వైసీపీ గూండాలే చేతుల్లోకి తీసుకునే పరిస్థితిని డీజీపీ తీసుకొస్తున్నారనే విమర్శలు సర్వత్రా వినవిస్తున్నాయి. నేరస్తులను శిక్షించకపోవడం, బాధితుల వద్ద ఫిర్యాదులు తీసుకోకపోవడం, జరిగిన నేరాలను ప్రాథమిక దర్యాప్తు స్థాయిలోనే కప్పిపుచ్చి..జరిగిన నేరం వెనుక ఉన్న అధికారపార్టీకి చెందిన వారిని రక్షించడమే పోలీసులు పనిగా పెట్టుకున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కొన్ని కొన్ని సందర్భాల్లో వైసీపీ గూండాలు పోలీసు స్టేషన్లలోకి వెళ్లి ఎస్.ఐ, ఇతర పోలీసు సిబ్బందిని సైతం కొట్టి, బెదిరించి తమపై కేసులు లేకుండా చేసుకుంటున్నారంటే పోలీసు వ్యవస్థ ఎంత మొద్దు నిద్రలో ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. జరిగిన నేరాలను పరిగణనలోకి తీసుకుని, రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడేందుకు ప్రాధాన్యతనిచ్చి పోలీసుశాఖ పరువు నిలబెట్టాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు. పోలీస్ బాస్ ఆ మేరకు పనిచేస్తారా? ఎప్పటి మాదిరి అధికారపార్టీకి ఎస్ బాస్ అనేలా వ్యవహరిస్తారా? అంతా బాగుందని చెప్పి ఆత్మస్తుతి చేసుకుని సరిపెడతారా? పోలీసులు శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పిస్తారా? అనేది వేచి చూడాల్సిందే.

## నారా లోకేష్‌కు సీఐడీ నోటీసులు

అమరావతి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు సీఐడీ నోటీసులు జారీ చేసింది. రెడ్ బుక్ అంశంపై ఈ నోటీసులు ఇచ్చింది. రెడ్‌బుక్ పేరుతో నారా లోకేష్ బెదిరిస్తున్నారని, 41ఏ నోటీసు షరతులు ఉల్లంఘించినందున ఆయన అరెస్ట్‌కు ఆదేశాలు ఇవ్వాలంటూ సీఐడీ అధికారులు ఇటీవల విజయవాడ ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. దీంతో నారా లోకేష్‌కు నోటీసులు ఇవ్వాలని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి సూచించారు. ఈ నేపథ్యంలోనే సీఐడీ అధికారులు వాట్సాప్‌లో నోటీసులు పంపారు. కాగా ఈ కేసులో తదుపరి విచారణను జనవరి 9వ తేదీకి సీఐడీ కోర్టు ఇప్పటికే వాయిదా వేసింది.





రాష్ట్ర వ్యాప్తంగా 18రోజులు గా జరుగుతున్న అంగన్వాడీల నిరవధిక సమ్మెకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు మద్దతు కోరుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అంగన్వాడీ, డ్వాక్రా విభాగం అధ్యక్షురాలు ఆచంట సునీత ఆధ్వర్యంలో సిఐటియు, ఎఐటియుసి రాష్ట్ర నాయకులు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం.

# విద్యార్థుల జీవితాలతో జగన్‌రెడ్డి చెలగాటం: జవహర్

- విద్యా దీవెన పథకం కింద రూ.10,722 కోట్లు ఎగ్గొట్టిన ప్రభుత్వం
- టీడీపీ 16లక్షల మంది విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్‌మెంట్ అందిస్తే జగన్‌రెడ్డి 8 లక్షలకు కుదించారు
- బటన్ నొక్కుడు పేరుతో బడుగు బలహీన విద్యార్థుల పీకనొక్కుతున్న జగన్‌రెడ్డి

అమరావతి: జగన్‌రెడ్డి బటన్ నొక్కుడు పేరుతో బడుగు బలహీన విద్యార్థుల పీకనొక్కుతున్నారని టీడీపీ నాయకుడు, మాజీమంత్రి కేఎస్ జవహర్ విమర్శించారు. గత ప్రభుత్వాలు అమలు చేసిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్నే జగన్‌రెడ్డి విద్యా దీవెనగా మార్చారని విమర్శించారు. గత చంద్రన్న ప్రభుత్వం 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్‌మెంట్ అమలు చేస్తే జగన్‌రెడ్డి ప్రభుత్వం కేవలం 8.09 లక్షల మందికి, అది కూడా విడతల వారీగా అందిస్తోందని శుక్రవారం ఒక ప్రకటనలో జవహర్ ఆరోపించారు. అంటే దాదాపు 8 లక్షల మంది విద్యార్థులను జగన్ మోసం చేశారు. జగన్ ప్రభుత్వం మొదట 11 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకాన్ని అమలు చేసి ఇప్పుడు 8 లక్షల మందికి తగ్గించింది. అంటే జగన్ హయాంలోనే దాదాపు 3 లక్షల మంది విద్యార్థులకు కోతపెట్టారు. 'సాక్షి'లో ప్రభుత్వ ప్రకటన మేరకు జగన్‌రెడ్డి ప్రభుత్వం 'విద్యాదీవెన' కింద 8,09,039 విద్యార్థులకు త్రైమాసికానికి రూ.584 కోట్లు విడుదల చేయనున్నారు. అంటే ఒక్కో విద్యార్థికి ఒక్కో విడతకు రూ.7,218 చొప్పున సగటున సంవత్సరానికి రూ.28,872 ఫీజు చెల్లిస్తున్నట్లు ప్రభుత్వం అబద్ధాలు ప్రచారం చేస్తోందని జవహర్ దుయ్యబట్టారు.



### ఇప్పటికి వరకు 4 విడతలు ఎగ్గొట్టారు

2023 అక్టోబర్-డిసెంబరు త్రైమాసికం ముగుస్తున్నా జులై-సెప్టెంబరు త్రైమాసికానికి శుక్రవారం నిధులు విడుదల చేస్తూ... క్రమం తప్పకుండా విడుదల చేస్తున్నామనటం అబద్ధాలు చెప్పడం కాదా? అంతేకాకుండా ఇప్పటికి వరకు 4 విడతలు ఎగ్గొట్టారు. శుక్రవారం వచ్చిన ప్రకటన ప్రకారమే ప్రభుత్వం ప్రతి విద్యార్థికి రూ.28,872 నష్టం కలిగించింది. దీనికి బాధ్యులెవరు జగన్‌రెడ్డీ? ఈ మేరకు మొత్తం 11 లక్షల విద్యార్థులకు జగన్‌రెడ్డి రూ.3,176 కోట్ల మేరకు వంచించారు. ఇదేనా క్రమం తప్పకుండా ఫీజులు విడుదల చేయడం అంటే? టీడీపీ 16లక్షల మంది విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్‌మెంట్ అమలు చేస్తే జగన్‌రెడ్డి 11 లక్షల మందికి కుదించి విద్యాదీవెనను ప్రారంభించారు. అంటే 5లక్షల మందిని తొలగించారు. దీని వలన ఈ 5 లక్షల మంది ఇప్పటివరకు రూ.6,496 కోట్ల సాయాన్ని కోల్పోయారు. మొత్తం మీద జగన్‌రెడ్డి నయవంచనతో విద్యార్థులు రూ.9,672 కోట్లు (3,176о6,496) విద్యాదీవెన కింద కోల్పోయారు. వీటితో పాటు యూజీ, పీజీ విద్యార్థులకు 2020-21కి రూ.600 కోట్లను కరోనా సమయంలో క్లాసులు జరపలేదనే సాకుతో ఎగవేశారు. ప్రైవేటు కళాశాలల్లో పీజీ విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్‌మెంట్ 2020-21 నుంచి సర్కారు నిలిపివేసింది. అప్పటికే దీనికి సంబంధించి రూ.450 కోట్లు బకాయిలు ఉన్నాయి. అంటే మొత్తంగా దాదాపు రూ.10,722 కోట్లు విద్యార్థులకు ఎగనామం పెట్టిందని జవహర్ విమర్శించారు.

### బకాయిలతో విద్యార్థులకు అవస్థలు

గత ప్రభుత్వంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ నగదును నేరుగా కళాశాలలకు ఇచ్చేది. అదిపోగా మిగిలిన ఫీజు ఏదైనా ఉంటే అది మాత్రమే విద్యార్థులు చెల్లించాలి. దీనివల్ల ఒకవేళ ప్రభుత్వం ఏవైనాకారణాలతో ఆలస్యం చేసినా అది ప్రభుత్వం, కాలేజీల మధ్య వ్యవహారంగా ఉండేది. కానీ, వైసీపీ ప్రభుత్వం దాన్ని కాలేజీలు, తల్లిదండ్రుల మధ్యకు తీసుకొచ్చింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రాకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఫీజులు చెల్లించలేదని కాలేజీ యాజమాన్యాలు విద్యార్థుల చదువులు పూర్తైనా కూడా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. శ్రీ కృష్ణదేవరాయ వర్సిటీలో 24 మంది విద్యార్థులను ఫీజు చెల్లించలేదని 2022 ఆగస్టులో నాలుగో సెమిస్టర్ పరీక్షలకు అనుమతించలేదు. డిసెంబర్ 17, 2023న నెల్లూరు జిల్లా కావలిలో ఫీజ్ రీయింబర్స్ మెంట్ డబ్బులు అందలేదని దాదాపు 30మంది ఫైనల్ ఇయర్ నర్సింగ్ విద్యార్థులను నర్సింగ్ కళాశాల బయటకు పంపేశారు.

### ఉన్నత చదువుల కలను చిదిమేశారు

ప్రైవేట్, ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్ కళాశాలల్లో చదివే పీజీ విద్యార్థులకు 2020-21 విద్యాసంవత్సరం నుంచి జగనన్న విద్యాదీవెన, వసతి దీవెనలు నిలిపివేస్తూ జీవో నెం. 77ను విడుదల చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేద విద్యార్థులకు ఈపథకం నిలిపివేతతో వారి ఉన్నత చదువుల కలను చెరిపి వేశారు. ఏపీలో విద్యలో నాణ్యత లేకపోవడంతో యూజీ, పీజీ విద్యార్థులు పొరుగు రాష్ట్రాలకు తరలిపోతున్నారు. విడతల వారీ పథకాలకు సైతం వందల కోట్లతో ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు. విద్యా దీవెన పథకానికి ఒక్కో విడతకి దాదాపు రూ.10కోట్లు ప్రకటనలకు ఖర్చు అయితే 4విడతలకు అయ్యే ఖర్చు రూ.40కోట్లు. అంటే నాలుగేళ్లుగా రూ.160 కోట్లు ఒక్క ప్రకటనలకే ఖర్చు చేశారు. ప్రకటనలకు పెట్టిన ఖర్చుతో దాదాపు 50 వేల మంది విద్యార్థులకు మేలు జరిగి ఉండేది. విద్యార్థుల మేలు కన్నా జగన్‌రెడ్డి పత్రిక సాక్షికి మేలు చేయడమే మిన్నా అని జవహర్ ప్రశ్నించారు.

# జగన్ ప్రభుత్వంలో గిరిజన సబ్‌ప్లాన్ నిధులు యథేచ్ఛగా దారి మళ్లింపు

## అడ్డగోలు హామీలిచ్చి గిరిజన బిడ్డలను నిలువునా మోసం చేశారని కొండారెడ్డి నరహరిప్రసాద్ మండిపాటు



అమరావతి: రాష్ట్రంలో విధ్వంసపాలనే ఎజెండాగా వైసీపీ ప్రభుత్వం పాలన సాగిస్తోందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు కొండారెడ్డి నరహరి ప్రసాద్ విమర్శించారు. గిరిజన సంక్షేమ నిధులను నవరత్న పథకాలకు మళ్లిస్తూ, గిరిజనుల అభివృద్ధిని హరిస్తూ జగన్ రెడ్డి గిరిజనులను నిలువునా మోసం చేస్తున్నారని శుక్రవారం ఒక ప్రకటనలో నరహరి వరప్రసాద్ మండిపడ్డారు. రాష్ట్రంలో గిరిజనులు అధికంగా ఉన్న నియోజకవర్గాల పర్యటనలో భాగంగా శుక్రవారం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం-నర్సాపూర్ ప్రాంతాలలో ఆయన పర్యటించారు. రాష్ట్రంలో అనేక వేల కోట్లు ఖర్చు చేసి గిరిజనుల అభివృద్ధికి గత టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తే వైసీపీ ప్రభుత్వం గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి దోహదపడే సంక్షేమ పథకాలను రద్దుచేసి గిరిజనులను తిరోగమనం పాలు చేస్తోందని విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డి దుర్మార్గ పాలనను రాష్ట్ర గిరిజనులు అర్థం చేసుకున్నారు. రాష్ట్రంలో గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో పేద గిరిజన తల్లితండ్రులు వారి కుమార్తెలకు వివాహాల కారణంగా అప్పుల పాలు కాకుండా గిరిపుత్రిక కళ్యాణ పథకం ద్వారా ఆదుకున్నారు. కానీ, వైసీపీ ప్రభుత్వం అలాంటి సంక్షేమ కార్యక్రమం రద్దుచేసి గిరిజన కుటుంబాలను నిట్ట నిలువునా ముంచింది. గత టీడీపీ ప్రభుత్వంలో గిరిజనులు స్వయం సమృద్ధి పొందడానికి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్లు మంజూరు చేసి గిరిజనులను సొంత కాళ్లపై నిలబెడితే దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వం వాటిని రద్దు చేసి గిరిజన స్వయం సమృద్ధిని నాశనం చేసింది. టీడీపీ ప్రభుత్వం అంబేద్కర్ విదేశీ విద్య ద్వారా పేద విద్యార్థులను సైతం విదేశాల్లో చదివించి వారి కలలను సాకారం చేస్తే వైసీపీ ప్రభుత్వం అంబేద్కర్ పేరు మార్పు చేసి జగనన్న విదేశీ విద్య గా మార్చి అంబేద్కర్ ను తీవ్రంగా అవమానపరిచింది. గత టీడీపీ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంత గిరిజనులతో పాటు మైదాన ప్రాంత గిరిజనులను కూడా రాజకీయంగా అభివృద్ధి చెందేలా పనిచేస్తే వైసీపీ ప్రభుత్వం గిరిజనుల రాజకీయ హక్కులను కాలరాస్తోంది. ఇలా చెప్పుకుంటూ పోతే గిరిజన నిధులను, హక్కులను అన్నింటిని తీవ్రంగా నాశనం చేసిన వైసీపీ దుర్మార్గ ప్రభుత్వానికి ఇక నూకలు చెల్లాయి. 2024 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ జెండా అసెంబ్లీ గడ్డపై రెపరెపలాడించేందుకు రాష్ట్రంలోని గిరిజనులు ఏకతాటిపైకి వచ్చి పనిచేయాలని నరహరి వరప్రసాద్ గిరిజనులను కోరారు. ఈ పర్యటనలో సోమల నాయక్, జీవుల నాయక్, తోకల నాగభూషణం, తిరుమల శెట్టి శ్రీను, సాలా మల్లేశ్వర రావు, బండి రాజేష్, మద్దుల అంకాలు, మేడా రామకృష్ణ, రావుల కొండలు తదితరులు పాల్గొన్నారు.

# నన్ను అంతం చేసేందుకు సీఎం కుట్ర: బీటెక్ రవి

## జగన్ పులివెందుల నుంచి వెళ్లపోతే నా పరిస్థితి ఏమిటని వ్యంగ్యం



పులివెందుల: తనను అంతమొందించేందుకు సీఎం జగన్ కుట్ర పన్నుతున్నారని పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి ఆరోపించారు. అందుకే తన గన్‌మెన్‌లను తొలగించారని చెప్పారు. పులివెందులలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ తనకున్న ఇద్దరు గన్‌మెన్‌లు ఉదయం వెనక్కి వెళ్లిపోయారన్నారు. గన్‌మెన్‌ల తొలగింపుపై హైకోర్టును ఆశ్రయిస్తానన్నారు. తనకు ఏదైనా జరిగితే బాధ్యత జగన్, భారతి, ఎంపీ అవినాష్‌రెడ్డిదే అని బీటెక్ రవి అన్నారు.

వైసీపీలో ఇన్చార్జులను, ఎమ్మెల్యేలను అటూ ఇటూ, పైనుంచి కిందికి, కింది నుంచి పైకి, ఆ పక్క నుంచి ఈ పక్కకి మార్చుకుంటున్నారు. ఇది మీ పార్టీ అంతర్గత విషయం కాబట్టి మేం పట్టించుకోం. కానీ సీఎం జగన్, మేం కోరేది ఏంటంటే... అటూ ఇటూ మార్చుకునే ప్రక్రియలో నిన్ను నువ్వు మార్చుకునేవు! నువ్వు పులివెందులలో లేకుండా పోతే నా పరిస్థితి ఏంటి? నేనేదో నిన్ను నమ్ముకుని, నువ్వు పులివెందుల ప్రజలకు చేసిన అన్యాయం, వారి పట్ల నీ నిర్లక్ష్యం, పులివెందుల ప్రజలను నువ్వు అగౌరవపరిచిన విధానం... వీటన్నింటి నేపథ్యంలో నీపై నేను పోటీ చేస్తుంటే నువ్వు పులివెందుల నుంచి వెళ్లిపోతే నా గతేం కాను? అందుకే, నీ సీటునైనా నువ్వు మార్చుకోకుండా ఉండు అని వ్యంగ్యం ప్రదర్శించారు. అలాగే, టీడీపీ అధినేత చంద్రబాబుకు కూడా విజ్ఞప్తి చేస్తున్నా... ఒకవేళ జగన్ పులివెందులను విడిచి వెళ్లిపోతే ఆయన ఎక్కడ పోటీ చేస్తే నన్ను కూడా అక్కడికి పంపించాలని కోరుతున్నా అని బీటెక్ రవి వ్యాఖ్యానించారు.

# వ్యూహం సినిమా దర్శక, నిర్మాతలపై కేసు నమోదు చేయాలి

## - మంగళగిరి పోలీసులకు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ఫిర్యాదు




మంగళగిరి: వ్యూహం సినిమా పోస్టర్లలో టీడీపీ అధినేత చంద్రబాబు, యువనేత లోకేష్, జనసేనాని పవన్‌ల ముఖాలకు పశువుల తలలు తగిలించి, అవమానించడం దుర్మార్గమని, ఈ విషయంలో చిత్ర నిర్మాత దాసరి కిరణ్, దర్శకుడు రాంగోపాల్ వర్మలపై చర్యలు తీసుకోవాలంటూ మంగళగిరి పోలీసులకు ఫిర్యాదు చేశామని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలిపారు. ఫిర్యాదు చేసిన అనంతరం మంగళగిరి పోలీస్ స్టేషన్ దగ్గర ఆయన విలేకరులతో మాట్లాడుతూ వ్యూహం సినిమా లో చంద్రబాబు లోకేష్, పవన్ ల పైన లేనిపోని ఆరోపణలు మోపారని విమర్శించారు. హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు వ్యూహం సినిమా ఆపమని చెప్పినప్పటికీ ఈనెల 24వ తేదీన విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో వ్యూహం సినిమా ప్రమోషన్ కార్యక్రమం ఎలా నిర్వహించారని, ఇది కోర్టుధికారం కాదా అని ప్రశ్నించారు. రాంగోపాల్ వర్మ వైసీపీ పేటీయం బ్యాచ్ లో చేరాడా అని ప్రశ్నించారు, రాం గోపాల్ వర్మ లాంటి దర్శకుడు ఉండటం సినిమా రంగానికి సిగ్గుచేటు అన్నారు. వ్యూహం సినిమాను నిలిపివేయాలని సెన్సార్ బోర్డును రమేష్ కోరారు. పార్టీ కార్యకర్తలు, అభిమానుల మనోభావాలను కించపరిచే విధంగా చంద్రబాబు, లోకేష్, పవాన్ మొహాలకు జంతువుల తలలు తగిలించిన వారి ప్రతిష్టకు భంగం కలిగించిన రాంగోపాల్ వర్మపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, సమాజంలో వివిధ వర్గాల మధ్య అల్లర్లు సృష్టించి ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా చేస్తున్నారని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ కు మేలు చేకూర్చే విధంగా చిత్రాన్ని నిర్మించారని విమర్శించారు, తెలుగుదేశం, జనసేన కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా, జంతు సంరక్షణ చట్టాన్ని ఉల్లంఘించినందుకు వ్యూహం సినిమా దర్శకుడు రాంగోపాల్ వర్మ, నిర్మాత దాసరి కిరణ్ లపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కోరుతూ మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు రమేష్ తెలిపారు.

# పింఛన్లపై జగన్ రెడ్డి నయవంచన !

తాము అధికారంలోకి వస్తే అవ్వా, తాతలకు సామాజిక పెషన్ల మొత్తాన్ని రూ.3000 లకు పెంచుతామని జగన్ రెడ్డి హామీ ఇచ్చారు. తీరా అధికారంలోకి వచ్చాక ఏటా రూ.250 పెంచుతామని మెలిక పెట్టారు.ఆ హామీ కూడా నిలుపుకోకుండా నాలుగున్నరేళ్లుగా అవ్వా ,తాతలను దగా చేసిన జగన్ రెడ్డి మరో మూడు నెలల్లో ఎన్నికలు వస్తున్నాయని మూడు వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకొన్నారు. వైఎస్సార్ పెన్షన్ కానుక రూ.3000లకు పెంచామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని పూర్తిగా నెరవేరుస్తూ విశ్వసనీయతకు మారు పేరుగా నిలిచామని సీయం జగన్ డప్పు కొట్టువడం సిగ్గు చేటు. ఎన్నికల ముందు వివిధ వర్గాల ప్రజలకు భేషరతు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అనేక నిబందనలు విధించి వీలు అయినంత మేర లబ్ధి దారుల సంఖ్యను తగ్గించడం, అరకొర హామీలు అమలు చేసి 95 శాతం హామీలు అమలు నెరవేర్చామని ప్రజలను మోసం చెయ్యడం మీ విశ్వసనీయతనా జగన్‌రెడ్డి. విశ్వసనీయతను పాతాళంలో పాతరవేసి విశ్వసనీయతకు మారు పేరు అంటూ రాజకీయ డ్రామాలతో రక్తి కట్టిస్తున్నారు. పింఛన్ల అర్హత వయసును 65 నుంచి 60 సంవత్సరాలకు తగ్గించారు. దీని వల్ల తెలుగుదేశం ప్రభుత్వం అయిదేళ్లలో కొత్తగా ఇచ్చిన పెషన్ల కంటే జగన్ ప్రభుత్వ హయాంలో పెన్షన్లు భారీగా పెరగాలి. తెలుగుదేశం హయాంలో కొత్తగా 19లక్షలకు పైగా పెన్షన్లు మంజూరు చేయగా, జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటి వరకు కొత్తగా 12లక్షలు కూడా ముంజురు చేయలేదు. పెన్షన్ల అర్హత వయసును అయిదేళ్లు తగ్గించినా ఆ మేరకు కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదు.కొర్రీలతో పెన్షన్ల జాబితాలో కోత పెట్టారు. ఒక పక్కన పెన్షన్లను పెద్ద ఎత్తున రద్దు చేస్తూ, మరో పక్క పెన్షన్ల పై గొప్పలు చెప్పు కుంటున్నది జగన్ ప్రభుత్వం.సామాజిక పింఛన్లలో పెద్ద ఎత్తున కోత పెట్టి దాదాపు 6 లక్షల మంది పెన్షన్లు తొలగించి వారికి అవ్వా,తాతలకు ఆదరువు దూరం సారు. అనర్హులను గుర్తించి పింఛన్లు తొలగించడంలో తప్పులేదు కానీ పింఛను అందుకోవడానికి అర్హత వున్నవారి పింఛన్లు ఏదో ఒక వంకతో తొలగించడం అంటే ప్రభుత్వానికి పేదల పట్ల ఎంత బాధ్యత వున్నదో అర్థం అవుతుంది. ప్రభుత్వం ప్రతి నెలా ఇస్తున్న కొద్దిపాటి మొత్తంతో వారి జీవనమంతా సాగిపోదు. వారికి కొంత మేర ఊరట మాత్రమే కలిగిస్తుంది. పిల్లల ఆదరణ లేక నిరాదరణకు గురవుతున్న తల్లి తండ్రులకు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ వారికి ఉపశమనం కలిగిస్తుంది. జీవిత చరమాంకంలో వృద్ధులకు ఆర్థిక స్తోమత కల్పించాల్సిన ప్రభుత్వం పింఛన్లు తొలగించడం దారుణం.వృద్ధులకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు మానసిక భరోసా ఇవ్వడం ఎంతో అవసరం. సొంత వాళ్ళ నిర్లక్ష్యం, ఒంటరితనం ఆలనా పాలనా లేని వృద్ధుల పరిస్థితి దుర్భరంగా వుంది. 2019 ఎన్నికల ముందు ప్రతిపక్షనేతగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన బలమైన హామీ అవ్వా తాతలకు ఇచ్చే పింఛను రూ.3000 పెంచుతాను హామీ ఇచ్చిన జగన్ అసలుకే ఎసరు పెట్టే విధంగా చర్యలు చేపడతారని పింఛను దారులు కూడా ఊహించలేదు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, కొందరు కళాకారులు. కరెంటు బిల్లు 300 యూనిట్లు వచ్చిందనో, రేషన్ కార్డులో పేర్లున్న వారిలో ఎవరో ఒకరికి ఆదాయం ఎక్కువగా ఉందనో, అనేక నిబంధనలు విధించి వృద్ధులను లబ్ధిదారుల జాబితా నుండి తొలగించారు. పోనీ ప్రభుత్వం పెట్టిన నిబంధనలు ఖచ్చితంగా అమలు అవుతున్నాయా అంటే అది లేదు. వైసిపికి మద్దతు దారులుగా ఉన్నవారికి, పది ఎకరాలు పొలం వున్నాపెన్షన్లు ఇస్తున్నారు. వైసిపి వారికి మద్దతుగా నిలవని అనాథల పెన్షన్లను దారుణంగా తొలగించడం న్యాయమా? ఒక పక్కన సంక్షేమ ప్రభుత్వంగా గొప్పలు చెప్పుకొంటూ మరోపక్క రాజకీయ, వ్యక్తి గత కక్షలు వృద్ధులు పై తీర్చుకోవడం సమర్థనీయం కాదు.

### జగన్ మాట తప్పడంతో ఒక్కో పెన్షన్ దారుడు రూ.33 వేలు నష్ట పోయ్యారు.

ఈ తెలుగుదేశం అధికారంలో వున్నప్పుడు పెన్షన్ల ద్వారా పేదలకు చేకూర్చిన లబ్ధిపై తప్పుడు లెక్కలతో ప్రచారం చేస్తున్నారు.గత ప్రభుత్వం దిగిపోవడానికి 6 నెలల ముందు వరకు ఇచ్చిన పెన్షన్ల సంఖ్య కేవలం 39 లక్షలు మాత్రమే అని, తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోవడానికి రెండు నెలల ముందు వరకు ఇచ్చిన పెన్షన్ కేవలం రూ.1000 మాత్రమే అని ఎన్నికలకు రెండు నెలల ముందు నుంచి మాత్రమే రూ.2 వేలు ఇచ్చారు అని, ముఖ్యమంత్రి జగన్ మాట్లాడటం దారుణం. 2018 ఏప్రియల్ నుండి అక్టోబర్ వరకు ప్రతినెలా 42,66,729 మందికి పెన్షన్లు పంపిణీ చేసినట్లు 2018 నవంబర్ నుంచి 2019 మార్చి వరకు తెలుగుదేశం ప్రభుత్వం 51,66,732 పెన్షన్లు పంపిణీ చేసిందని అసెంబ్లీ సాక్షిగా జగన్ ప్రభుత్వమే వెల్లడించింది, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పెన్షన్ లబ్ధిదారుల సంఖ్యపై కూడా తాము తప్పుడు లెక్కలు చెప్పామని అసెంబ్లీ సాక్షిగా గ్రామీణాభివృద్ధి శాఖ అంగీకరించింది.2014లో అధికారంలోకి రాగానే చంద్రబాబు రూ.200 ఉన్నపెన్షన్ ఒకేసారి రూ.1000కి పెంచారు. అంటే ఐదు రెట్లు పెంచారు. 2019 జనవరి నుంచి దానిని తెలుగుదేశం ప్రభుత్వం రూ.2వేలు పెంచి రెట్టింపు చేసి లబ్ధిదారుల సంఖ్యను 54 లక్షలకు పెంచారు.కానీ వృద్ధుల,వికలాంగుల పెన్షన్లు ఒకేసారి రూ.3,00కు పెంచుతానని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి అధికారం లోకి వచ్చాక మొదటి సారి రూ.250, రెండవ సారి రూ.250, మూడున్నరేళ్ల తర్వాత మరో రూ.250 పెంచి పెన్షన్ రూ.2,750 చేశారు. ఒకేసారి పెన్షన్ రూ.3000 ఇస్తానని చెప్పలేదని మాట తప్పారు. నేడు రూ.3,000 కు పెంచుతానని జగన్ హామీ ఇచ్చి మాట తప్పడం వల్ల ఇప్పటి వరకు ఒక్కో పెన్షన్ దారుడు రూ.33 వేలు నష్ట పోయినట్లు సమాచారం.

### జగన్ రెడ్డి పెన్షన్ల అమలు పై తప్పుడు ప్రచారం చేసి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం

గత ప్రభుత్వ హయాంలో 54లక్షల మందికి పెన్షన్లు ఇవ్వగా దానిని 39 లక్షల పెన్షన్లు మాత్రమే ఇచ్చారని పచ్చి అబద్ధాలు చెప్పడం జగన్ ప్రభుత్వ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. 2019 మార్చి నాటికి ఎకనామిక్ సర్వే గణాంకాల ప్రకారం పెన్షన్ల సంఖ్య 54,28,247-అని వెల్లడైయింది. 2016-17 లో పెన్షన్ల సంఖ్య 45,39,678 కాగా 2018-19లో 54,28, 247కి పెరిగింది. వైఎస్ రాజశేఖరరెడ్డి రూ.75 నుండి రూ.200 లకు పెంచగా చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రూ.200 నుండి రూ.2000 లకు పెంచిన ఘనత చంద్రబాబుదే. 2018- 19లో తెలుగుదేశం ప్రభుత్వం పెన్షన్లకు ఖర్చు చేసింది రూ.8,234,62 కోట్లు అయితే రూ.4,000 కోట్లు మాత్రమే అని అబద్ధాలు చెబుతూ ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలి. తెలుగుదేశం హయాంలో రాష్ట్ర బడ్జెట్ చూస్తే రూ.1,41 లక్షల కోట్లు మాత్రమే కాగా, వైసీపీ హయాంలో బడ్జెట్ రూ.2,79 లక్షల కోట్లకు పెరిగింది. తెలుగుదేశం హయాంలో రాష్ట్ర అప్పులు ఏడాదికి సగటున రూ.30వేల కోట్లు కాగా వైసిపి హయాంలో ఏడాదికి రూ.1,30 లక్షల కోట్లకు పెరిగాయి. రాష్ట్రంలో వైఎస్ ప్రభుత్వంలో వృద్ధులు, వితంతువులకు రూ.200, దివ్యాంగులకు రూ.500 పెన్షన్‌గా ఇచ్చేవారు. అది కూడా ఉమ్మడి రాష్ట్రంలో 39 లక్షల మందికి పంపిణీ చేసేవారు. 2014లో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం పెన్షన్ల పెంపుపై చేశారు. వృద్ధాప్య, వితంతువుల పెన్షన్లు రూ 200 నుండి రూ.1000కు, దివ్యాంగులకు రూ.500 నుండి రూ.1500కు పెంచారు. అంచెలంచెలుగా పెన్షన్ల సంఖ్యను కూడా పెంచారు. 2019 నుండి వృద్ధులు, వితంతువులు, కల్లుగీత కార్మికులు, చేనేతలు, ఒంటరి మహిళలు, మత్స్యకారులు, ఏఆర్‌టీ పేషంట్లు, రూ.1000 నుంచి రూ.2000 వేలకు పెంచారు. 80 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లకు రూ.1500 నుంచి రూ.3వేలకు పెంచారు. కిడ్నీ పేషెంట్లకు రూ.2500 నుంచి రూ.3వేలకు పెంచారు. డప్పు కళాకారులకు రూ.3 వేలు, చర్మకారులకు రూ.2 వేలు పంపిణీ చేశారు. అంతేగాక వయోపరిమితి విషయంలో కూడా పలు వర్గాలకు మినహాయింపులు ఇచ్చారు. ఈ విధంగా చంద్రబాబు ప్రభుత్వం దిగిపోయే వరకూ 54,28,247మందికి పంపిణీ చేసింది. కానీ వాస్తవాలు ఇలా ఉంటే జగన్ రెడ్డి పెన్షన్ల అమలు పై తప్పుడు ప్రచారం చేసి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తుంది.

### పెన్షన్లపై జగన్ ప్రభుత్వం నయ వంచన దీనిని ప్రజలు గమనించాలి.

సంక్షేమానికే మా ప్రాధాన్యం అంటూ ఏయే పథకాలకు ఎంత ఖర్చు పెడుతున్నదీ కోట్లు ఖర్చు పెట్టి సొంత మీడియాకు ప్రకటనలు ఇస్తున్నారు జగన్ రెడ్డి. కానీ పథకాల అమలు సమచారం అంతా దాచి పెడుతున్నారు. గత ప్రభుత్వంలో అమలు చేసిన సామాజిక పెన్షన్ల వివరాలను అధికారిక వెబ్‌సైట్ల నుంచి తొలగించారు. ప్రభుత్వం అబద్ధాలను ప్రచారం చేసుకునేందుకు వాస్తవాలను దాచిపెట్టేందుకు వెబ్‌సైట్లలో సమాచారాన్ని తొలగించారు. జగన్ అధికారిక సమావేశాల్లోను, వీడియో కాన్ఫరెన్స్‌ల్లోను పెన్షన్లపై స్వయంగా పదే పదే అబద్ధాలు చెబుతున్నారు. పెన్షన్లను ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తున్నప్పుడు సమాచారాన్ని గోప్యంగా ఉంచాల్సిన అవసరమేమిటి? గత ప్రభుత్వంలో పెన్షన్లకు సంబంధించి సెర్ప్ నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా వెబ్‌సైట్ అత్యంత పారదర్శకంగా ఉండేది. ఏ నెలలో ఎన్ని పెన్షన్లు మంజూరు చేశారు? ఎన్ని పెన్షన్లు పంపిణీ చేశారు? తదితర వివరాలతో పాటు ప్రతి అంశాన్ని ఆ వెబ్‌సైట్‌లో పొందుపరిచేవారు. లబ్ధిదారులు ఎంత పెన్షన్ పొందుతున్నారు? ఫలానా వారికి పెన్షన్ ఎందుకు రద్దయింది? వంటి వివరాలను ఆ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకునే అవకాశం ఉండేది. కానీ జగన్ ప్రభుత్వం వచ్చాక కొంతకాలం పాటు వైఎస్సార్ పెన్షన్ కానుకగా పేరు మార్చి వెబ్‌సైట్ నిర్వహించారు. గత ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్లు, ప్రస్తుత ప్రభుత్వం ఇస్తున్నవి పోలుస్తూ పత్రికల్లో కథనాలు రావడంతో సమాచారాన్ని గోప్యంగా ఉంచడానికి వెబ్‌సైట్‌లో పూర్తి సమాచారాన్ని తొలగించారు. అంతేకాకుండా సంబంధిత కార్యాలయాల్లో ప్రభుత్వానికి సంబంధించిన సమాచారం సీఎం సొంత పత్రికకు తప్ప మిగతా వారికి అందకుండా చేశారు. పెన్షన్ల వివరాలు ఇతరులకు తెలిసే అవకాశం లేకుండా చేసి జగన్ పదే పదే పెన్షన్ల పై అబద్ధాలు చెబుతున్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్ల ను తక్కువగా చూపిస్తూ, తమ ప్రభుత్వం ఎక్కువగా ఇచ్చినట్టు అబద్ధాలు చెబుతూ రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారు. పెన్షన్ల పై జగన్ ప్రభుత్వం నయ వంచనకు పాల్పడుతుంది దీనిని ప్రజలు గమనించాలి.

## జగన్ మాట తప్పడం సరికాదు

### కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్



నెల్లూరు: రామ్‌గోపాల్‌వర్మకు పవన్‌కల్యాణ్ అంటే ఎంత ఇష్టమో జగన్ అంటే నాకు అంతే ఇష్టమని సినీ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ పేర్కొన్నారు. నెల్లూరులో అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన నిరసనకు సంఘీభావంగా గురువారం శిబిరంలో పాల్గొన్నారు. పోరాటంలో అసువులు బాసిన సంగం మండలంలోని తరుణవాయి గ్రామానికి చెందిన రమణమ్మకు రూ.70 వేలు ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారంలోకి రాగానే జీతాలు పెంచుతానన్న జగన్ మాట తప్పడం తగదన్నారు. ప్రసవం తర్వాత నా భార్య ఇద్దరు బిడ్డలతో ఎంత ఇబ్బంది పడిందో నాకు తెలుసు... అటువంటిది ఎంతోమంది బిడ్డలను ఓర్పుతో ఆదరిస్తున్న అంగన్‌వాడీ తల్లుల న్యాయమైన కోరికలు తీర్చాలన్నారు. జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ నా తల్లికి ముగ్గురు, నా భార్యకు ఇద్దరు బిడ్డలు కానీ అంగన్‌వాడీ తల్లులకు ఎంత మంది బిడ్డలు అంటే చెప్పలేమన్నారు. అలాంటి తల్లుల పట్ల నిర్దయగా వ్యవహరించడమేమిటని ప్రశ్నించారు. సచివాలయం సిబ్బందితో అంగన్‌వాడీ కేంద్రాలు తీయిస్తున్న జగన్ మున్సిపల్ కార్మికుల సమ్మె చేస్తున్నారుగా కాలువలు కూడా తీయిస్తారా అని నిలదీశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వేపల్లిలో కాకాణికి త్వరలోనే శుభం కార్డు

**ఓడిపోయి ఇంట్లో కూర్చున్నా వదిలిపెట్టను - దోపిడీ చేసిన ప్రతి రూపాయి కక్కిస్తా**

**వరదాపురంలో దోచుకున్నది చాలక ఇప్పుడు మరుపూరులో దుకాణం మొదలుపెట్టాడు - మాజీ మంత్రి సోమిరెడ్డి**



నెల్లూరు, చైతన్యరథం: తోటపల్లి గూడూరు మండలం పేదూరు లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. టీడీపీ-జనసేన ఆధ్వర్యంలో కార్యకర్తలు నరుకూరు సెంటర్ నుండి పేదూరు వరకు బైక్ ర్యాలీ ద్వారా సోమిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "పేదూర్‌లో కనపడుతున్న అభివృద్ధి అంతా నేను చేసిందే. కాకాణి చేసిందేమైనా ఉందంటే వైసీపీ అధికారంలోకి రాగానే చెరువులను ధ్వంసం చేయడం. మట్టి, గ్రావెల్‌ను అమ్ముకోవడం, ఇప్పుడు తెల్లరాయి తవ్వుకోవడం. పొదలకూరు మండలం వరదాపురంలో 2 మైన్లలో దోచుకున్న వందల కోట్లు చాలక మరుపూరులోని క్వారీపై పడ్డాడు. సైదాపురంకి నేను పోయి అక్రమ మైనింగ్ ఆపలేదని నోటికొచ్చినట్టు కూస్తున్నాడు. మంత్రిగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఏం చేస్తున్నాడు. ఆయనకు సిగ్గుంటే పొదలకూరు మండలంలో జరుగుతున్నది అక్రమ మైనింగ్ కాదని స్టేట్మెంట్ ఇవ్వమనండి. నేను సైదాపురంలో 14 మంది బ్రోకర్లను పెడితే మంత్రిగా నువ్వేం చేస్తున్నావ్. గాడిదలు కాస్తున్నావా. అక్రమ మైనింగ్‌తో ఓ వైపు వందల కోట్లు దోచుకుంటూ మరోవైపు గిరిజనుల వద్ద ఇంటి నిర్మాణం పేరుతో రూ.60 వేలు చొప్పున వసూళ్లకు తెరలేపాడు. ఒక్క పొదలకూరు మండలంలోనే నెలకు రూ.300 కోట్లు దోచుకుంటున్నాడు. ఇక చిల్లకూరు మండలంలో సిలికాకు, సైదాపురంలో క్వార్ట్జ్ దోపిడీకి లెక్కేలేదు. బినామీల పేరుతో కాకాణి చేసిన భారీ భూకుంభకోణాన్ని వెలుగులోకి తెచ్చి, ఆ దోపిడీ బండారాన్ని కూడా బయటపెడుతా. సర్వేపల్లిలో 5300 ఎకరాలు పేదలకు పంపిణీ చేస్తున్నానని ప్రకటించాడు. 3200 ఎకరాలకు లెక్కలు చూపాడు. మిగిలిన 2 వేల ఎకరాలు ఏమైపోయాయి. కాకాణికి నిజాయతీ ఉంటే ఆ రెండు వేల ఎకరాలను ఎవరికి పంపిణీ చేశారో వివరాలు బయటపెట్టాలి. త్వరలోనే నీకు శుభం కార్డు వేస్తున్నారు, ఓడిపోయి ఇంట్లో కూర్చున్న తర్వాత కూడా నువ్వు చేసిన దోపిడీని ఉపేక్షించే ప్రసక్తే లేదు.వాటాలు వేసుకుని అక్రమ మైనింగ్‌తో ప్రజల సొత్తు వందలకోట్లు దోచేస్తున్న నీతో పాటు నీకు సహకరిస్తున్న అధికారులందరినీ కోర్టు మెట్లు ఎక్కిస్తా" అని సోమిరెడ్డి ధ్వజమెత్తారు.

# లాఠీ - లూటీ!

నేరస్వభావం ఉన్న ముఖ్యమంత్రి ఏలుబడిలో నేరాలు-ఘోరాలు తగ్గాయని డీజీపీ చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది. నేరం, రాజకీయం సహజీవనం చేస్తున్న సమాజంలో జీవిస్తున్నామని పోలీసు బాసుకి తెలియదా? బాధితులకు రక్షణగా ఉండాల్సిన పోలీసులు.. నేరస్థులకు రక్షణగా ఉంటున్నారని వివేకానందరెడ్డి హత్య కేసు విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలు గుర్తుకువస్తున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వ ప్రేరేపిత అరాచకాలు, ప్రభుత్వ ప్రాయోజిత నేరాలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. జగన్ రెడ్డి నిర్మించిన నేరసామ్రాజ్యం శాఖోపశాఖలుగా విస్తరించి మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. ప్రభుత్వమే స్వయంగా పోలీసులతో శిక్షణ ఇప్పించి హంతకులను, దొంగలను, దోపిడీదారులను ఓవైపు తయారుచేస్తోంది. అలా శిక్షణ పొందిన వారిని ప్రజలపైకి, ప్రతిపక్షాలపైకి ఉసిగొల్పుతున్నారు. నేరాలు తగ్గాయంటూ పోలీసు ఉన్నతాధికారులు నిస్సిగ్గుగా అబద్ధాలను వండివారిస్తున్నారు. రాష్ట్రంలో హత్యలు, హత్యాయత్నాలు, మహిళలపై నేరాలు పెరిగాయి. ఇందుకు నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో ఎన్సీఆర్బీ విడుదల చేసిన గణాంకాలే నిదర్శనం.

దేశవ్యాప్తంగా అత్యధిక నేరాలు నమోదవుతున్న రాష్ట్రాల జాబితాలో ఏపీ 8వ స్థానంలో ఉంది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లెక్కల ప్రకారం 2022 నివేదికలో దళితులపై నేరాల్లో దక్షిణాదిన ఏపీ ప్రథమ స్థానంలో నిలిచింది. దళితులపై వారానికి 4 హత్యలు, 6 హత్యాయత్నాలు, 3 అత్యాచారాలు చోటుచేసుకుంటున్నాయి. సగటున రోజుకు 6 అఘాయిత్యాలు, బెదిరింపులు చోటుచేసుకుంటున్నాయి. 2021తో పోలిస్తే 2022లో దళితులు, గిరిజనులపై నేరాలు భారీగా పెరిగాయి. గిరిజనులపై నేరాల్లో దేశంలోనే ఏపీ 8వ స్థానంలో ఉంది. 2021లో దళితులపై నేరాలు 2,014 నమోదు కాగా, 2022లో 2,135 నమోదయ్యాయి. మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే ఘటనలు, మహిళలపై నేరాల్లో 2022లో ఏపీ దేశంలోనే మొదటిస్థానంలో ఉంది. మహిళల అక్రమ రవాణాలో 3వ స్థానంలో ఉంది.

రాష్ట్రంలో ఉన్నది ప్రజాస్వామ్యం కాదు.. పోలీసు స్వామ్యం. ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం, లాఠీ రాజ్యం.. లూటీ రాజ్యం అంటూ ప్రతిపక్షాలు నినాదాలు చేస్తుండేవారు. ఇప్పుడు అవి నినాదాలు కాదు.. వైసీపీ విధానాలుగా మారాయి. కక్షసాధింపులు, పగ, ప్రతీకారాలే లక్ష్యంగా జగన్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారు. ఫాసిస్టులు, నాజీలను, రజాకార్లను తలపిస్తున్నారు. నాటి ఎమర్జెన్సీ పాలనలో కూడా ఇంతటి రాజ్యహింసను చూసి ఉండరు. నియంతలు పాలిస్తున్న దేశాల్లో కూడా ఇలాంటి పరిస్థితులు లేవు. ఇలాంటి విపత్కర పరిస్థితులు ప్రజాస్వామ్యానికి ముప్పు. ప్రభుత్వాన్ని ప్రశ్నించినా, విమర్శించినా అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు. వివిధ రూపాల్లో హింసాత్మక, అప్రజాస్వామిక పద్ధతులను అవలంబిస్తూ ప్రజలను భయభ్రాంతు లకు గురిచేస్తున్నారు. ఫ్యాక్షన్ వాతావరణంలో పుట్టిపెరిగిన జగన్ రెడ్డికి ప్రజాస్వామ్యం, రాజ్యాంగం పట్ల విశ్వాసం లేదు. వైసీపీ నాయకులు తెలుగుదేశం శ్రేణులపై దాడు లు చేసినా పోలీసులు ఏమా త్రం స్పందించడం లేదు.


మన్నవ సుబ్బారావు

కొందరు పోలీసు అధికారు లు అక్రమ కేసులు బనాయిస్తూ వేధింపులకు గురిచేస్తు న్నారు. సుప్రీంకోర్టు తప్పుబట్టిన సెక్షన్ 124ఏ కింద దేశద్రోహం కేసులు దేశంలోనే అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌లో నమోదయ్యాయి. 2021లో దేశవ్యాప్తంగా 79 నమోదు కాగా.. ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే 29 నమోదయ్యాయి. జగన్ రెడ్డి మెప్పుకోసం చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే ఉల్లంఘిస్తున్నారు. నేరాలను నియంత్రించాల్సిన వారే నేరాలకు పాల్పడిన ఘటనల్లో దేశంలో ఏపీ 5వ స్థానంలో ఉంది. కస్టడీలో మరణాలు అత్యధికంగా జరుగుతున్న రాష్ట్రాల్లో 3వ స్థానంలో ఉన్నాం. ఇవన్నీ కూడా ప్రభుత్వ హత్యలుగానే భావించాలి. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో 2022 నివేదికలోనూ పోలీసులే నేరాలకు పాల్పడుతున్న ఘటనలు అత్యధికంగా చోటుచేసుకున్న రాష్ట్రాల జాబితాలో ఏపీ దక్షిణాదిన అగ్రస్థానంలో, దేశంలో 3వ స్థానంలో ఉంది. రాష్ట్రంలో ఐపీసీ కింద 1,79,611 నేరాలు, స్థానిక చట్టాల కింద 42,588 నేరాలు నమోదయ్యాయి. 2022లో ఐపీసీ కేసులు 2,22,199కి పెరిగాయి. అమెరికా డిపార్ట్ మెంట్ ఆఫ్ స్టేట్ 2021-22 మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన నివేదికలో ఆంధ్రప్రదేశ్ గురించి ప్రస్తావించడం ఇక్కడి అరాచకాలకు అద్దం పడుతున్నాయి.

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతిపక్ష నేతలే లక్ష్యంగా అక్రమ కేసులు నమోదు చేస్తున్నారు. నాలుగున్నరేళ్లలో 75 మంది టీడీపీ కార్యకర్తలను అత్యంత కిరాతకంగా హత్య చేశారు. వేలాది మంది నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టారు. 105 మందికి పైగా టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై సీఐడీ పోలీసులు 155 అక్రమ కేసులు నమోదు చేసి, కస్టోడియల్ టార్చర్‌కు పాల్పడ్డారు. అమరావతి రాజధానికి ఉదారంగా భూములు ఇచ్చిన రైతులపై 2,600కు పైగా కేసులు నమోదు చేశారు. వైకాపా విధానాలను ప్రశ్నించిన సొంత ఎంపీ రఘురామకృష్ణం రాజును అక్రమంగా అరెస్ట్ చేసి చిత్రహింసలకు గురిచేశా రు. 10 నెలల క్రితం జరిగిన స్వల్ప వివాదాన్ని బూచిగా చూపి పులివెందుల టీడీపీ ఇంఛార్జ్ బీటెక్ రవిని అరెస్ట్ చేసి, హింసించి, మట్టుబెట్టే ప్రయత్నం చేశారు. మాస్క్ అడిగిన వారిని, మద్యం, ఇసుక అక్రమాలను ప్రశ్నించిన వారిని కిరాతకంగా చంపేశారు. సాక్షాత్తూ శాసనమండలి సభ్యుడే తన డ్రైవర్‌ను అంతమొందించి ఏకంగా డోర్ డెలివరీ చేశారు.

ఎలాంటి ఆధారాలు లేకపోయినా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో అవినీతి జరిగిందంటూ ప్రధాన ప్రతిపక్ష నేత చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి 53 రోజుల పాటు జైలులో నిర్బంధించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే జగన్ రెడ్డి దృష్టిలో నేరమా? నెలకు రూ.149కే ఇంటింటికి ఇంటర్ నెట్, ఫోన్, టీవీ సౌకర్యం కల్పించాలని ఫైబర్ నెట్ తీసుకురావడం జరిగింది. ఇందులో అవినీతి జరిగిందంటూ అక్రమ కేసు నమోదు చేశారు. టీడీపీ పాలనలో ఇసుక పంపిణీలో ఎలాంటి అక్రమాలు జరగలేదని ఎస్టీటీకి నివేదిక ఇచ్చినప్పటికీ సీఐడీ అక్రమంగా కేసు నమోదు చేసింది. అమరావతిలో అసైన్డ్ భూములు, వేయని ఇన్నర్ రింగ్ రోడ్డులో అవినీతి జరిగిందంటూ కేసులు నమోదు చేశారు. మద్యం విషయంలో ప్రివిలైజ్ ఫీజు రద్దుకు సంబంధించిన ఫైలు అసలు చంద్రబాబు వద్దకు రాకపోయినా స్కామ్ అంటూ ఆయనను ఏ3గా అక్రమ కేసు నమోదు చేశారు. తంబళ్లపల్లి నియోజకవర్గం అంగళ్లలో చంద్రబాబు రోడ్డు షోపై వైసీపీ నేతలే రాళ్లతో దాడిచేసి తిరిగి చంద్రబాబుపైనే ఏ1అంటూ అక్రమంగా కేసు పెట్టారు. టీడీపీకి చెందిన మరో 179 మందిపైనా కేసులు నమోదు చేశారు. ఇలా ఆరు నెలల వ్యవధిలో చంద్రబాబు ఆరు అక్రమ కేసులు నమోదు చేశారు.

యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పై 22 తప్పుడు కేసులు పెట్టారు. ఈఎస్ఐలో స్కామ్ లో మాజీ మంత్రి అచ్చెన్నాయుడిని అక్రమంగా అరెస్టు చేసి 78 రోజులు రిమాండ్ విధించారు. అమరావతి అక్రమాలు, పేపర్ లీకేజీ అంటూ మాజీ మంత్రి నారాయణపై అక్రమ కేసులు పెట్టారు. హత్య కేసుతో సంబంధం లేకుపోయినా మాజీ మంత్రి కొల్లు రవీంద్రపై హత్యా నేరం మోపి 52 రోజులు జైల్లో పెట్టారు. అయ్యన్నపాత్రుడుపై అట్రాసిటీ, అత్యాచారం కేసులు పెట్టారు. ఇలా నాలుగున్నరేళ్లలో వేలాది మంది తెలుగుదేశం కార్యకర్తలు, నేతలపై తప్పుడు కేసులు పెట్టి, అరెస్టు చేసి కస్టోడియల్ టార్చర్‌కు పాల్పడ్డారు. కేసులు పెట్టడం వెనుక కుట్ర కోణం కూడా ఉంది. రాబోయే ఎన్నికల్లో కేసుల సాకుతో ఎన్నికల ప్రచారానికి, ఏజెంట్లుగా దూరం చేసే దురుద్దేశం.

అనేక సార్లు న్యాయస్థానాలు మందలించినప్పటికీ ప్రభుత్వ పనితీరులో ఏమాత్రం మార్పు రాలేదు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలపై నిరసన తెలియజేయడం ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల బాధ్యత. కానీ ఈ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం పట్ల నమ్మకం లేకపోవడంతో నోరు తెరిచినా, కాలుకదిపినా కేసులు, అరెస్ట్‌లు, నిర్బంధాలు సర్వసాధారణమై పోయాయి. భావ ప్రకటనా స్వేచ్ఛకు సంకెళ్లు వేసి పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారు. ప్రతిపక్షాలకు మాత్రమే సెక్షన్ 30, సెక్షన్ 144 వర్తిస్తాయి. వైసీపీకి మాత్రం అవి వర్తించవు. ప్రజాస్వామ్యానికి మూలసూత్రం చట్టం ముందు అందరూ సమానమే. కానీ అది అమలుకావడం లేదు. దీనివల్ల ప్రజాస్వామ్యం పట్ల ప్రజల్లో విశ్వాసం పోతోంది. కేసులు, అరెస్ట్ లు, నిర్బంధాలు ప్రజా ఉద్యమాలను అణచివేయలేవు. ప్రజల్లో తిరుగుబాటు వస్తే శాంతిభద్రతలకు మరింత విఘాతం కలుగుతుంది. జగన్ రెడ్డి అది గుర్తెరిగి కనీసం ఈ మూణ్నాళ్లైనా చట్టాన్ని గౌరవిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.

## హామీల అమలులో 'సీఎం జగన్' ఫెయిల్

**- 730 హామీలలో 109 మాత్రమే అమలు**

**- తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి**

పర్చూరు చైతన్యరథం: ప్రతిపక్ష నేతగా సీఎం జగన్ నవరత్నాలు+ మ్యానిఫెస్టో + పాదయాత్ర హామీల అమలులో 85 శాతం ఫెయిల్ అయ్యారని, ఇచ్చిన 730 హామీల్లో అమలు చేసింది 109 మాత్రమేనని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విమర్శించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో' నవరత్నాలు+ మ్యానిఫెస్టో+ జగన్ రెడ్డి పాదయాత్ర హామీల అమలులో ఫెయిల్.. నవరత్నాలు, నవ మోసాలయ్యాయి' పేరుతో రూపొందించిన 152 పేజీల పుస్తకాన్ని విడుదల చేసి,ఆయా మండలాల నేతలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక కేవలం 15 శాతం హామీలనే నెరవేర్చా.. 85 శాతం హామీలను విస్మరించడం వంచన కాదా అని ప్రశ్నించారు. వైకాపా మ్యానిఫెస్టోను బైబిల్ తో పోల్చిన జగన్ దాన్నెందుకు అమలు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మాటమీద నిలబడకపోతే పదవికి రాజీనామా చేయాలని గతంలో ప్రగల్భాలు పలికిన జగన్... ఇచ్చిన హామీల్ని అమలు చేయనందుకు లెంపలేసుకొని సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

మద్య పాన నిషేధం, అయిదేళ్లలో 25 లక్షల ఇళ్ల నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి అమ్మఒడి, ఆరోగ్యశ్రీ సహా వివిధ వర్గాలు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గాలవారీగా వై.ఎస్. జగన్ ఇచ్చిన హామీలు.. వాటి అమలు తీరును పుస్తకంలో సమగ్రంగా పొందుపరిచామన్నారు. 99.5 శాతం హామీల్ని అమలు చేసినట్లు జగన్, ఆయన సాక్షి మీడియా, వైకాపా నాయకులు పచ్చి అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. టీడీపీ ప్రభుత్వం అయిదేళ్లలో రూ.7 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెడితే.. అందులో రూ.3 లక్షల కోట్లు సంక్షేమానికే ఖర్చు చేసిందన్నారు. జగన్ మాత్రం రూ. పది లక్షల కోట్లు అప్పులు చేశారని, రూ.2 లక్షల కోట్లు పేదల రక్తం పిండి వసూలు చేశారన్నారు. రూ.12 లక్షల కోట్లు బటన్ నొక్కానని చెబుతున్నా.. లబ్ధిదారులకు అందింది రూ.24 లక్షల కోట్లే. మిగిలిన సొమ్ము ఎటు పోయిందో సీఎం ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమం కోసం అమలు చేసిన 120 పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసిందని మండిపడ్డారు. నాలుగేళ్ల 8 నెలల పాలనలో ఒక్క సాగునీటి ప్రాజెక్టునూ పూర్తి చేయలేదని, టీడీపీ హయాంలో 72% పూర్తయిన పోలవరం పనులు.. ఈ ప్రభుత్వ హయంలో అడుగుముందుకు కదల్లేదన్నారు.తన దోపిడీని ఎదుటి వారికి అంటకట్టి చెప్పిన అబద్ధమే పందసార్లు చెప్పడం జగన్ రెడ్డి నైజం అన్నారు.



## అస్సాంలో కీలక పరిణామం.. ఉల్ఫాతో శాంతి ఒప్పందం



ఢిల్లీ: అస్సాంలో శాంతి వాతావరణం నెలకొల్పేందుకు జరుగుతోన్న ప్రయత్నాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. అస్సాంకు చెందిన సాయుధ వేర్పాటువాద సంస్థ 'యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అస్సాం' (ఉల్ఫా)తో దీర్ఘకాలంగా జరిపిన చర్చలు ఫలించాయి. ఈ క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య త్రైపాక్షిక శాంతి ఒప్పందంపై శుక్రవారం సంతకాలు జరిగాయి. కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మతో పాటు యూఎల్ఎఫ్ఏ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ ఒప్పందం అస్సాంలో దశాబ్దాల తిరుగుబాటు చర్యలకు తెరదించుతుందని భావిస్తున్నారు. 'ప్రత్యేక అస్సాం' డిమాండుతో 1979లో 'యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ అఫ్ అస్సాం ఏర్పాటైంది. తిరుగుబాటు పేరుతో ఆయుధాలను చేతపట్టిన ఆందోళనకారులు అనేక విధ్వంస చర్యలకు పాల్పడటం మొదలుపెట్టారు. 1990లో దీన్ని కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. ఈ క్రమంలో శాంతి చర్చలకు సుదీర్ఘ ప్రయత్నాలు జరిగాయి. అరబింద రాజ్‌ఖోవా సారథ్యంలోని ఉల్ఫా బృందం ఈ చర్చలకు 2011లో తొలిసారి ముందుకు వచ్చింది. అయితే, పరేశ్ బరువా నేతృత్వంలోని ఉల్ఫా (స్వతంత్ర) వర్గం మాత్రం తాజా ఒప్పందాన్ని వ్యతిరేకిస్తోంది. ప్రస్తుతం పరేశ్ ..చైనా-మయన్మార్ సరిహద్దులో తలదాచుకున్నట్లు సమాచారం.

# మేనిఫెస్టోలోని అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ**

సత్తెనపల్లి (చైతన్యరథం): పట్టణంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ 2కి సంబంధించిన యూనిట్ ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జిల సమావేశంలో పాల్గొని ("బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ") కార్యక్రమం, "మేనిఫెస్టో"లోని అంశాలను ప్రజలకు తెలియజేయాలని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేసిన మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ.. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ పరిశీలకులు తాత జయప్రకాష్ నారాయణ, వసంత సత్యనారాయణ, సత్తెనపల్లి పట్టణ అధ్యక్షులు కటకం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# ఆయుష్మాన్ భారత్ హెల్త్ మిషన్‌లో క్రిటికల్ కేర్ బ్లాక్ శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి : కేశినేని

విజయవాడ (చైతన్యరథం): విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రి నందు ఆయుష్మాన్ భారత్ హెల్త్ మిషన్ లో భాగంగా క్రిటికల్ కేర్ బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్ర మంత్రి మన్ సుఖ్ మాండవియాతో కలిసి కేశినేని శ్రీనివాస్ (నాని)పాల్గొన్నారు. ఎంపీ కేశినేని నాని మీడియాతో మాట్లాడుతూ... వైద్య రంగంలో మౌళిక సదుపాయాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. విజయవాడ నగరంలో అన్ని సదుపాయాలతో కూడిన తల్లి-పిల్లల ఆసుపత్రి ఉండాలని చంద్రబాబు 50 కోట్లు మంజూరు చేయగా మేము 2018లో శంకుస్థాపన చేయడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం మారిన తర్వాత మొదటి అంతస్తు పూర్తి అయిన నిర్మాణాన్ని ఆపేశారు. వేలాది గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ఉపయోగపడే ఈ హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేయాలని నేను రాష్ట్ర ప్రభుత్వానికి, కలెక్టర్‌కి లేఖ రాసినా స్పందించలేదు. ప్రతిష్టాత్మకరమైన ఎయిమ్స్ లాంటి ఆసుపత్రిని రాష్ట్రానికి తీసుకుని వస్తే, పక్కనే ఉన్న కృష్ణానది నుండి త్రాగునీటి వసతి కల్పించడంలో ఈ ప్రభుత్వం విఫలమైంది. నా లేఖకు స్పందించి క్రిటికల్ కేర్ సెంటర్ నిర్మాణం కోసం 18కోట్లు, వైద్య పరికరాలకు 17కోట్లు నిధులు మంజూరు చేసి శంకుస్థాపనకు స్వయంగా విచ్చేసిన కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్ సుఖ్‌కి, ప్రధాని నరేంద్ర మోదీ గారికి ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను. కోవిడ్ లాంటి విపత్తు తరువాత వైద్య రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం మెరుగు పరచలేదు. నా ప్రాంతం కోసం నేను కేంద్రం నుండి నిధులు తీసుకుని వచ్చాను. రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఘన విజయం సాధిస్తుంది తర్వాత చంద్రబాబు నాయకత్వములో నగరానికి మరెన్నో ప్రాజెక్టులు తీసుకుని వచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు.



ఈ కార్యక్రమంలో వీఎంసీ కార్పొరేటర్ చెన్నగిరి రామ్మోహన్,మాజీ డిప్యూటీ మేయర్ గోగుల రమణ, మాజీ కార్పొరేటర్లు ముప్పా వెంకటేశ్వరరావు, గండూరి మహేష్, పిన్నంరాజు త్రిమూర్తి రాజు,ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు డి.జె.పి.యన్ రాజు, రాష్ట్ర తూర్పు కాపు సాధికార సమితి సభ్యులు మహంతి వాసు, బిటిడిపి జిల్లా అధ్యక్షుడు అద్దేపల్లి శివ, డివిజన్ పార్టీ అధ్యక్షులు చలమశెట్టి శ్రీనివాస్, సీనియర్ నాయకురాలు దేవమణి, తూర్పు కాపు నాయకులు యడ్ల శ్రీనివాస్, టీడీపీ నాయకులు మద్దినేని సుబ్రహ్మణ్యం, వెలుగు వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, టి.యన్.టి.యు.సి నాయకులు భీమన ఆంజనేయులు, శివయ్య, బిరన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేవుడు పేరుతో ద్వారంపూడి దోపిడి

**- ఎన్టీఆర్ విగ్రహం తొలగింపుపై టీడీపీ నిరసన**

**- మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు**

కాకినాడ సిటీ (చైతన్యరథం): కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి దోపిడికి హద్దు అదుపు లేకుండా పోయిందని, దేవుడు పేరుతో కూడా ద్వారంపూడి దోపిడీ చేస్తున్నాడని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు విమర్శించారు. సినిమా రోడ్డు సంత చెరువు సెంటర్ కనకదుర్గమ్మ ఆలయం నందు ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం తొలగింపు పై తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కాకినాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ ఆమోదంతో స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని, నేడు దేవుడు పేరుతో ద్వారంపూడి చేస్తున్న దోపిడికి అడ్డు ఉన్నదని అర్ధరాత్రి వేళ ద్వారంపూడి తన అనుచరులు చేత విగ్రహాన్ని ధ్వంసం చేయుటకు పూనుకున్నాడని, అర్ధరాత్రి వేళ తెలుగుదేశం పార్టీ శ్రేణులు చేరుకుని ద్వారంపూడి అనుచరులను ప్రశ్నించగా దేవాలయానికి అడ్డుగా ఉన్నదని అందువల్ల ప్రక్కకు జరపడం జరుగుతుందని తెలపగా అర్ధరాత్రి వేళ చేయవలసిన అవసరం ఏముందని ప్రశ్నించగా పారిపోవడం జరిగిందని, దేవాలయానికి ఎటువంటి అడ్డుగా లేకపోయినా విగ్రహాన్ని తొలగిస్తున్నారని, దేవాలయం నిర్మాణం పేరుతో దేవాలయానికి ఈశాన్యం వైపున కాకినాడ నగరపాలక సంస్థ అనుమతి లేకుండా అనధికారికంగా 5 షాపులు నిర్మించి ఒక్కొక్క షాపుకు 25 లక్షల చొప్పున కోటి రూపాయల సొమ్మును దోచుకోవడం జరిగిందని, అన్న ఎన్టీఆర్ విగ్రహం ఉన్న ప్రదేశంలో



కూడా షాపులు నిర్మించి దోచుకోవడానికి కుట్రలు పన్ని నేడు అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని తొలగిస్తున్నాడని, కౌన్సిల్ ఆమోదంతో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని అర్ధరాత్రి వేళ దౌర్జన్యంగా తొలగించే అధికారం ద్వారంపూడికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. విగ్రహాన్ని తొలగిస్తుంటే నగరపాలక సంస్థ, ఎండోమెంట్స్ అధికారులు, పోలీసులు ప్రేక్షకు పాత్ర వహిస్తూ ఎమ్మెల్యేకు వత్తాసు పలుకుతున్నారని, కాకినాడ నగరంలో ట్రాఫిక్ కు అంతరాయంగా అనేక విగ్రహాలు ఉన్నాయని, వాటిపై చర్యలు చేపట్టకుండా, ట్రాఫిక్కుకు ఎటువంటి అంతరాయం లేని ఎన్టీఆర్ విగ్రహాన్ని ద్వారంపూడి దోపిడి కోసం అర్ధరాత్రి వేళ తొలగించడానికి ప్రయత్నాలు చేపట్టాడని, అధికారులు ప్రమేయము లేకుండా అర్ధరాత్రి వేళ అనధికారికంగా ఎన్టీఆర్ విగ్రహాన్ని తొలగిస్తున్న ద్వారంపూడి మరియు అతని అనుచరులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, వనమాడి ఉమాశంకర్, గదుల సాయిబాబా, బంగారు సత్యనారాయణ, పొంగా బుజ్జి, ఏవిడీ మెంటారావు, బుంగా నాగరాజు పాల్గొన్నారు.

# తిరువూరులో జనవరి 7న జరగబోయే భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు పరిశీలన



**- కమిటీ పెద్దలతో చర్చించిన నియోజకవర్గ ఇంచార్జి దేవదత్**

తిరువూరు (చైతన్యరథం): జనవరి 7 - ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో జరగబోయే చంద్రబాబు నాయుడు బహిరంగ సభ - సన్నాహక సమావేశంనకు ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని తిరువూరు నియోజకవర్గం ఇంచార్జి శావల దేవదత్ అన్నారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమన్వయ కమిటీ సభ్యులు, మండల అధ్యక్ష కార్యదర్శులు, క్లస్టర్ అధ్యక్షులు, అలాగే నియోజకవర్గ ముఖ్య నాయకులతో చంద్రబాబు నాయుడు బహిరంగసభ సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్యులందరూ, మన తిరువూరు నియోజకవర్గంలో జరగబోయే బహిరంగ సభను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని విజయవంతం చేయాలని, అలానే బహిరంగ సభతో తిరువూరులో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమని ఒక సందేశాన్ని పంపించాలని ఆయన కోరారు.జనవరి 7న జరగబోయే బహిరంగ సభను విజయవంతం చేయటానికి గాను నియోజకవర్గ పెద్దలతో కలిపి ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి శావల దేవదత్ మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు, మన తిరువూరు నియోజకవర్గంలో, ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా బహిరంగ సభ చేపట్టడాన్ని మనకు దక్కిన గౌరవంగా భావిస్తూ, మనందరం కూడా మరింత బాధ్యతగా, ప్రతి ఒక్కరు నా సొంత పని అని భావించి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈరోజు నుంచి బహిరంగసభ జరిగే వరకు, మనందరం కూడా కమిటీలుగా ఏర్పడి, బాధ్యతలను షేర్ చేసుకుని, ముందుగా సమాచారం క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని కోరారు. సమాచారం క్షేత్రస్థాయిలో తెలియ జేయటానికి, మండల స్థాయిలో సమావేశాలు, అలానే గ్రామ సభలు నిర్వహించి సమాచారం అందజేయాలని కోరారు. అనంతరం కమిటీ సభ్యులు సభా వేదిక ప్రాంగణాన్ని సందర్శించి పరిశీలించటం జరిగినది. సభా ప్రాంగణ సందర్శన తర్వాత, తెలుగు యువత కార్యవర్గంతో సమావేశమై, జనవరి 7న జరగబోయే బహిరంగ బహిరంగ సభకు తెలుగు యువత ఒక సైన్యంలా, 500 కు పైగా వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని, సభ నిర్వహణ, సభకు వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులకు, అతిథులకు, మరి ముఖ్యంగా మన కార్యకర్తలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని దేవదత్ తెలుగు యువతను కోరారు.

# క్రైస్తవ సోదరీమణులకు యార్లగడ్డ కానుక పంపిణీ

**- యార్లగడ్డ కానుకతో క్రైస్తవ సోదరీమణుల కళ్ళలో ఆనందం**

**- తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయి కల్యాణి**

హనుమాన్ జంక్షన్ (చైతన్యరథం): చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతి క్రిస్మస్ పండుగ రోజు నాటికి 6 రకాల సరుకులను క్రైస్తవుల కుటుంబాలకు ఉచితంగా పంపిణీ చేసేవారు. కానీ జగన్ రెడ్డి అధికారం చేపట్టిన దగ్గరనుంచి "చంద్రన్న క్రిస్మస్ కానుక"ను రద్దు చేసి క్రైస్తవుల ఇళ్లలో సంతోషం లేకుండా చేశారని తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి ఆగ్రహం వ్యక్తంచేశారు. శుక్రవారం నాడు కృష్ణా జిల్లా బాపులపాడు మండలం, హనుమాన్ జంక్షన్లో గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో క్రిస్మస్, నూతన సంవత్సరం పండుగల సందర్భంగా క్రైస్తవ సోదరీమణులకు యార్లగడ్డ కానుక పేరిట చీరలు పంపిణీ చేసి, శుభాకాంక్షలు తెలిపిన కార్యక్రమాన్ని బాపులపాడు మండల టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి కల్యాణి మాట్లాడుతూ, యార్లగడ్డ కానుకతో క్రైస్తవ సోదరీమణుల కళ్ళలో ఆనందం వ్యక్తం చేశారని ఆమె తెలిపారు. చంద్రబాబును ఏ విధంగా ఇబ్బందులు పెట్టాలని జగన్ ఆలోచన చేస్తారు కానీ



ప్రజలకు మంచి చేద్దామని ఆలోచన మాత్రం చేయడం లేదన్నారు. పేద క్రైస్తవులు క్రిస్మస్ పండుగను జరుపుకోవడానికి తెలుగుదేశం ప్రభుత్వం క్రిస్మస్ కానుకను ఇచ్చింది. అదే విధంగా జెరుసలేం వెళ్లే క్రిస్టియన్ సోదరులకు 50 వేల రూపాయలు ఇచ్చి క్రిస్టియన్ ల సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు కృషి చేశారు. కానీ క్రిస్టియన్ ద్రోహి జగన్ రెడ్డి అవన్నీ రద్దు చేసి క్రిస్టియన్ ల పొట్ట కొట్టారని సాయి కల్యాణి పేర్కొన్నారు.

# పంచాయితీ నిధులు దోచుకున్న జగన్ రెడ్డి

- 36 వేల కోట్ల ఉపాధి నిధులు స్వాహా.
- 8600 కోట్లు ఆర్థిక సంఘం నిధులు లాగేసిన ప్రభుత్వం
- పంచాయతీ అభివృద్ధికి తూట్లు
- 3.70 కోట్ల ప్రజలను నాశనం చేసిన జగన్ రెడ్డి
- పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ.ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాలను అభివృద్ధి చేయాల్సిన సీఎం వేలకోట్ల పంచాయతీ నిధులను దోచుకొని అభివృద్ధికి తూట్లు పొడిచారని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అవ్వారు ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా సర్పంచుల సంఘం-పంచాయతీ రాజ్ ఛాంబర్ సమావేశానికి జీవి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం మీడియాతో మాట్లాడారు. గ్రామ ప్రజలకు మౌలిక వసతుల కల్పన కేంద్ర ప్రభుత్వం 14,15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా విడుదల చేసిన 8600 కోట్ల నిధులను రాష్ట్ర సీఎం జగన్మోహన్ రెడ్డి సి ఎఫ్ ఎం ఎస్ ద్వారా లాగేసుకొని దోచుకున్నాడంటూ విమర్శించారు. (ఎంఎన్ఆర్ఇజిఎస్) ఉపాధి హామీ పథకం ద్వారా కేంద్రం గ్రామీణ అభివృద్ధికి 36 వేల కోట్లు విడుదల చేస్తే ఆ నిధులను కూడా జగన్ రెడ్డి దోచుకున్నాడని ఆరోపించారు. రాజ్యాంగబద్ధంగా పంచాయతీలకు వస్తున్న కేంద్రం ప్రభుత్వ నిధులను పల్లె సీమలను అభివృద్ధి చేయకుండా కొల్లగొట్టారని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు వైసిపి ప్రభుత్వం బిల్లులు నిలిపివేయడంతో ఎంతోమంది అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఉన్నాయన్నారు. అసమర్థ వైసిపి పాలనలో పనులు చేస్తే బిల్లులు రావు అనే భయంతో టెండర్లు పిలిచిన కాంట్రాక్టర్లకు ముందుకు రాని పరిస్థితి దాపరించి నందుకు ఈ వైసీపీ ప్రభుత్వం సిగ్గుపడాలన్నారు. కరెంటు బిల్లులు సాకుతో వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో దోచుకున్న వేలకోట్ల పంచాయతీ నిధులను వెంటనే తిరిగి చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలకు విలువ లేకుండా అఘోరపరుస్తూ పంచాయతీ నిధులను స్వాహా చేసి కోట్ల మంది ప్రజల జీవితాలతో చెలగాటమాడిన జగన్ రెడ్డి ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. టిడిపి జనసేన సంయుక్తంగా అధికారంలోకి రాగానే పెండింగ్ బిల్లులు ఇప్పించి, గ్రామ పంచాయతీల అభివృద్ధికి తోడ్పడడం జరుగుతుందన్నారు. జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కే. శ్రీనివాసులు, ఎం. శివ శంకర్ రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 12670 గ్రామపంచాయతీలకు 8600 కోట్లు ఆర్థిక సంఘం నిధులు విడుదల కాగా పంచాయతీ సర్పంచుల సంతకాలు లేకుండా రాజ్యాంగ విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు డ్రా చేసి గ్రామాల అభివృద్ధిని అడ్డుకుందన్నారు. రాష్ట్రంలో పంచాయతీ నిధుల దోపిడీపై రాష్ట్ర పంచాయతీ సర్పంచుల సంఘం ప్రతినిధులు ఢిల్లీ వెళ్లి పార్లమెంటు వద్ద ఆర్థిక శాఖ పంచాయతీరాజ్ శాఖ మంత్రులను కలిసి ఆర్థిక శాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేయటం జరిగిందని, ఐఏఎస్ అధికారులను నాలుగు గ్రంథాలుగా నియమించి కేంద్రం విచారణ చేపట్టిందన్నారు. పంచాయతీ నిధులను కరెంటు బిల్లులు కట్టామని రాష్ట్ర ప్రభుత్వం చెప్తుంటే విచారణలో అవాస్తవమని తేలిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన రాజ్యాంగ విరుద్ధ నేరాన్ని ప్రశ్నించినందుకు సర్పంచులపై తప్పుడు కేసులు బనాయించి జైల్లో పెట్టించడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 80% వైసిపి సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు ఉండగా వారిని నట్టేట ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో జనవరి మూడో తేదీన విజయవాడలో రాష్ట్ర మహాసభ నిర్వహిస్తున్నామని, ఆ సమావేశానికి రాష్ట్ర అఖిలపక్ష పార్టీ నేతలు హాజరవుతున్నారని, 16 అంశాలతో కూడిన డిమాండ్లను వారి ముందు ఉంచబోతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పంచాయితీ సర్పంచుల సంఘం నేతలు సర్పంచులు పాల్గొన్నారు. అనంతరం వినుకొండ నియోజకవర్గం సర్పంచుల సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ నాయకులు, జడ్పిటిసి పారా హైమావతి. డిఎల్డిఏ చైర్మన్ లగడపాటి వెంకటరావు,జి శ్రీనివాసరావు, గుంటూరు సాంబశివరావు, పెమ్మసా నాగేశ్వరరావు మక్కెన కొండలు, రాపర్ల జగ్గారావు, పీవీ సురేష్ బాబు, ముంధ్య సుబ్బారావు, మాదినేని ఆంజనేయులు, మద్దుకూరి రాంబ్రహ్మం, గుండె నాయక్, గోరంట్ల హనుమంతరావు, నక్క బుల్లేశ్వర్ రెడ్డి, సోమేపల్లి బ్రహ్మయ్య, ఆళ్ళ మన్నయ్య, సుబ్బయ్య,పలువురు మాజీ సర్పంచ్ లు, జడ్పీటిసి, ఎంపిటిసి లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అసమర్ధత వల్లే మునేరుకు గండి

- టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అసమర్థత వల్లే మునేరు డ్యాంమ్‌కి ఈ దుస్థితి ఏర్పడినట్లు టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య విమర్శించారు. శుక్రవారం జగ్గయ్యపేట నియోజకవర్గం పోలంపల్లి మునేరు డ్యామ్‌కి ఏర్పడిన గండిని తెదేపా, సి.పి.ఐ జనసేన, నాయకులతో కలిసి తాతయ్య పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మునేరు డ్యామ్ కి వచ్చిన వరద వల్ల తెలంగాణ రాష్ట్రంలోని పలు రైతులకు సంబంధించిన పొలాలు మునిగిపోతున్నట్లు వారు అధికారులకు విన్నవించుకున్నారు. సంబంధిత రైతులకు డిసెంబర్ 11 కల్లా నష్టపరిహారం ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదని పలు రైతులు ఆరోపించారు. వచ్చిన వరద కారణంగా తమ పంట పొలాలు మునిగిపోతున్నట్లు అందుకుగాను తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఆయకట్ట కు గండి పెట్టారు. మునేర్ ఆయకట్టుకు గండి పెట్టడంతో వరదంతా వృధాగా పోతున్నట్లు దీంతో మునేరు అయికట్టు కింద సాగుచేసిన మిరప వరి పంటలు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆందోళన వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తెలంగాణ రైతులకు పరిహారం ఇవ్వడంతో పాటు మున్నేరు కింద సాగు అవుతున్న రైతులను వెంటనే ఆదుకోవాలని లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళన చేస్తామని తాతయ్య హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు.. ముల్లంగి రామకృష్ణారెడ్డి, జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, కొరారు సత్యనారాయణ ప్రసాద్, వేగినేటి గోపాలకృష్ణ,యార్లగడ్డ విశ్వనాథం,వడ్లమూడి రాంబాబు, కట్టా వెంకట నరసింహారావు, చింతల సీతారామయ్య, తోట నాగమల్లేశ్వరరావు, కర్ల వెంకటనారాయణ,కర్ల నాగేశ్వరరావు,గజ్జి కృష్ణమూర్తి, చిట్యూరి సుభాష్, కిలారు సూర్యనారాయణ, కిలారు విశ్వనాథ్ (చిన్ని), ఆవుల రామారావు,అత్తలూరి అచ్యుతరావు, నంబూరి శ్రీనివాసరావు,పొన్నం బాలాజీ, కొత్తపల్లి సతీష్, కొల్లిపాక బ్రహ్మం,వంకాయలపాటి బ్రహ్మం, బొల్ల వెంకటేశ్వరరావు, పెంట్యాల శ్రీనివాసరావు, ఉప్పుకొండురు గురుప్రసాద్, బెల్లం కోటేశ్వరరావు,కాంపాటి పుల్లారావు, పెంట్యాల నరేష్, వంకాయలపాటి బ్రహ్మం,సామినేని నాగేశ్వరరావు, కణతాల రామకృష్ణ, కట్టా నవీన్, కేఎల్ రావు, మునగాల వంశీ, అయిలపోగు వెంకటేశ్వరరావు, మాదుగుల సురేష్,మేకల లక్ష్మణరావు, కనతాల నారాయణ,

సిపిఐ నాయకులు.. దోనేపూడి శంకర్, పొన్నం నరసింహారావు, చుండూరు సుబ్బారావు, నరసింహారావు

జనసేన నాయకులు.. బాడిశ మురళీకృష్ణ, రామిశెట్టి తిరుమల దేవి, మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబునాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలి



- మాజీ మంత్రి దేవినేని ఉమా

మైలవరం (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి లో కృష్ణానది తీరంలో ప్రజా శ్రేయస్సు కోసం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, తెలుగుదేశం పార్టీ అధినేత వారా చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి కావాలని ఉ.వే.ప్ర శ్రీ శ్రీ శ్రీ డా. బాలకృష్ణ గురూజీ ఆధ్వర్యంలో జరుగుతున్న త్రిదిన త్రికాల విష్ణు దుర్గ యాగంలో భాగంగా నేడు జరిగిన పూర్ణాహుతి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీమంత్రి కొల్లు రవీంద్ర, గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావు, మైలవరం నియోజకవర్గ పరిశీలకులు దారునాయక్ మరియు మైలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవరత్నాలు అమలులో జగన్ ప్రభుత్వం విఫలం - జ్యోతుల



కాకినాడ(చైతన్యరథం): జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన నవరత్నాలు హామీల అమలులోఘోరంగ విఫలమయ్యారని తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేసి వాటి వివరాలతో ఒక ప్రత్యేక సంచికను విడుదల చేశారు. ఈ సంచికలో జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ లో ప్రజలను ఏ విధంగా మోసం చెసారనే విషయాన్ని కూలంకషంగా వివరించారు. నవరత్నాలు మేనిఫెస్టో జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర హామీల అమలులో 85% విఫలం 730 హామీలలో అమలు చేసింది 109 అంటే 15% మాత్రమే...తాను 99.5% హామీలు అమలు చేశానని ప్రతి సభలో జగన్మోహన్ రెడ్డి పదేపదే అబద్ధాలతో డబ్బా కొడుతున్నాడని. వెబ్సైట్ నుండి టీడీపీ మేనిఫెస్టో తొలగించారని చెప్పిన అబద్ధమే పందసార్లు చెబుతున్నాడు. టీడీపీ మేనిఫెస్టో నేటికీ 5 %https://www.ceotelangana.nic.in/GE_2014/ MANIFESTO 202-2014 /TDP/andhra.pdf?st=S01 జగన్మోహన్ రెడ్డి ఆత్మస్తుతి, పరనిందకు పాల్పడుతున్నాడు. తెలుగుదేశం ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పినదానికన్నా అదనంగా చేసింది నిజం. అందుకే నేడు అన్నివర్గాల ప్రజలు చంద్రబాబుగారికి బ్రహ్మరథం పడుతున్నారని . జగన్మోహన్ రెడ్డి నమ్మకద్రోహం వల్ల రాష్ట్రం నేడు ఆందోళనాంధ్రప్రదేశ్‌గా మారిందని నవీన్ ఆవేదన వ్యక్తం చేశారు.

## చెక్కపల్లిలో ఆదర్శ అరటి రైతు పర్వతనేని బాబ్జిని కలిసిన "ఆళ్ల"



ఏలూరు (చైతన్యరథం): జిల్లా ముసునూరు మండలం చెక్కపల్లి గ్రామంలో ఆదర్శ అరటి రైతు పర్వతనేని బాబ్జిని ఆయన ఫామ్ హౌస్ లో సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు ఆళ్ళ, పర్వతనేని ప్రస్తుతం అరటి, ఆయిల్ ఫామ్, బొప్పాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఒకప్పుడు భారీగా 5,000 ఎకరాలకు పైగా సి9 వెరైటీ అరటిని మన ప్రాంతాల రైతులకు పరిచయం చేయడమే కాకుండా ఎంతో మంది రైతులకు తన వంతు సహాయం అందించి రైతులు ఆర్థిక అభివృద్ధిని సాధించడానికి కృషి చేశారని,అలాగే వేలాది మంది వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించిన కర్షక నేత పార్వతనేని బాబ్జి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కే.వి.వి. ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పి. జమలయ్య, ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం నాయకులు మల్లి నీడి ఎలమందరావు పాల్గొన్నారు.

## పతనం అంచుల్లో జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం : ఎమ్మెల్యే గద్దె రామమోహన్



**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** రోజు రోజుకు మితిమీరిన తప్పులు చేస్తూ, ప్రజలను అన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్న జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం పతనం అంచుల్లోకి చేరిందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ విమర్శించారు. శుక్రవారం ఉదయం 11వ డివిజన్ పటమట కరణం వీధిలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పాల్గొని స్థానికుల నుంచి సమస్యలు తెలుసుకుని, తెదేపా ప్రభుత్వం వచ్చాక అమలు చేసే సంక్షేమ పథకాల వివరాలతో ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం స్వయం ఉపాధి నిమిత్తం గణేష్కు రూ.15 వేలు విలువ చేసే తోపుడు బండిని గద్దె రామమోహన్ సొంత నిధులతో అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గద్దె రామమోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ నియంతృత్వ ధోరణితో రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడి తప్పిందన్నారు. గత 18 రోజుల నుంచి అంగన్వాడీలు ఉద్యమం చేస్తున్నారని, అలాగే మున్సిపల్ కార్మికులు పనులను నిలిపివేశారని, ఆరోగ్యశ్రీ బిల్లులు రాకపోవడంతో ఆరోగ్యశ్రీలో వైద్యం చేయలేమని ఆరోగ్య శ్రీ వైద్య సేవలను హాస్పటల్స్ వారు నిలిపివేశారన్నారు. వైకాపా పాలనలో విజయ వాడ నగరంలో పారిశుద్య వ్యవస్థను పూర్తిగా సర్వనాశనం చేశాని, అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు నిలిపివేసియడంతో విజయవాడ నగరం మురికి కూపంగా మారిందన్నారు. పారిశుద్య కార్మికుల నిరసనలతో దోమలు పెరిగి ప్రజలు రోగాలపాలవు తున్నారని, ప్రజారోగ్యం పూర్తిగా దెబ్బతిందన్నారు. ధర్నా చౌక్ వద్దకు వెళితే ప్రభుత్వంపై ఎన్ని వర్గాల వారు వ్యతిరేకంగా ఉన్నారో తెలుస్తుం దని, వారంతా కూడా జగన్ ప్రభుత్వాన్ని బంగాళా ఖాతంలో కలిపేందుక సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్ సొంత మద్యం సేవించే వారిలో ప్రతిఒక్కరూ కూడా ఏదోఒక అవయవాన్ని పూర్తి కోల్పోయి మందానపడ్డారన్నారు. అంగన్ వాడీలకు తెలంగాణాలో కంటే ఒక వెయ్యి అధనంగా ఆంధ్రాలో జీతం ఇస్తానని చెప్పి తెలంగాణాలో ఇచ్చినదాంట్లో సగం కూడా ఇవ్వడం లేదన్నారు. ఇలా అన్ని వర్గాల ప్రజలను జగన్ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చేందుకు మోసం చేశారన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు కోనేరు రాజేష్, పొలడుగు దుర్గాప్రసాద్, కొలసాని నాగమణి, పామర్తి కిషోర్, పడమట రామమోహన్ రావు, జాస్తి సురేష్ పాల్గొన్నారు.

## సర్వశిక్ష అభియాన్ ఉద్యోగస్తులకు సంఘీభావం తెలిపిన కోటంరెడ్డి



**నెల్లూరు (చైతన్యరథం):** కలెక్టర్ కార్యాలయం వద్ద సర్వశిక్ష అభియాన్ ఉద్యోగ స్తులు చేస్తున్న ధర్నాలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొని, సంఘీభావం ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ.. నాడు ప్రతిపక్ష నేతగా అన్ని చేస్తానని చెప్పి, నేడు అధికారంలోకి వచ్చిన తరువాత ఏమి చెయ్యకపోవడం బాధాకంమని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. తెలుగుదేశం - జనసేన ఎన్నికల మేనిఫెస్టోలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుపోయి సాధ్యా సాధ్యాలు పరిశీలించి, మీకు న్యాయం జరిగేలా నా ప్రయత్నం నేను చేస్తానని ఆయన అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన తరువాత అమలు అయ్యే బాధ్యతను మీ శాసనసభ్యుడిగా నేను తీసుకుంటానని కోటంరెడ్డి హామీ ఇచ్చారు.

## రాష్ట్ర ప్రభుత్వం పాలన కన్నా విదేశీ పాలన మేలు : ముద్దరబోయిన

**నూజివీడు (చైతన్యరథం):** రాష్ట్ర ప్రభుత్వంపాలన కన్నా విదేశీ పాలన మేలు అనేలా చట్టాలను తీసుకువస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ చట్టాలను పరిశీలించుకొని ప్రజా వ్యతిరేకంగా ఉన్నవాటిని వెనక్కి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. ల్యాండ్ టైటిల్ అక్ట్ 2022 ను తక్షణం రద్దు చేయాలని కోరుతూ నూజివీడు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టిన న్యాయవాదులను మాజీ శాసనసభ్యులు నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు కలిసి తమ నైతిక మద్దతును తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించాక 75 సంవత్సరాల పాలనలో ఏ ప్రభుత్వం తీసుకురాని వివాదాస్పద భూ హక్కుల చట్టాన్ని జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చారన్నారు. దీనివల్ల ప్రజా తాలూకు స్థిరాస్తులు హక్కులు టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ పరిధిలోకి వెళ్ళిపోతాయన్నారు. కుటుంబాలలో ఆడపిల్లలకు ఇచ్చిన పొలాలు వారికి రాయాలన్నా అవసరాలకు ఆస్తులను అమ్ముకోవాలన్నా తనకా పెట్టాలన్నా లేదా ఏదైనా స్థిరాస్తి కొని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నా టిఆర్వోల అనుమతి తప్పనిసరి అన్నారు. ఫలితంగా ఏవైనా సమస్యలు వస్తే సివిల్ కోర్టులో సవాలు చేసే అవకాశం కూడా లేదన్నారు. ఇత మిద్ధంగా ఊహకులను టిఆర్ఓలకు దారా దత్తం చేసినట్లుగానే ఈ జీవో ఉందని తక్షణం జీవోను రద్దు చేయాలన్నారు. అదేవిధంగా ప్రజా ఆస్తి హక్కులపై రిలే దీక్షలు చేస్తున్న న్యాయవాదులకు ప్రతి ఒక్కరు సంఘీభావం తెలపాలని రైతులు సాధారణ ప్రజలు ప్రతి ఒక్కరు వారికి సంఘీభావం తెలిపి రోడ్డుపైకి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బర్మా ఫణి బాబు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మలి శెట్టి జగదీష్, నూజివీడు మండల



పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా, పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్, లీగల్ సెల్ నాయకులు వాకా రాజ్ కుమార్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు నూతక్కి వేణుగోపాలరావు , పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, మాజీ కౌన్సిలర్ గొల్ల దుర్గా దేవి, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి చంద్రశేఖర్ వీర కుమార్, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకటరెడ్డి , మాజీ కౌన్సిలర్ కందుపల్లి చెన్నారావు పొదం సత్యనారాయణ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తలపంటి రాజశేఖర్ , రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు బాణావతు బద్రునాయక్ , ఏలూరు పార్లమెంట్ తెలుగు యువత నాయకులు గోగినేని మధు కిరణ్ , పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ మందా శ్రీనివాసరావు , నూజివీడు మండల క్లస్టర్ ఇంచార్జ్ యనమదల సత్యనారాయణ (నాని), పట్టణ నాయకులు తిరుమల శెట్టి ప్రదీప్ కుమార్, పటాన్ వజీర్, చీపు రామ్ ప్రసాద్, తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన 10 ముస్లిం కుటుంబాలు



**- ఇంటూరి సమక్షంలో భారీ చేరికలు**

**కందుకూరు (చైతన్యరథం):** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలోకి వలసల ప్రవాహం కొనసాగుతూనే ఉంది. జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు పాలన, స్థానిక ఎమ్మెల్యే వ్యవహార శైలి నచ్చక అనేకమంది వైసీపీకి గుడ్ బై చెబుతున్నారు. ఇంటూరి నాగేశ్వరరావు ఇస్తున్న భరోసాతో తెలుగుదేశం పార్టీ వైపు అడుగులు వేస్తున్నారు. కందుకూరు పట్టణంలో ఇప్పటికే ముస్లిం కుటుంబాలు భారీ సంఖ్యలో ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టీడీపీలో చేరగా, ఇప్పుడు ఉలవపాడు మండలం నుంచి చేరికలు మొదలయ్యాయి. ఉలవపాడు గ్రామానికి చెందిన 10 ముస్లిం కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకున్నారు. పార్టీ కార్యాలయంలో ఇంటూరి నాగేశ్వరరావు వారందరినీ పార్టీలోకి ఆహ్వానించారు. ఉలవపాడు కు చెందిన షేక్ బాబు ఆధ్వర్యంలో షేక్ రఫీ, షేక్ ఖాజాహుస్సేన్, షేక్ అహమ్మద్, షేక్ ఖాదర్ బాషా, షేక్ సుల్తాన్ బాషా, షేక్ షాబు, షేక్ సుల్తాన్ బాషా, షేక్ ఇబ్రహీం, షేక్ సుభాని కుటుంబాలు టిడిపిలో చేరారు. అయితే వారంతా కుటుంబాలతో సహా వచ్చిమరీ నాగేశ్వరరావుకి మద్దతు తెలపటం విశేషం. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుకున్న మైనారిటీలు, జగన్ ప్రభుత్వం వచ్చాక ఏమేమి కోల్పోయామో గుర్తించారని అన్నారు.

అప్పట్లో కార్పొరేషన్ రుణాలు, విదేశీవిద్య, దుల్హన్, రంజాన్ తోఫా లాంటి పథకాల ద్వారా మేలు జరిగిందని చెప్పారు. ఎన్నికలకు ముందు మైనారిటీలకు అనేక హామీలు ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి, గద్దెనెక్కాక పట్టించుకోకపోవడంతోనే మైనార్టీలు వైసీపీని వదిలి బయటకు వస్తున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారు, రాబోయే ఎన్నికల్లో కందుకూరులో పార్టీ గెలుపు లక్ష్యంగా పనిచేయాలని, రాబోయే మన ప్రభుత్వంలో కష్టపడిన వారికి ప్రాధాన్యత ఉంటుందని నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు పార్టీ నాయకులు షేక్ కరీం, షేక్ ఖాదర్, షేక్ బాజీ, బొద్దు ప్రసాద్, పోలుబోయిన శ్రీనివాసులు, రాచగర్ల శివకుమార్, కొప్పోలు రవితో పాటు కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి ఆగిన అభివృద్ధిని కొనసాగిస్తా !



**- వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం**
**- రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే బాబు రావాలి**
**- బొల్లినేని వెంకట రామారావు**

**ఉదయగిరి (చైతన్యరథం):** ఆశీర్వదించండి ఆగిన అభివృద్ధిని కొనసాగిస్తానని మాజీ శాసనసభ్యులు ఉదయగిరి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బొల్లినేని వెంకట రామారావు పేర్కొన్నారు. ఆయన ఉదయగిరి పట్టణంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ప్రజా దీవెన యాత్ర లో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో శాసన సభ్యులుగా నేను ఉదయగిరి నియో జకవర్గంలో 3600 కోట్ల రూపాయలతో నియోజక వర్గా న్ని అభివృద్ధి చేశానని ఈ ఐదేళ్ల పాలనలో వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. నాడు చేసిన అభివృద్ధి కంటే రేపు ఉదయగిరి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఇంటింటికి తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వారికి అధికారంలోకి రాగానే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. టిడిపి జనసేన మేనిఫెస్టోని వివరిస్తూ అధికారంలోకి వస్తే జరిగే లబ్దిని వివరించారు మరియు యువత కోసం ఉదయగిరిలో ఇండోర్ స్టేడియం తీసుకువస్తే దానిని వైసిపి ప్రభుత్వం ఆపేసిందన్నారు . ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు బయన్న మైనార్టీ సెల్ నాయకులు రియాజ్ ఎస్సీ సెల్ నాయకులు నల్లిపోగు నరసింహులు, యూనిట్ ఇంచార్జ్ ఓబుల్ రెడ్డి, ఆర్య వైశ్య నాయకులు గూడూరు వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

## సామాజిక యాత్రలో నోటికొచ్చినట్లు మాట్లాడిన జోగి

**- ఆగ్రహం వ్యక్తం చేసిన బోడే ప్రసాద్**



**పెనమలూరు (చైతన్యరథం):** కంకిపాడు మండలంలో చేపట్టిన సామాజిక సాధికారిక యాత్రలో మంత్రి జోగి రమేష్ నోటికొచ్చి నట్లు మాట్లాడుతున్నాడని పెనమలూరు నియోజకవర్గ ఇంచార్జి బోడే ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లా డుతూ.. ఈ రాష్ట్రంలోని ప్రజలు నాలుగున్నర సంవత్సరాలు గొర్రె కసాయి వాడిని నమ్మినట్లుగా నమ్మారని.. నాడు జగన్మోహన్ రెడ్డి చెప్పిన మాయ మాటలు నమ్మి ప్రజలు ఓట్లు వేస్తే అడ్డంగా ప్రజల సొమ్మును దోచుకుని దిగమింగేశాడని ఆయన ఆరోపించారు. నియోజవర్గ వ్యాప్తంగా సారథి మార్క్ అభివృద్ధి కనిపిస్తుందని గొప్పలు చెప్తున్నాడు.. దమ్ముంటే 2019 నుండి ఇప్పటి వరకు ఏది అభివృద్ధి చేశాడో చెప్పగలరని అడుగుతున్నామని ఆయన అన్నారు. అభివృద్ధి కాదు అవినీతి మార్క్ కనిపిస్తుంది... అభివృద్ధి, సంక్షేమం ఒక్క తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమన్నారు.

నిన్న సభకు ఒక్కొక్కళ్ళకి 500 రూపాయలు ఇచ్చి జనాన్ని పోగేసి డ్వాక్రా మహిళలను బలవంతంగా రప్పించి.... మీ వాలంటీర్స్ గ్రూప్స్ లో పెట్టారు అంటే....నాడు ఉయ్యూరులో.... నేడు కంకిపాడులో వేలాది మంది హాజరయ్యారని చెప్పి ప్రగల్భాలు పలికి, ఖాళీ కుర్చీలకి ప్రసంగాలు ఇచ్చిన మీ అధికార వైసీపీకి ఓటమి ఖాయమని తెలియచేశారు. మునిసిపల్ శానిటేషన్ కార్మికులు, ఆశా వర్కర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, అన్నా క్యాంటీన్లు రద్దు, అమరావతి, పోలవరం అలా అన్ని వ్యవస్థలను నాశనం చేసిన వ్యక్తి ఈ జగన్ రెడ్డి అని అన్నారు. రేపు రానున్న ఎన్నికలలో గెలిచేది తెలుగుదేశం - జనసేన ప్రభుత్వం అని.... మీరు చేసిన అరాచక ఆటవిక పాలన ఇక అంతం అవ్వక తప్పదన్నారు. ముఖ్యమంత్రిని ప్రజలు మార్చబోతున్నారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు నియోజకవర్గ ఇంచార్జి బోడే ప్రసాద్, టీడీపీ - జనసేన నియోజకవర్గ సమన్వయకర్త ముప్పా రాజా, మండల పార్టీ నాయకులు, టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు

# వైసీపీ ప్రభుత్వానికి కేవలం వంద రోజులు మాత్రమే..!

**- తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్లనరసింహయాదవ్ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ**



**తిరుపతి (చైతన్యరథం):** కేవలం వైసీపీ ప్రభుత్వానికి ఇక100రోజులు మాత్రమే గడువువుందని తిరుపతిపార్లమెంట్ అధ్యక్షులు గొల్లనరసింహ యాదవ్ హెచ్చరించారు. తిరుపతిప్రెస్ క్లబ్ లో మీడియా, పత్రికలవారితో టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్లనరసింహయాదవ్ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ.. జగన్ రెడ్డి అధికారంకోసం ప్రజలనునమ్మబలికించి నవరత్నాలని పేరుపెట్టి అలివిగాని హామీలన్ని మేన్ ఫ్యాస్టోలో పెట్టిన హామీలన్నింటిలో కేవలం 15శాతం మాత్రం నెరవేర్చి 85శాతం చేయలేక చేతులెత్తేసిన వైసిపి ప్రభుత్వానికి ఇక100రోజులు మాత్రమే గడువువుందని హెచ్చరించారు. ఇకపై నీ జిమ్మిక్కులను ప్రజలు నమ్మేస్థితిలో లేరని,అదేవిధంగా చూస్తే తిరుపతిపార్లమెంట్ పరిధిలోని సత్యవేడు నియోజకవర్గం చూస్తే ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ కి సంబంధించి భూములు కుఅండగా ఉంటాంఅని హామీ ఇవ్వడం జరిగింది వారికి శ్రీ సిటీలో ఒక్కటి కూడా అది నెరవేర్చిన పాపానపోలేదు ఒకరికికూడా ఉద్యోగ అవకాశాలు శ్రీ సిటీలో ఇప్పించిన దాఖలాలులేవు, బీడీ కార్మికులుకు గిట్టుబాటు కూలి లభించే చర్యలు తీసుకుంటాం అని చెప్పడం జరిగింది దానినికూడనెరవేర్చలేదు,ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పడం వాటినిఅమలు చేయలేదు కుప్పం ను అన్ని విధాలుగా తీర్చిదిద్దామని హామీ ఇవ్వడం అది కూడా అమలు కాలేదు గండికోట నుండి లిఫ్ట్ ద్వారా చిత్రావతి కృష్ణా నదికి నీళ్ల అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది అది కూడా అమలు చేయలేదు కెసికెనాల్ ద్వారా చిత్తూరుకు నీళ్లు ఇస్తారని హామీ ఇవ్వడం జరిగింది. అది కూడా అమలు చేయలేదు ముఖ్యంగా నదులో 30 పడకల ఆసుపత్రి నిర్మిస్తామని చెప్పారు అదికూడా నిర్మించిన దాఖలాలులేవు కోలుకుంట వారి పల్లి రిజర్వాయర్ను పూర్తి చేస్తామని చెప్పారు అది కూడా చేయలేదు ముస్లిం మైనారిటీ సమస్యలు పరిష్కరిస్తామని తంబళ్లపల్లి నియోజకవర్గం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఏదైతే పెద్దమండ్యం మండలానికి ఆయువుపట్టుఅయిన పెద్దేరు ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి దాన్ని కూడా కంప్లీట్ చేయలేదు అదే విధంగా గుబ్బల గుట్ట ప్రాజెక్టుకు సంబంధించి భూము కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇస్తామని హామీ ఇచ్చి ఎన్నికల ముందు ఇంతవరకు ఇచ్చిన పాపాన పోలేదు ఈ విధంగా ఒక్కొక్క నియోజకవర్గానికి చూస్తే పుంగనూరు నియోజకవర్గంలో ముఖ్యంగా పుంగనూరు డిపోకు చెందిన బస్సులను అధికంగా కూడా కేటా ఇస్తామని చెప్పిన, నువ్వుఅది కూడా అమలు చేయాలనిఅనుకోలేదు ఉమ్మడి చిత్తూరు జిల్లాకు సంబంధించి మొత్తం హామీ లు 27 ఇవ్వడం జరిగిందివాటిలో 5శాతం మినహా మిగతాఅంతా పాక్షికంగా వున్నాయే కానీ పూర్తి చేయలేక చేతులెత్తేశావు రాష్ట్ర వ్యాప్తంగా 85 శాతం అయితే ఉమ్మడి చిత్తూరు జిల్లాకు సంబంధించి 95% ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఈరోజు మేము ప్రతిపక్ష పార్టీగా ఇక్కడ ఉన్న ప్రజాప్రతిని ధులను నిలదీస్తున్నాము ఉమ్మడి చిత్తూరు జిల్లాకు కానీ తిరుపతి జిల్లాకు సంబంధించినఏఒక్కహామీలు నెరవేర్చలేదన్నారు ఈ రోజు మీరు పదవి బాధ్యతలు నిర్వర్తిస్తూ మీరు ఇచ్చిన హామీలు ఎందుకు చిత్తూరు జిల్లాలో 95% నెరవేర్చలేదు ప్రజలకు సమాధానం చెప్పాలని తెలుగుదేశం పార్టీ పరంగా కూడా నేను డిమాండ్ చేస్తున్నానిఅన్నారు అదేవిధంగా ఈరోజు వెనుకబడిన వర్గాలకు సంబంధించి చూస్తే రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే బీసీ సంక్షేమానికి ఏటా 15 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడతామని బీసీలని నమ్మించి వంచించి మోసం చేసిన చరిత్ర గతంలో ఏ ముఖ్యమంత్రికి అయిన వుందా అది ఈరోజు నీకుదక్కిందనిజగన్ రెడ్డికిదక్కిందన్నారు అదేవిధంగా అన్ని నామినేటెడ్ పదవులు బీసీలకు 50% రిజర్వేషన్ కల్పిస్తామని ఎక్కడ కూడా కనిపించిన దాఖలాలులేవు, అదేవిధంగా ఏదైతే కులాలకు సంబంధించి చట్టసభల్లో ఏమాత్రం అవకాశం కల్పించారు జిల్లాలో చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది అహామీలన్నీ ఏమైనాయని ప్రశ్నించారు, అదేవిధంగా ఏదైతే ప్రమాదవశాత్తు మరణించిన వారికి ఆర్థికసహాయం కల్పిస్తామని నాయి బ్రాహ్మణులు కావచ్చు పదివేల రూపాయలు 10000 రూపాయలు ఏ వర్గానికి గానీ, సంక్షేమ నిధులనూ ఇటాయిస్తాననిహామీలన్నీ అడుగంటి పోయాయనిఅన్నారు, తిరుమల ఉద్యోగులకు పాట్లు గాని ముఖ్యంగా అర్చకులు కు టీటీడీలో కరుణాకరరెడ్డిఎంతమంది కిఇచ్చారోచెప్ప మని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తున్నదనిఅన్నారు.

ఈ విధంగా రాష్ట్రంలో ఇచ్చిన అన్ని హా మీలు అన్ని వర్గాల ప్రజలు కు ఇచ్చినహామీ లుఇవ్వకుండా ఏ విధంగా ఇబ్బంది పెట్టారో ప్రజలుగమనిస్తున్నారనిఅన్నారు మనం రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కార్యక్రమం ఈరోజు కూడా ప్రకటించడం జరిగింది డివిజన్ స్థాయిలో గ్రామాల స్థాయి వరకు కూడా బీసీ ఈ కార్యక్రమానికి ఈ నెల నారా చంద్రబాబు చేతులమీదుగా ఒక కార్యక్రమం ప్రారంభమవు తుందనితెలిపారు. వెనుకబడిన వర్గాలకు సంబంధించి ఏదైతే కులగణన కార్యక్రమాన్ని హక్కుల్ని బీసీ సంక్షేమశాఖ కుల అభివృద్ధికి వాళ్లకు ఆర్థికంగా ఎదగడానికి మేనిఫెస్టోలో పొందుపరచి ఈ రెండు మాసాలు వాహనాలతో నియోజక వర్గాల ఇన్చార్జిల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా తిరిగి బిసిలకు భరోసోకల్పించే కార్యక్రమంఈరోజే మాయువనాయకుడు జాతీయప్రధాన కార్యదర్శి లోకేష్ శ్రీకారం చుట్టారని తెలిపారు. ఒక విజయ్ కుమార్ మునిశేఖర్ రాయల్ మనోహరాచారి రజినీకాంత్ నాయుడు చింతా చంగయ్య మధుసూదన్ యాదవ్ మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం పట్టణంలో పాదయాత్రతో వైసీపీ ప్రభుత్వం కళ్ళు తెరిపిద్దాం..!



**- పట్టణంలో గల 40 వార్డులలో ఎక్కడికక్కడ సమస్యలను గుర్తించండి**
**- వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే దశలవారీగా పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందాం**
**- 2024 ఎన్నికల్లో ధర్మవరం నియోజకవర్గంలో తెదేపా జెండా ఖచ్చితంగా ఎగిరి తీరాలి**
**- పట్టణ విస్తృతస్థాయి సమావేశంలో పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు**

**ధర్మవరం (చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉందని గత తెదేపా హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణ అభివృద్ధి శూన్యమని ధర్మవరం నియోజకవర్గ తెదేపా అభ్యర్థి పరిటాల శ్రీరామ్ తీవ్రస్థాయిలో వైసిపి ప్రభుత్వ తీరుపై విరుచుకు పడ్డారు. జనవరి మొదటి వారంలో ధర్మవరం పట్టణంలో జరుగనున్న పరిటాల శ్రీరామ్ పాదయాత్రను పురస్కరించుకొని ధర్మవరం పట్టణంలోని 40 వార్డులలోగల ముఖ్య నాయకులతో పరిటాల శ్రీరామ్ ధర్మవరం పట్టణంలో గల తెదేపా కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ మనం చేపట్టే పాదయాత్రతో వైసీపీ నాయకుల్లో వణుకు పుట్టాలని ధర్మవరం పట్టణంలో గల సమస్యలన్నింటినీ ప్రతి ఒక్కరూ గుర్తించాలని వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దశలవారీగా ధర్మవరం పట్టణాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ కార్యకర్తలకు తెలియజేశారు.

సార్వత్రిక ఎన్నికలు రానున్న నేపథ్యంలో గడచిన నాలుగున్నర ఏళ్లలో ఏ వార్డులో కానీ ఒక గంపెడు సిమెంటు వేయలేకపోయినా, ఎన్నికలు వస్తున్నాయనే ఉద్దేశంతో హడావిడిగా అక్కడక్కడ సిసి రోడ్లు వేస్తున్నారని, గడచిన నాలుగున్నరేళ్లలో ఎందుకు ఒక సిమెంటు కాలువ కూడా నిర్మించలేకపోయారని పరిటాల శ్రీరామ్ సూటిగా వైసీపీ నాయకులను ప్రశ్నించారు. మొట్ట మొదట పట్టణంలో గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు చేయాలని తర్వాత అభివృద్ధిపై వైసిపి నాయకులు మాట్లాడాలని పరిటాల శ్రీరామ్ ఎద్దేవా చేశారు. అదేవిధంగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధర్మవరం నియోజకవర్గంలో భూకబ్జాలు, అక్రమ ఇసుక దోపిడీలు, చెట్లు నరకడం, ఇల్లు కూల్చడం, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలపై దాడులు చేయడం, కక్షపూరితంగా పోలీస్ కేసులు పెట్టడం తప్ప మీరు చేసిన అభివృద్ధి ఏంటని వైసిపి నాయకుల తీరుపై పరిటాల శ్రీరామ్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఖచ్చితంగా ఎగిరి తీరాలని అందుకు ప్రతి కార్యకర్త పట్టుదలతో కృషి చేయాలని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ కార్యకర్తలకు సూచించారు. పట్టణంలో పాదయాత్ర విజయవంతం ద్వారా అధికార పార్టీ నాయకుల కళ్ళు తెరిపిద్దామని అందుకు ప్రతి ఒక్క కార్యకర్త పాదయాత్రను విజయవంతం చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని పరిటాల శ్రీరామ్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

## నవరత్నాలు కాదు - నవ మోసాలు.. :జగన్‌మోహన్ రాజు

**- హామీల అమలులో 85% ఫెయిల్యూర్..**
**- జగన్ రెడ్డి ఎన్నికల హామీలపై పుస్తకం విడుదల చేసిన పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు**



**రాజంపేటం (చైతన్యరథం):** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి గొప్పగా చెప్పుకుంటూ డప్పు కొట్టుకొంటున్న నవరత్న సంక్షేమ పథకాలు అన్ని ఒట్టి బూటకమని,అవి రాష్ట్ర ప్రజానీకాన్ని నిలువునా మోసం చేసే నవ మోసాలని టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ అన్నారు.జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా పాదయాత్రలో ఇచ్చిన హామీలపై "నవరత్నాలు-నవ మోసాలు "అన్న పేరుతో చమర్తి మోహన్ రాజు తన క్యాంప్ కార్యాలయం నందు పుస్తకం అవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హామీల అమలులో కనీసం 15 శాతం కూడా అమలుకు నోచుకోలేదని అన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేశామని చెప్పడం హాస్యాస్పదమని,ఒక అబద్ధాన్ని వందసార్లు చెప్పి నిజం చేయాలని ఆరాటపడే వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని ఆరోపించారు.మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోవడానికి నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. హామీల అమలులో వైఫల్యానికి ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతను ఎమ్మెల్యేలపై నెట్టివారిపై వ్యతిరేకత ఉందంటూ సాగు చూపి వేరే నియోజకవర్గాలలో పోటీ చేయాలనే కొత్త నినాదాన్ని తెర పైకి తెచ్చారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి రాజకీయంగా ఎన్ని కుట్రలు పన్నినప్పటికీ రాష్ట్ర ప్రజానీకం రానున్న ఎన్నికలలో వైసీపీ పార్టీని బంగాళాఖాతంలో కలవడం ఖాయమని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య, పార్లమెంటు కార్య నిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, సర్పంచ్ కోటయ్య నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు,నందలూరు మండల మహిళా అధ్యక్షురాలు కాలువ సంధ్య, మండల నాయకులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆమడ దూరంలో దళిత వాడలు

**- దళితులను క్యాన్సర్ గడ్డలా పట్టిపీడిస్తున్న సైకో జగన్**
**- డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి**



**డోన్ (చైతన్యరథం):** బేతంచెర్ల నగర పంచాయతీ 13 వార్డు ( దుర్గా పేట నందు) బాబు షూరిటీ – భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమం స్థానిక వార్డు నాయకులు కౌన్సిలర్ నంద్యాల కుమారి, మేకల నాగరాజు, నంద్యాల మధు, గూటం శివ, కానాల అంజి, ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు దళితుల ఓట్లతో గద్దెనెక్కి అదే దళితులను చిన్నచూపు చూస్తూ రాష్ట్రంలో దళితులను అంతమందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేయడం సిగ్గుచేటు అన్నారు దళితులను కేవలం ఓట్ బ్యాంక్ గా చూస్తూ దళితులు నా ఎస్సీలు నా ఎస్టీలు అంటూనే వారిపై నిత్యం దాడులు చేస్తూ పాలన కొనసాగిస్తున్న సైకో జగన్మోహన్ రెడ్డి పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. బేతంచర్ల నగర పంచాయతీ దుర్గపేట కాలనీవాసులు తీవ్రమైన నీటి సమస్యను ఎదుర్కొంటున్నామని ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది ఆయన మాట్లాడుతూ దళితవాడలో సరైన సమయంలో నీటిని వదలకుండా నీటి రాజకీయాలు చేయడం బుగ్గన గారికి మాత్రమే చెల్లును అని అన్నారు.

# బీసీల ద్రోహి జగన్ రెడ్డి

- బీసీల పంతం వైసీపీ అంతం
- తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు



**మదనపల్లె (చైతన్యరథం):** జయహో బీసీ కార్యక్రమం ద్వారా జగన్ రెడ్డి బీసీలకు చేసిన ద్రోహాన్ని ఎండగడతామని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ధ్వజమెత్తారు. శుక్రవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ....తెలుగుదేశం పార్టీ ఆవిర్భానికి ముందు వరకు రాష్ట్రంలో బీసీలు కేవలం ఓటర్లుగా మాత్రమే ఉండే వారు. 1983 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బీసీలను రాజకీయంగా ప్రాధాన్యమిచ్చి గుర్తించింది. అదే ఒరవడిని చంద్రబాబు నాయుడు కూడా కొనసాగించారు. కొనసాగిస్తూ వచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి పథంలో నడిపించే ప్రయత్నంలో భాగంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాం. కానీ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక పథకాలన్నీ రద్దు చేసి బీసీలను తిరిగి బానిసలుగా మార్చేందుకు చూస్తున్నాడు. బీసీలకు చెందిన రూ.75,760 కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు. ఆదరణలాంటి 30 బీసీ సంక్షేమ పథకాలు రద్దు చేశారు. వందల మంది బీసీలను హత్య చేశారు. వేలాది మందిపై తప్పుడు కేసులు పెట్టి వేధించారు. కార్పొరేషన్లు ఏర్పాటు చేసినప్పటికీ రూపాయి కూడా ఖర్చు చేయకుండా కార్పొరేషన్లను ఉత్సవ విగ్రహాలు చేశారు. బీసీలకు చిల్లర వేయడం కాదు.. వారేమీ బిచ్చగాళ్లు కాదు. బీసీలంటే సమాజ నిర్మాతలు. మట్టిని కుండగా మార్చిన ఇంజనీర్లు. ఇనుమును కత్తిగా మార్చిన ధీరులు. చెక్కను నాగలిగా మార్చి నాగరికత నేర్పిన గురువులు. అలాంటి చేతి వృత్తులపై ఆధారపడిన వారిని అండగా నిలవాలనే లక్ష్యంతో.. తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితుల్ని ఏర్పాటు చేసుకుంది.

54 సాధికార సమితుల్ని ఏర్పాటు చేసి అందులో అన్ని బీసీ కులాలను ఐక్యం చేశాం. ప్రతి కులానికీ ప్రాతినిధ్యం వహించేలా కొంత మందికి నాయకత్వం కల్పించాం... పార్టీ ఆదేశాల మేరకు జయహో బీసీ పేరిట జనవరి 4న ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమం ద్వారా 5 ఏళ్లలో జగన్ రెడ్డి బీసీలకు చేసిన ద్రోహాన్ని, మోసాన్ని ఎండగతాం. వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడించటమే బీసీల లక్ష్యమని శ్రీరామ్ చినబాబు అన్నారు.

## బీసీలకు వెన్నుపోటు పొడిచిన జగన్ రెడ్డి



- కొడుమూరు నియోజక వర్గ టీడీపీ ఇంఛార్జి ఆకెపోగు ప్రభాకర్

**కోడుమూరు (చైతన్యరథ):** టీడీపీ పార్టీ కార్యాలయం లో బీసీ ల వెన్ను విరిచిన జగన్ రెడ్డి పోస్టర్ విడుదల చేసి అనంతరం మీడియా ముఖంగా మాట్లాడుతూ ఇంఛార్జి గారు జగన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా బీసీల వెన్ను విరిచింది అని 74 మంది బీసీ నేతలను కిరాతకం గా చంపారు అని దాదాపు 55 వేలకు పైగా బీసీల పై కేసులు పెట్టారు సాక్షాత్తు మా టీడీపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు బీసీ నేత అచ్చెం నాయుడు, మాజీ మంత్రులు అయ్యన్న పాత్రుడు మరియు కొల్లు రవీంద్రపై అక్రమ కేసులు పెట్టీ వేధిస్తున్నారు అనీ రాష్ట్రం లో 80% ఉన్న బీసీ లను అనగద్రొక్కుతు రాక్షస పాలన చేస్తూ సిగ్గు లేకుండా బీసీ సాధికార యాత్ర చేస్తున్నాడు అని స్థానిక ఎన్నికల్లో బీసీ ల రిజర్వేషన్ తగ్గించిన దౌర్భాగ్య ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని బీసీ ల హక్కులు కాల రాస్తూ బీసీ ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి ఏవిధంగా గా ఇలాంటి యాత్ర లు చేస్తారు అని బీసీ లు టీడీపీ కి మద్ద తుగా ఉన్నారు అని కక్ష సాధింపు చేస్తున్నారు అని టీడీపీ బీసీలకు అండగా ఉంటుంది అని బీసీ నేతలు గమనించి వొచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డి నీ తగిన బుద్ధి చెప్పాలని మాట్లాడారు.

## నవరత్నాలు నవమోసాలయ్యాయి

- నియోజకవర్గ ఇంచార్జ్ బి.కె పార్థసారథి

**పెనుకొండ (చైతన్యరథం):** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్నికల హామీల అమలులో సిఎం జగన్ వైఫల్యంపై "నవరత్నాలు మేనిఫెస్టోం జగన్ రెడ్డి పాదయాత్ర హామీల అమలులో 85% ఫెయిల్ - నవరత్నాలు నవమోసా లయ్యాయి" అను పుస్తకాన్ని విడుదల చేసిన సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుపెనుకొండ నియోజకవర్గం ఇంచార్జి బికె. పార్థసారథి.... ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కార్యకర్తలకు అండగా ఉంటాం

- ఉద్యోగస్తుల అందరిని మోసం చేసిన తుగ్లక్ రెడ్డి జగన్ ను ఇంటికి పంపుదాం
- టీడీపీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ బిటి నాయుడు
- తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సమస్యలు పరిష్కారం చేస్తాం
- మంత్రాలయం నియోజకవర్గం తెదేపా బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి



**మంత్రాలయం (చైతన్యరథం) :** రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగస్తులు అందరినీ మోసం చేసిన ఘనుడు, మాటలు చెప్పడం తప్ప చేసింది ఏమీ లేదు రాష్ట్రాన్ని సమ్మె రాష్ట్రంగా మార్చిన తుగ్లక్ రెడ్డి జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపాలని రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సమస్యలు పరిష్కారం చేస్తామని కోసిగిలో సబ్ రిజిస్టర్ ఆఫీస్ దగ్గర చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, వర్కర్స్ యూనియన్ నాయకురాలు సి ఐ టి యు అధ్వర్యంలో చేస్తున్న నిరసన కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మంత్రాలయం నియోజకవర్గం బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర మాజీ మంత్రి టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మీరే జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ బిటి నాయుడు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోట్ల, బిటి నాయుడు, పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ.. మీరు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను వైసిపి ప్రభుత్వం వెంటనే దిగివచ్చి పరిష్కారం చేయాలని గతంలో మీరు పాదయాత్ర చేసినప్పుడు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేకపోతే తాడేపల్లి కొంపను ముత్తడిస్తామని అంగనవాడి కార్యకర్తలకు వర్కర్స్‌కు మేము అండగా ఉంటామని వారు అన్నారు మూడు నెలలు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుంది కచ్చితంగా మీ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేస్తామని మా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి,మండల కన్వీనర్ జ్ఞానేష్, పెద్దకడబూరు మండలం కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్‌లో మోసం చేసిన జగన్ రెడ్డి

- బలవుతున్న బడుగు బలహీన వర్గాల విద్యార్థులు
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గూడూరి ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం (చైతన్యరథం):** ఫీజు రియంబర్స్ మెంట్ లో జగన్ రెడ్డి చేస్తున్న మోసానికి బడుగు బలహీన వర్గాల విద్యార్థులు బలవుతున్నారు. గతేడాది ఫీజు రీయంబర్స్ మెంట్ ఇప్పటి వరకు చెల్లించలేదు, ఈ ఏడాది విద్యా సంవత్సరం ముగుస్తున్నా ఇప్పుడు ఫీజు రీయంబర్స్ మెంట్ అంటున్నారు. బటన్ నొక్కుడు పేరు తో నిధులన్నీ బొక్కేస్తూ బలహీనవర్గాల పీకలు నొక్కుతున్నారు. 'సాక్షి'లో ప్రభుత్వ ప్రకటన మేరకు జగన్ రెడ్డి ప్రభుత్వం 'విద్యాదీవెన' క్రింది 8,09,039 విద్యార్థులకు త్రైమాసికానికి రూ.584 కోట్లు విడుదల చేయనున్నారు. అంటే ఒక్కో విద్యార్థికి ఒక్కో విడతకు రూ.7,218 చొప్పున సగటున సంవత్సరానికి రూ.28,872 ఫీజు చెల్లిస్తున్నట్లు ప్రభుత్వం అబద్దాలు ప్రచారం చేస్తోంది. 2023 అక్టోబర్-డిసెంబరు త్రైమాసికం ముగుస్తున్నా నేటి ప్రకటనలో జులై-సెప్టెంబరు, 2023 త్రైమాసికానికి ఈరోజు విడుదల చేస్తూ... క్రమం తప్పకుండా విడుదల చేస్తున్నామనటం అబద్దాలు చెప్పడం కాదా? అంతేకాకుండా ఇప్పటికి వరకు 4 విడతలు ఎగ్గొట్టారు.. నేటి ప్రకటన ప్రకారమే ప్రభుత్వం ప్రతి విద్యార్థికి రూ.28,872 నష్టం కలిగించింది. దీనికి బాధ్యులెవరు జగన్ రెడ్డీ.. ఈ మేరకు మొత్తం 11 లక్షల విద్యార్థులకు జగన్ రెడ్డి రూ.3,176 కోట్ల మేరకు వంచించారు. లబ్దిదారుల తగ్గింపు : జగన్ ప్రభుత్వం మొదటి సంవత్సరంలో 11 లక్షల మంది విద్యార్థులకు ఫీజులు చెల్లించినట్లు మంత్రి బొత్స బహిరంగంగా ప్రసంగించారు. ఆ సంఖ్య క్రమంగా తగ్గుతూ నేడు 8 లక్షలకు పడిపోయింది. 3 లక్షల లబ్దిదారులను తొలగించిన అపకీర్తి జగన్ రెడ్డిది. 4 విడతలు ఎగ్గొట్టి.. నేటి ప్రకటన ప్రకారమే జగన్ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి రూ.28,872 కోట్లు నష్టం కలిగించింది. దీనికి బాధ్యులెవరు జగన్ రెడ్డి? ఈ మేరకు మొత్తం 11 లక్షల విద్యార్థులకు జగన్ రెడ్డి రూ.3,176 కోట్ల మేరకు వంచించారు. ఇప్పటికి ఇదేనా క్రమం తప్పకుండా ఫీజులు విడుదల చేయడం అని ఎద్దేవా చేశారు.

# సమ్మెకు దిగితే షోకాజ్ నోటీసులా?

- జగన్ నియంతృత్వ ధోరణి మానుకోవాలి
- ఎన్.ఎమ్.డి ఫరూక్

**నంద్యాల (చైతన్యరథం):** సమగ్ర శిక్షా ప్రాజెక్టులో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరుతూ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్. ఔట్ సోర్సింగ్ ఫెడరేషన్ జేఏసీ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని తహాశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెకు మాజీ మంత్రి నంద్యాల అసెంబ్లీ ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ.. సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు తమ హక్కులపై పోరాటం చేస్తుంటే షోకాజ్ నోటీసులు ఇస్తామంటూ బెదిరించడం సరికాదని రాజ్యాంగ బద్ధంగా తమ హక్కుల్ని అడిగే హక్కు ప్రతి పౌరుడికి ఉందని ముఖ్యమంత్రి జగన్ నియంతృత్వ ధోరణి మానుకోవాలన్నారు. జగన్ చేతకాని హామీల ఇచ్చినందు వలనే నేడు ప్రతి ఒక్క వ్యవస్థ రోడ్లపైకి వచ్చే పరిస్థితులు ఏర్పడ్డయని రాబోయే రోజుల్లో జగన్ అడ్డుకుని ప్రశ్నించే రోజులు వస్తాయన్నారు. పాదయాత్ర లో ఇచ్చిన హామీ ప్రకారంగా సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని ఆయా శాఖలో పనిచేస్తున్న వేల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనాలు చెల్లించలేని దద్దమ్మ ప్రభుత్వం ఎప్పుడు చూడలేదని వ్యాఖ్యానించారు. సమగ్ర శిక్షా అభియాన్ శాఖలో ఖాళీ పోస్టులు భర్తీ చేయకుండా ఉన్న ఉద్యోగులపై విపరీతమైన పని భారం మోపుతూ వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని పాదయాత్ర సమయంలో ఇష్టమొచ్చినట్లు హామీలు ఇచ్చి నేడు అమలు చేయలేక చేతులెత్తేసిన ముఖ్యమంత్రి జగన్ కు ప్రతి ఒక్క ఉద్యోగి ఓటుతో తగిన బుద్ధి చెప్పలన్నారు. మీవి బాండ్లపై నడుస్తున్న బ్రతుకులు అంటూ సమ్మె చేస్తున్న ఉద్యోగులకు అవహేళన చేస్తూ షోకాజ్ నోటీసులు ఇవ్వడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు దీనిపై జిల్లా కలెక్టర్ కు కలుస్తామన్నారు ఇప్పటికైనా సైకో ముఖ్యమంత్రి జగన్ స్పందించి అంగన్వాడీ ఆశా వర్కర్స్ సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల డిమాండ్ల ను ప్రరిష్కరించాలని ఆందోళనలు ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మిద్దె హుస్సేనీ.పట్టణ కార్యదర్శులు ఎన్.ఎమ్.డి షాకిర్. సుహైల్ రానా.మహిళ అధ్యక్షురాలు విజయ గౌరీ.దూదేకుల సంఘం యువజన విభాగం రాష్ట్ర కన్వీనర్ రాజేష్. తదితరులు పాల్గొన్నారు



# నేడు అయోధ్యకు ప్రధాని మోడీ

## కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు

**అయోధ్య:** ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో ప్రముఖ ఆధ్యాత్మిక నగరం అయోధ్యలో అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. అయోధ్యకు వచ్చే భక్తుల కోసం స్థానిక రామాలయ స్ఫూర్తిని ప్రతిబింబించేలా నిర్మించిన అంతర్జాతీయ విమానాశ్రయాన్ని, మరిన్ని సౌకర్యాలతో రైల్వే స్టేషన్‌ను పునరుద్ధరించిన విషయం తెలిసిందే. ఈ రెండింటిని ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ పర్యటనను దృష్టిలో పెట్టుకొని అధికారులు నగరంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్‌తో నగరంలో అణువణువునా గాలిస్తున్నారు. అదేవిధంగా నగరంలో భద్రతా ఏర్పాట్లను, నిషేధిత ప్రాంతాలను అయోధ్య పోలీసులు డ్రోన్ల ద్వారా పర్యవేక్షిస్తున్నారు. ఇక, రూ.1450 కోట్లతో ఈ ఎయిర్‌పోర్టును నిర్మించారు. 6,500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో టెర్మినల్ భవనాన్ని నిర్మించారు. 600 మంది ప్రయాణికులకు అనువుగా ఏర్పాట్లు చేశారు. ఈ విమానాశ్రయానికి 'మహర్షి వాల్మీకి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ అయోధ్యధామం' అని పేరుపెట్టారు. ఇంతకుముందు ఈ విమానాశ్రయాన్ని 'మర్యాద పురుషోత్తమ్ శ్రీరామ్ అయోధ్య అంతర్జాతీయ విమానాశ్రాయం'గా పిలిచేవారు. అయోధ్య రైల్వే స్టేషన్ నాలుగు గోపురాలతో 11,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్నది. ఈ స్టేషన్‌కు 'అయోధ్య ధామ్ జంక్షన్'గా పేరు పెట్టారు. భవనం మధ్య గోపురం రాముడి కిరీటం ప్రేరణతో



నిర్మించారు. కిరీటం వెనుక ఉన్న చక్రం సూర్యుడిని సూచిస్తుంది. శిఖరం మధ్య ఏడు మండపాలు ఉన్నాయి. పైగా ఈ అయోధ్య ధామ్ జంక్షన్‌కు తక్కువ విద్యుత్తు అవసరమవుతుంది. ఎందుకంటే దీన్ని సమృద్ధిగా సహజ కాంతి పడేలా డిజైన్ చేసి నిర్మించారు.

నీటి సామర్థ్యం కోసం స్టేషన్‌లో రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ సదుపాయం కల్పించారు. ప్రధాన స్టేషన్ టెర్మినల్‌ను హైవే, టెంపుల్‌తో అనుసంధానించే మార్గం రామ మందిరానికి దారి తీస్తుంది.

## వంతెన కింద ఇరుక్కుపోయిన విమానం..

- భారీగా ట్రాఫిక్ జామ్

**పాట్నా:** ట్రక్కు ట్రైలర్‌పై తరలిస్తున్న విమానం భాగం వంతెన కింద ఇరుక్కుపోయింది. చివరకు అతికష్టం మీద దానిని బయటకు తీశారు. ఈ సంఘటన నేపథ్యంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. బీహార్‌లోని మోతీహారిలో ఈ సంఘటన జరిగింది. విమానం బాడీని ముంబై నుంచి అస్సాంకు ట్రక్కు ట్రైలర్‌పై తరలిస్తున్నారు. అయితే బీహార్‌లోని మోతీహారీలో పిప్రకోఠి వంతెన కింద అది ఇరుక్కుపోయింది. దీంతో లారీ డ్రైవర్లు స్థానికుల సహాయంతో దానిని బయటకు తీశారు. ఈ సందర్భంగా క్రాస్ రోడ్ల వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కాగా, గతంలో కూడా పలు చోట్ల ఇలాంటి సంఘటనలు జరిగాయి. గత ఏడాది నవంబర్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల జిల్లాలో ఒక సంఘటన జరిగింది. కొచ్చి నుంచి హైదరాబాద్‌కు విమాన భాగాన్ని ట్రక్కు ట్రైలర్‌పై తరలిస్తుండగా అండర్‌పాస్ వద్ద ఇరుక్కుపోయింది. అలాగే కోల్‌కతాలోపాటు పలు ప్రాంతాల్లో కూడా వంతెన కింద విమాన భాగాలు ఇరుక్కున్న సంఘటనలు జరిగాయి.



## భగవద్గీత శ్లోకాన్ని తప్పుగా అనువదించి క్షమాపణలు చెప్పిన అస్సాం ముఖ్యమంత్రి



**ఢిల్లీ:** ఒక అనువాదం విషయంలో అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఇరకాటంలో పడ్డారు. దానిపై వివాదం చెలరేగడంతో ఆయన క్షమాపణలు చెప్పాల్సి వచ్చింది.అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తన ఎక్స్ ఖాతాలో తరచూ భగవద్గీత శ్లోకాలను పోస్టు చేస్తుంటారు. దానిలో భాగంగా ఇటీవల ఒక శ్లోకాన్ని షేర్ చేశారు. అయితే, దానిని తప్పుగా అనువదించారు. వర్గాల మధ్య విభజనను ప్రోత్సహించేలా ఆయన చర్య ఉందని విపక్షాలు ఈ అనువాదంపై విమర్శలు వ్యక్తం చేశాయి. ఈ వివాదం ముదురుతుండటంతో ముఖ్యమంత్రి క్షమాపణలు తెలియజేశారు. 'నా దినచర్యలో భాగంగా నిత్యం నా సామాజిక మాధ్యమ ఖాతాల్లో ఒక భగవద్గీత శ్లోకాన్ని షేర్ చేస్తుంటాను. ఈ రోజు వరకు 668 శ్లోకాలను ఇలా పోస్టు చేశాను. అయితే ఇటీవల నా టీమ్‌లోని సభ్యుడు ఒక శ్లోకానికి తప్పుగా అనువదించారు. ఆ పొరపాటును గుర్తించిన వెంటనే ఆ పోస్టును తొలగించాను. దీనివల్ల ఎవరైనా బాధపడితే మన్నించండి' అని ఎక్స్‌లో పోస్టు చేశారు. ప్రతి భారతీయుడిని సమానంగా చూస్తాననే ప్రమాణానికి వ్యతిరేకంగా ఆయన పోస్టు ఉందని నెట్టింట ఆగ్రహం వ్యక్తమైంది. అయితే దీనిని శర్మ ఖండించారు. తాము అన్ని కులాలను సమానంగా చూస్తానని... సదరు అనువాదం తమ పొరపాటే అని అంగీకరించారు.

## బల్లలెక్కి మరీ కొట్టుకున్న మున్సిపల్ కౌన్సిలర్లు



**లఖ్‌నవూ :** కొందరు ప్రజా ప్రతినిధులు హోదాను మరిచారు... ప్రజా సమస్యలను విస్మరించారు... వీధి రౌడీలను మరిపించారు. ఏకంగా మున్సిపల్ కౌన్సిల్‌లో బల్లలు ఎక్కి మరీ తన్నుకొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ లోని షామ్లి పురపాలక సంఘం సమావేశంలో చోటు చేసుకొంది. ఈ దృశ్యాలను ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ సోషల్ మీడియాలో పోస్టు చేసి భాజపాపై విమర్శలు గుప్పించారు. ఈ ఘటన స్థానిక సంస్థల దుస్థితిని తెలియజేస్తోందన్నారు. 'ఎలాంటి అభివృద్ధి లేనప్పుడు... సమీక్షా సమావేశంలో ఇంకేం జరుగుతుంది. అందుకే షామ్లి కౌన్సిలర్ల ఘర్షణ చోటుచేసుకొంది. ప్రతి ఒక్కరూ సొంతంగా భద్రతను ఏర్పాటు చేసుకున్న తర్వాత సమీక్షా సమావేశాలకు వెళ్లాలి. ఇది భాజపా పాలనలో మనం నేర్చుకోవాల్సిన పాఠం' అని అఖిలేశ్ మండిపడ్డారు. షామ్లిలో రూ. నాలుగు కోట్ల విలువైన అభివృద్ధి పనుల గురించి చర్చించేందుకు కౌన్సిలర్లు ఈ సమావేశానికి వచ్చినట్లు మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే, ఈ ఘర్షణ సమయంలో మున్సిపల్ ఛైర్మన్, స్థానిక ఎమ్మెల్యే అక్కడే ఉండటం గమనార్హం.

## ఝార్ఖండ్‌లో దళితులు, ఆదివాసీలకు 50 ఏళ్లకే పింఛన్

**రాంచీ:** మరో ఏడాదిలో అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లనున్న ఝార్ఖండ్‌లో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్... రాష్ట్రంలోని దళితులు, ఆదివాసీలకు నూతన సంవత్సర కానుక అందించారు. రాష్ట్రంలో వీరికి వృద్ధాప్య పింఛను అర్హత వయసును 60 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు తగ్గిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో సోరెన్ ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు అవుతున్న సందర్భంగా సీఎం ఈ ప్రకటన చేశారు. ఝార్ఖండ్‌లో సోరెన్ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి శుక్రవారానికి (డిసెంబరు 29) సరిగ్గా నాలుగేళ్లు. ఈ సందర్భంగా రాంచీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ కీలక ప్రకటనలు చేశారు. రాష్ట్రంలోని ఆదివాసీ, దళితులకు ఇకపై 50 ఏళ్లు దాటితే వృద్ధాప్య పింఛను ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఇక్క ఝార్ఖండ్‌లో ఏర్పాటు చేసే కంపెనీల్లో 15శాతం ఉద్యోగాలు స్థానికులకే రిజర్వ్ చేసేలా చట్టం తీసుకొస్తామని తెలిపారు. ఝార్ఖండ్‌లో వచ్చే ఏడాది నవంబరు-డిసెంబరులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్రంలో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలుండగా... యూపీఏ (ఝార్ఖండ్ ముక్తి మోర్చా, కాంగ్రెస్, ఆర్జేడీ) కూటమికి 41 సీట్లు



దక్కాయి. దీంతో హేమంత్ సోరెన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. వచ్చే ఎన్నికల్లోనూ ఈ మూడు పార్టీలు కూటమిగానే పోటీ చేయాలని భావిస్తున్నాయి. అయితే, గత కొంతకాలంగా సోరెన్ పలు కేసులను ఎదుర్కొంటున్నారు.

అక్రమ మైనింగ్‌కు సంబంధించిన వ్యవహారంలో ఇప్పటికే ఆయనను ఈడీ విచారించగా. భూకుంభకోణం కేసులోనూ ఆయనకు సమన్లు అందాయి.

## ఖైదీలకూ సంతానోత్పత్తి హక్కు- స్పష్టం చేసిన ఢిల్లీ హైకోర్టు




**ఢిల్లీ:** తమ వంశాన్ని నిలబెట్టుకునే హక్కు ఖైదీలకూ ఉంటుందని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. హత్య కేసులో జీవిత ఖైదు శిక్షను అనుభవిస్తున్న వ్యక్తికి నాలుగు వారాల పాటు పెరోల్ మంజూరు చేసింది. తన భర్త ద్వారా సంతానాన్ని పొందే అవకాశం కల్పించాలన్న అతని భార్య అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుంటూ కోర్టు ఈ మేరకు తీర్పు వెలువరించింది. భార్య వయసు 38 ఏళ్లు, భర్త వయసు 41 ఏళ్లను ప్రస్తావిస్తూ... శిక్షా కాలం పూర్తయ్యాక ఆ దంపతులకు సంతానాన్ని పొందే వయసు మీరిపోతుందని, వయోభారం వారి ఉమ్మడి ఆకాంక్షకు అవరోధంగా మారుతుందని జస్టిస్ స్వర్ణ కాంత శర్మ అభిప్రాయపడ్డారు. తన భర్త ద్వారా సంతానాన్ని పొందాలన్న భార్య హక్కును ప్రభుత్వం అడ్డుకోలేదని స్పష్టం చేశారు. ప్రస్తుత కేసులోని పూర్వాపరాలను పరిశీలించిన తర్వాత ఖైదీకి తన వంశాన్ని నిలుపుకొనే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తీర్పులో వివరించారు. దాంపత్య జీవనం కోసం అనుమతివ్వడం లేదని, వంశాన్ని నిలబెట్టుకోవాలన్న భార్య ఆకాంక్షను, హక్కును గౌరవిస్తున్నట్లు తెలిపారు. ఖైదీ ఇప్పటికే 14 ఏళ్లుగా జైలులో ఉన్న విషయాన్నీ న్యాయమూర్తి ప్రస్తావించారు. పెరోల్ కోసం రూ.20 వేలకు వ్యక్తిగత బాండును సమర్పించడంతో పాటు ఒకరి పూచీకత్తు ఇవ్వాలని షరతు విధించారు.

## ఢిల్లీ, పంజాబ్ శకటాలను తిరస్కరించిన కేంద్రం

**న్యూఢిల్లీ :** గణతంత్ర దినోత్సవ పరేడ్ కోసం ఆయా రాష్ట్రాలు తమ రాష్ట్ర ప్రగతి, సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్రను తెలియజేసే విధంగా శకటాలను రూపొందించడం సహజమే. అయితే కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన శకటాలకు మాత్రమే పరేడ్‌లో పాల్గొనేందుకు అనుమతిస్తారు. ప్రతి ఏడాది కొన్ని రాష్ట్రాల శకటాలు తిరస్కరణకు గురవుతూనే ఉంటాయి. అలా ఈసారి కూడా ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాలకు చెందిన శకటాలను కేంద్రం తిరస్కరించింది. దీంతో ఢిల్లీ ఆరోగ్య మంత్రి సౌరభ్ భరద్వాజ్ బీజేపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. దేశ రాజధాని ఢిల్లీ, సరిహద్దు రాష్ట్రం పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆప్ ప్రభుత్వంపై కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. గత మూడేండ్ల నుంచి ఢిల్లీ ప్రభుత్వ శకటాన్ని



కేంద్రం తిరస్కరిస్తూ వస్తుందని సౌరభ్ భరద్వాజ్ పేర్కొన్నారు. చివరిసారిగా 2021లో ఢిల్లీ శకటం ప్రదర్శించబడిందని తెలిపారు. అప్పుడు షాజహానబాద్ పునర్ నిర్మాణ ప్రాజెక్టును ప్రదర్శించినట్లు తెలిపారు. ఇప్పుడు ఢిల్లీలోని పాఠశాలలు, మొహల్లా క్లినిక్‌ల పనితీరు, అభివృద్ధిని ప్రదర్శించాలని అనుకున్నామని, అదే విషయాన్ని కేంద్రానికి తెలియజేశామని ఆరోగ్య మంత్రి పేర్కొన్నారు.

# ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న కరోనా కేసులు

జేఎన్.1 వేరియంట్ కారణం

జెనీవా: ప్రపంచవ్యాప్తంగా కరోనా మరోసారి వేగంగా విస్తరిస్తోన్నది. వైరస్‌లో మ్యుటేషన్స్ మారుతున్నట్లుగా పలు అధ్యయనాలు పేర్కొంటున్నాయి. ఫలితంగా ఒమిక్రాన్ సబ్ వేరియంట్ జేఎన్.1 ప్రపంచవ్యాప్తంగా ప్రమాదాన్ని మరోసారి పెంచుతున్నది. కొత్త వేరియంట్ అంత ప్రమాదమేమీ కాకపోయినప్పటికీ.. వేగంగా వ్యాప్తి చెందుతుండడం కారణంగా ముప్పు పెరుగుతుందని పరిశోధకులు గుర్తించారు. ఎందుకంటే ఒమిక్రాన్ వేరియంట్ల తరహాలోనే వ్యక్తుల శరీరంలోకి వేగంగా ప్రవేశించగలదని.. వ్యాధి నిరోధక వ్యవస్థను తప్పించుకుంటుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇటీవల చైనా, సింగపూర్, అమెరికా, భారత్ సహా పలు దేశాల్లో జేఎన్.1 వేరియంట్ కేసులు వెలుగు చూశాయి. కొన్ని దేశాల్లో వేరియంట్ వేగంగా వ్యాప్తి చెందుతుండడంతో నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే జేఎన్.1ను వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్‌గా వర్గీకరించింది. అమెరికాలో కరోనా కేసుల పెరుగుదలకు జేఎన్.1 వేరియంటే కారణమని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ విడుదల చేసిన డేటాను ఉటంకిస్తూ న్యూయార్క్ టైమ్స్.. డిసెంబర్ మధ్య నాటికి,



దేశవ్యాప్తంగా 44 కోవిడ్ కేసులకు ఈ వేరియంట్ కారణమని పేర్కొంది. నవంబర్‌లో వేరియంట్ ప్రభావం 7శాతం ఉండగా.. నెలలోనే భారీగా కేసులు పెరిగాయి. యూఎస్ వాండర్‌బిల్ట్ యూనివర్సిటీ మెడికల్ సెంటర్‌లోని ఇన్ఫెక్షియస్ డిసీజ్ స్పెషలిస్ట్ విలియం షాఫ్నర్ మాట్లాడుతూ వేరియంట్‌తో కేసులు పెరిగేందుకు సమయం పడుతుందని.. ఒకసారి ఊపందుకుంటే విస్తృతంగా వ్యాపిస్తుందని చెప్పారు. వేరియంట్ వేగంగా పెరిగిన సమయంలో ఇన్‌ఫెక్షన్ వేగాన్ని వేగవంతం చేయడమే కాకుండా రాబోయే కొద్ది నెలల్లో కొత్త ఉత్పరివర్తనలు, కొత్త వేరియంట్ ప్రమాదం సైతం పెంచుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రస్తుతం జేఎన్.1 వేగాన్ని నియంత్రించడంపై దృష్టి పెట్టడం ముఖ్యమన్నారు. సీడీసీ నివేదికలో ఇటీవల కొవిడ్ ప్రమాదంపై హెచ్చరించారు. వృద్ధులకు, శిశువులకు, బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారికి, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి, గర్భిణులు జాగ్రత్తగా ఉండాలన్నారు. వారికి సోకితే ప్రమాదకరంగా ఉంటుందని హెచ్చరించారు. చాలా సందర్భాల్లో జేఎన్.1 వేరియంట్ తీవ్రమైన అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు తక్కువ ఉన్నప్పటికీ.. దాన్ని తేలిగ్గా తీసుకొని తప్పు చేయకూడదని నిపుణులు పేర్కొంటున్నారు. జేఎన్.1 వేరియంట్ కారణంగా చైనా మరణాలు పెరిగినట్లు పలు నివేదికలు పేర్కొంటున్నాయి. అయితే, మరణాలు కరోనాతో సంబంధం ఉందా? లేదా ? అనేది అధికారులు ధ్రువీకరించడం లేదు. వృద్ధులే కాకుండా యువకులు, పిల్లలు సైతం కొవిడ్‌తో ప్రాణాలు కోల్పోతున్నారని ఆరోగ్య అధికారి ఒకరు పేర్కొన్నారు. కరోనా మరణాలతో చైనాలో పరిస్థితి భయానకంగా మారుతున్నది.

## ట్రంప్‌నకు మరో షాక్...

అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి అనర్హుడిగా ప్రకటించిన మరో రాష్ట్రం

అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్‌నకు మరో షాక్ తగిలింది. 2021, జనవరి ఆరో తేదీన జరిగిన క్యాపిటల్ హిల్ అటాక్ కేసులో కొలరాడో కోర్టు ఇటీవలే సంచలన తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ చేసేందుకు ఆయన అనర్హుడని ప్రకటించింది. ఈ నేపథ్యంలో తాజాగా అమెరికాలోని మరో రాష్ట్రం కూడా కొలరాడో కోర్టు తీర్పును పాటించింది. అమెరికా ప్రెసిడెంట్ ప్రైమరీ ఎన్నికల్లో రాష్ట్ర బ్యాలెట్‌కు ట్రంప్ అనర్హుడంటూ మైనే రాష్ట్రం గురువారం ప్రకటించింది. ఈ మేరకు ఆ రాష్ట్ర ఎన్నికల అధికారి.. 2024లో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి ట్రంప్‌ను అనర్హుడిగా గురువారం ప్రకటించారు.



మైనే అధికారుల తరహాలో మరికొన్ని రాష్ట్రాలు కూడా కొలరాడో తీర్పును పాటిస్తే మాత్రం ట్రంప్ అధ్యక్ష ఎన్నికల పోటీలకు అనర్హుడవుతారు. మరోవైపు కొలరాడో రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానమిచ్చిన తీర్పుపై ఆ రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ బుధవారం సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది.

అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్‌నకు కొలరాడో కోర్టు షాకిచ్చింది. రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ చేసేందుకు ఆయన అనర్హుడని ప్రకటించింది. రాష్ట్ర రిపబ్లికన్ ప్రైమరీ ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు వేసింది. 2021లో కేపిటల్ భవనంపై జరిగిన దాడి కేసులో ట్రంప్ ప్రమేయాన్ని నిర్ధారించి రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్షుడిగా అతని పేరును బ్యాలెట్‌లోంచి తొలగించాలని ఆదేశించింది. తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేయడానికి ట్రంప్‌నకు న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. అధ్యక్ష పదవికి పోటీలో ఉన్న వ్యక్తిని న్యాయస్థానం అనర్హుడిగా ప్రకటించడం ఇదే ప్రథమం.

## పాకిస్తాన్‌లో నూతన సంవత్సర వేడుకలపై నిషేధం



ఇస్లామాబాద్: గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడుల నేపథ్యంలో పాలస్తీనా ప్రజలకు పాకిస్థాన్ మరోసారి మద్దతు ప్రకటించింది. ఈ క్రమంలోనే గాజా ప్రజలకు సంఘీభావంగా ఈసారి నూతన సంవత్సర వేడుకలు చేసుకోకూడదని నిర్ణయించుకుంది. ఈ మేరకు న్యూ ఇయర్ వేడుకలపై సంపూర్ణ నిషేధం విధిస్తున్నట్లు పాక్ ఆపద్ధర్మ ప్రధాని అన్వరుల్ హక్ కాకర్ ప్రకటించారు. గురువారం రాత్రి దేశ ప్రజలనుద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రధాని కాకర్ ఈ విషయాన్ని వెల్లడించారు. "పాలస్తీనాలో తీవ్రమైన యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విపత్కర సమయంలో పాలస్తీనా సోదరులు, సోదరీమణులకు సంఘీభావంగా... ఈ సారి నూతన సంవత్సర సందర్భంగా ఎలాంటి వేడుకలు జరపకుండా నిషేధం విధిస్తున్నాం" అని పాక్ పీఎం తెలిపారు. యుద్ధంతో సతమతమవుతున్న పాలస్తీనాకు ఇప్పటికే తాము రెండుసార్లు మానవతా సాయం అందించామని, త్వరలోనే మరో విడత పంపిస్తామని తెలిపారు. గత కొంతకాలంగా పాక్ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన విషయం తెలిసిందే. అయితే, సాధారణంగా అక్కడ నూతన సంవత్సర వేడుకలను కూడా ఆర్భాటంగా చేయరు. ఒకవేళ చేసినా... కొన్ని గ్రూప్‌లు బలవంతంగా వాటిని అడ్డుకున్న ఘటనలు గతంలో చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో తాజాగా ప్రధాని ప్రకటన... పెద్దగా ప్రభావం చూపించకపోయినప్పటికీ... ఇజ్రాయెల్-గాజా యుద్ధంపై పాక్ వైఖరి మరోసారి స్పష్టమైంది. ఇదిలా ఉండగా... ఇటీవల ఇజ్రాయెల్ పాలస్తీనా సంక్షోభంపై పాకిస్థాన్ అధ్యక్షుడు ఆరిఫ్ అల్వీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. 'రెండు దేశాల విధానం ఇజ్రాయెల్‌కు సమ్మతం కాకపోతే ఏక దేశ విధానమే పరిష్కారంగా కనపడుతోంది. అక్కడే యూదులు, ముస్లింలు, క్రైస్తవులు సమాన హక్కులు పంచుకుంటూ సామరస్యంగా జీవించాలి' అని అల్వీ మాట్లాడినట్లు గతంలో అధ్యక్ష కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. దీనిపై స్వదేశంలోనే తీవ్ర విమర్శలు రావడంతో అధ్యక్షుడి కార్యాలయం మరో ప్రకటనను విడుదల చేయాల్సి వచ్చింది.

## ఉక్రెయిన్‌పై విరుచుకుపడ్డ రష్యా..

### 100కు పైగా క్షిపణులతో దాడి

మాస్కో: ఉక్రెయిన్‌పై దండయాత్ర చేపట్టిన రష్యా.. 22 నెలలుగా దాడులను కొనసాగిస్తూనే ఉంది. తాజాగా దాడుల ఉద్ధృతి పెంచింది. ఒక్కరోజే వందకు పైగా క్షిపణులు, పదుల సంఖ్యలో డ్రోన్లతో విరుచుకుపడింది. ఈ దాడుల్లో ఏడుగురు పౌరులు మరణించినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించారు.



దాదాపు రెండేళ్లుగా జరుగుతోన్న యుద్ధంలో ఇదే అతిపెద్ద దాడి అని అన్నారు. శీతాకాలం ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉండటంతో ఉపరితల దాడులను రష్యా తగ్గించింది. దీంతో వైమానిక దాడులకు ప్రాధాన్యం ఇస్తున్న పుతిన్ సేనలు... ఉక్రెయిన్‌పై మరోసారి దాడులు ముమ్మరం చేశాయి. రాజధాని కీవ్‌తో సహా ఆరు నగరాలపై దాడులు చేశాయి. రష్యా దాడులను తాము సమర్థంగా ఎదుర్కొన్నట్లు ఉక్రెయిన్ సైన్యం ప్రకటించింది. రష్యా జరిపిన భారీ క్షిపణి దాడుల్లో పలు ఆసుపత్రులు, అపార్టుమెంట్‌లు, పాఠశాలలు దెబ్బతిన్నట్లు తెలిపింది. అనేక మందికి గాయాలు కావడంతోపాటు శిథిలాల కింద కొంత మంది ఉండొచ్చని అంచనా వేసింది. మరోవైపు, ఫిబ్రవరి 202లో రష్యా దురాక్రమణ మొదలు పెట్టినప్పటి నుంచి ఉక్రెయిన్‌పై అనేకసార్లు భారీ వైమానిక దాడులకు దిగింది. వాటిల్లో తాజా దాడి అతి పెద్దదని ఉక్రెయిన్ ఎయిర్‌ఫోర్స్ కమాండర్ మైకోలా ఓలెష్‌చక్ పేర్కొన్నారు. ఉక్రెయిన్ వైమానిక సైన్యం ప్రకారం, నవంబర్ 20న రష్యా భారీ దాడి చేసింది. ఆ సమయంలో ఒకేసారి 96 క్షిపణులను ప్రయోగించింది. ఈ ఏడాది మార్చి 9న కూడా 81 క్షిపణులతో ఉక్రెయిన్ నగరాలపై విరుచుకుపడింది.

## హౌతీ దాడులను తిప్పికొట్టిన అమెరికా సేనలు



ఎర్రసముద్రం: ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో ఎర్ర సముద్రంలో అంతర్జాతీయ రవాణా నౌకలపై యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారులు దాడులకు తెగబడుతున్నారు. హెలికాప్టర్లు, డ్రోన్లు, క్షిపణులతో చేస్తున్న ఈ దాడులు జల రవాణాను దెబ్బతీస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా మరోసారి నౌకలపై దాడికి యత్నించగా... దాన్ని తిప్పికొట్టినట్లు అమెరికా ప్రకటించింది. "దక్షిణ ఎర్ర సముద్రంలో హౌతీలు ప్రయోగించిన ఓ డ్రోన్‌ను, యాంటీషిప్ బాలిస్టిక్ క్షిపణిని మా యుద్ధనౌక "యూఎస్ఎస్ మాసన్' కూల్చేసింది. ఆ సమయంలో అక్కడే ఉన్న 18 నౌకల్లో దేనికీ నష్టం వాటిల్లలేదు. సిబ్బంది ఎవరూ గాయపడలేదు" అని అమెరికా సెంట్రల్ కమాండ్ ఓ ప్రకటనలో తెలిపింది. అంతర్జాతీయ వాణిజ్య నౌకలే లక్ష్యంగా అక్టోబర్ 19వ తేదీ నుంచి హౌతీలు ఇప్పటి వరకు 22 సార్లు నౌకలపై దాడులకు పాల్పడినట్లు వెల్లడించింది. హౌతీ దాడులకు ఆర్థికంగా తోడ్పడుతున్న నెట్‌వర్క్‌పై ఆంక్షలు విధించినట్లు అమెరికా వెల్లడించింది. ఇరాన్ ఆదేశాల మేరకు హౌతీలకు లక్షలాది డాలర్లను బదిలీ చేయడంలో ఈ నెట్‌వర్క్ సాయపడినట్లు ఆరోపించింది. యెమెన్, తుర్కియేలోని మూడు నగదు మార్పిడి సంస్థలతోపాటు సనాలోని ఓ ఆర్థిక సంస్థ అధిపతిని ఈ జాబితాలో చేర్చినట్లు తెలిపింది.

## కెనడాలో హిందూ వ్యాపారి ఇంటిపై కాల్పులు



సుర్రే: కెనడాలోని ఓ హిందూ వ్యాపారి ఇంటిపై గుర్తుతెలియని దుండగులు కాల్పులకు తెగబడ్డారు. బ్రిటిష్ కొలంబియా ప్రావిన్స్‌లోని సర్రే లో బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో ఈ కాల్పుల ఘటన చోటు చేసుకుంది. సుర్రే రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుర్రేలోని లక్ష్మీ నారాయణ్ మందిర్ అధ్యక్షుడైన (Lakshmi Narayan Mandir president) సతీశ్ కుమార్ పెద్ద కుమారుడిని లక్ష్యంగా చేసుకొని దుండగులు ఆయన ఇంటిపై కాల్పులు జరిపారు. ఆ ఇంటిపై సుమారు 14 రౌండ్ల కాల్పులు జరిపారు. అయితే, అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలూ కాలేదు. ఇల్లుమాత్రం తీవ్రంగా దెబ్బతిన్నట్లు పోలీసులు వివరించారు. సమాచారం అందుకున్న సుర్రే పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. కాగా, ఇటీవలే కాలంలో కెనడాలోని హిందూ కమ్యూనిటీలే లక్ష్యంగా దాడులు జరుగుతున్న విషయం తెలిసిందే. పలు ప్రాంతాల్లో హిందూ ఆలయాలను సైతం టార్గెట్ చేస్తున్నారు. పలు చోట్ల ఆలయాలను ధ్వంసం చేసిన వంటి ఘటనలు ఇప్పటికే అనేకం వెలుగులోకి వచ్చాయి. ఈ దాడుల వెనుక ఖలిస్తానీ తీవ్రవాద గ్రూపులు ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఘటనలతో స్థానికంగా ఉంటున్న హిందువులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.


బాబు ష్యూరిటీ
సంక్షేమం
అభివృద్ధి
భవిష్యత్తు గ్యారెంటీ
iTDP
APSRTC
ఉచిత బస్సు ప్రయాణం
మహిళలందరికీ టికెట్టులేని ప్రయాణ సౌకర్యం